సత్యం, సమర్థత, విశ్వసనీయత

WWW.SAKSHYAM.COM

Telangana

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | బుధవారం 01 అక్టోబర్ 2025

సంపుటి: 16 | సంచిక: 275

పేజీలు: 08 | వెల: రూ.2:00

Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.


## చుక్కలు చూపిస్తున్న బంగారం ధరలు

- తాజాగా మరో రూ.1420 పెరుగుదల
- లక్షా 61వేలకు చేరిన కిలో వెండి



హైదరాబాద్,సెప్టెంబర్30(సాక్ష్యం): 2025 దసరా, దీపావళి పండుగల వేళ బంగారం కొనుగోలుదారులకు వరుస షాక్‌లు తలుగుతున్నాయి. పండుగ వేళ పసిడి ధరలు భారీగా పరుగులు పెడుతున్నాయి. మొన్నటి వరకు వందల్లో పెరిగిన గోల్డ్ రేట్స్.. ఇప్పుడు వేలల్లో పెరుగుతోంది.

మిగతా 2 లో..

## వరుస షాక్‌లు ఇస్తున్న ట్రంప్

- కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 25శాతం
- కలప, ఫర్నీచర్‌పై 10శాతం సుంకాల విధింపు

వాషింగ్టన్,సెప్టెంబర్30(సాక్ష్యం): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబ్ పేల్చారు. ఇటీవల చెప్పినట్టుగానే.. కలప, ఫర్నిచర్‌పై సుంకాల మోత

2 లో

## హెచ్-1బీ లాటరీ విధానంలో మార్పులు

### డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ప్రతిపాదనలు

వాషింగ్టన్,సెప్టెంబర్30(సాక్ష్యం): హెచ్-1బీ కోసం ప్రస్తుతమున్న లాటరీ విధానాన్ని మార్చాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ భావిస్తోంది. అధిక నైపుణ్యం కలిగిన విదేశీయులను

2 లో

## అక్టోబర్ 2న మద్యం, మాంసం దుకాణాల బంద్

### దసరా అయినా రూల్స్ తప్పవన్న జీహెచ్‌ఎంసీ కమిషనర్

హైదరాబాద,సెప్టెంబర్30(సాక్ష్యం): మద్యం, మాంసం ప్రియులకు జీహెచ్‌ఎంసీ షాకింగ్ న్యూస్ తెలిపింది. అక్టోబర్ 2వ తేదీన మాంసం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు జీహెచ్‌ఎంసీ కమిషనర్

2 లో

## ఎవరిని మోసం చేయడానికీ ఎన్నికలు

### ప్రభుత్వం తీరుపై మండిపడ్డ ఎంపి ఈటెల

హనమకొండ,సెప్టెంబర్30(సాక్ష్యం): ఎవరిని మోసం చేయడం కోసం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. కోర్టులో చెల్లదని తెలిసికూడా బీసీలకు 42శాతం రిజర్వేషన్ ప్రకటించి.. గందరగోళానికి గురి చేస్తున్నారని విమర్శించారు. మంగళవారం

2 లో



## దుర్గా ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,సెప్టెంబర్30(సాక్ష్యం): దుర్గా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారంనాడు ఢిల్లీలోని సీఆర్ పార్క్ వద్దనున్న కాలి బరి ఆలయ దుర్గా పూజా మండపాన్ని సందర్శించారు. అష్టమి సందర్భంగా అమ్మవారిని దర్శించి పూజలు జరిపారు. అనంతరం మరో మండపాన్ని కూడా ఆయన దర్శించారు. ప్రధాని వెంట ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా కూడా పాల్గొన్నారు.ఢిల్లీలోని మినీ బెంగాల్‌గా చిత్త రంజన్ పార్క్ ప్రసిద్ధి చెందింది. బెంగాలీ సంప్రదాయ రీతిలో ఇక్కడ ఏటా ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు

మిగతా 3 లో..

## గాజా శాంతికి ట్రంప్ ప్లాన్..

- హమాస్ నిర్ణయమే తరువాయి
- 72 గంటల్లో బందీల విడుదల
- స్వాగతించిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ,సెప్టెంబర్30(సాక్ష్యం): గాజాలో ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న భీకర యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన శాంతి ప్రణాళికను భారత ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఈ ప్రతిపాదన పాలస్తీనా,

మిగతా 3 లో..

## ఇండియా -భూటాన్ మధ్య రైల్వే మార్గాలు

- ప్రాజెక్టుకు ప్రధాని మోదీ గ్రీన్ సిగ్నల్
- రెండు దేశాల మధ్య కుదిరిన ఒప్పందం
- రూ.4033 కోట్లతో నిర్మాణానికి అంగీకారం
- నలుగు ఏళ్లలో పూర్తికానున్న రైల్వే ప్రాజెక్ట్

న్యూఢిల్లీ,సెప్టెంబర్30(సాక్ష్యం): కాశ్మీర్‌లో చీనాబ్ నది మీదుగా ఎత్తయిన రైల్వే బ్రిడ్జ్, మీజోరాంలో తొలి రైల్వేలైన్ వంటి అద్భుతాలను సుసాధ్యం చేసిన ఇండియన్ రైల్వే మరో పెద్ద ప్రాజెక్ట్ చేపట్టింది. ఈసారి ఏకంగా

మిగతా 3 లో..

## పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్

- ఆర్థిక నేరాలపై ప్రత్యేక దృష్టి
- డ్రగ్స్ కట్టడికి ప్రత్యేక కృషి
- నగరంలో ట్రాఫిక్ కష్టాలపైనా ఫోకస్
- నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్
- బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్



హైదరాబాద్,సెప్టెంబర్30 : నగరంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్ చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే పోలీసింగ్ సాధ్యమని, ప్రతి పౌరుడు పోలీసుగా భావించి నేరాల

మిగతా 3 లో..

## బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్

హైదరాబాద్,సెప్టెంబర్30: రాష్ట్ర హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీవీ ఆనంద్ మంగళవారం సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలి బదిలీల్లో ఆయనను నగర పోలీస్ కమిషనర్ బాధ్యతల నుంచి తప్పించి ప్రమోషన్ ఇచ్చారు. నగర్ పోలీస్ కమిషనర్‌గా సజ్జన్నార్ నియమితులయ్యారు.






# తెలంగాణలో మళ్లీ ఎన్నికల వేడి

**తెలంగాణ రాజకీయాల్లో మళ్లీ వేడి పెరిగింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేయడంతో అన్ని ప్రధాన పార్టీలు తమ వ్యూహాలను పదును పెడుతున్నాయి. ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచి, వార్డు సభ్యుల స్థానాలకు ఐదు దశల్లో జరగనున్న ఈ ఎన్నికలు అక్టోబర్ 9 నుంచి నవంబర్ 11 వరకు కొనసాగనున్నాయి. ఈ నేపథ్యంలో అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్‌ఎస్, మూడో శక్తిగా ఎదగాలని ప్రయత్నిస్తున్న బీజేపీ మూడు వేర్వేరు దిశల్లో ప్రచార యాత్రకు సిద్ధమవుతున్నాయి. రాష్ట్రంలో గెలిచిన ఊపులోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో 80-90 శాతం స్థానాలు సాధించాలని కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం ఏఐసీసీ ప్రత్యేకంగా రాష్ట్ర నేతలకు సూచనలు ఇచ్చింది.**

- మొదలైన స్థానిక సంస్థల ఎన్నికల సందడి
- వ్యూహాలకు పదును పెడుతున్న ప్రధాన పార్టీలు
- గెలుపే లక్ష్యంగా అధికార పార్టీ అడుగులు
- సంక్షేమ పథకాలే ప్రధాన అస్త్రంగా ముందుకు

హైదరాబాద్,సెప్టెంబర్30(సాక్ష్యం): రెండు మూడు రోజుల్లో జరగనున్న రాష్ట్రస్థాయి సమావేశంలో ప్రచార వ్యూహం ఖరారు చేయనున్నారు. ఎమ్మెల్యేలు లేని నియోజకవర్గాల్లో ఇన్‌ఛార్జి మంత్రులు, స్థానిక నేతలకు బాధ్యతలు అప్పగించి పార్టీ బలపరచాలని నిర్ణయించారు. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ సహా పలు జిల్లాల్లో గెలుపు అవకాశాలు ఉన్న చోట పాత, కొత్త నేతల మధ్య విభేదాలు తగ్గించే ప్రయత్నం పీసీసీ చేస్తోంది.రాష్ట్రంలో గెలిచిన ఊపులోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో 80-90 శాతం స్థానాలు సాధించాలని కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం ఏఐసీసీ ప్రత్యేకంగా రాష్ట్ర నేతలకు సూచనలు ఇచ్చింది. రెండు మూడు రోజుల్లో జరగనున్న రాష్ట్రస్థాయి సమావేశంలో ప్రచార వ్యూహం ఖరారు చేయనున్నారు. ఎమ్మెల్యేలు లేని నియోజకవర్గాల్లో

## సీఎం రేవంత్‌ను కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ

### శాలువాకప్పి అభినందించిన రేవంత్ రెడ్డి

### ఒత్తిడిని జయించి బ్యాటింగ్ చేశామని వెల్లడి

హైదరాబాద్,సెప్టెంబర్30(సాక్ష్యం): ఆసియా కప్-2025 ఫైనల్ మ్యాచ్ లో పాక్‌పై భారత్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ విజయంలో కీలకపాత్ర పోషించిన తిలక్ వర్మ తాజాగా సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా తిలక్ వర్మను రేవంత్ సత్కరించి

మిగతా 2 లో..

## జూబ్లీహిల్స్ ఓటర్ల జాబితా విడుదల

- మొత్తం ఓటర్లు 3లక్షల 99 వేలు
- అక్టోబర్ 4 లేదా 5న షెడ్యూల్!!
- ఆసక్తికరంగా జూబ్లీహిల్స్ ఉపఎన్నిక



హైదరాబాద్,సెప్టెంబర్30(సాక్ష్యం): జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం ఎన్నికల కమిషన్ కసరత్తు పూర్తి చేసింది. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తుది ఓటర్ల జాబితా విడుదల చేసింది. జాబితాను అధికారి సుదర్శన్ రెడ్డి మంగళవారం విడుదల చేశారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో మొత్తం ఓటర్లు 3 లక్షల 99 వేలు ఉన్నట్లు తెలిపారు. జూలై 1న అర్హత తేదీగా తీసుకుని ఓటర్ల జాబితా సవరణ చేసినట్లు పేర్కొన్నారు. సవరణ అనంతరం జాబితాలో 2,07,382 మంది పురుషులు, 1,91,593 మంది మహిళలు, 25 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు, 6,106 మంది యువ ఓటర్లు, 2,613 మంది వృద్ధులు ,

మిగతా 3 లో..

## బీహార్ తుది ఓటరు జాబితా విడుదల

న్యూఢిల్లీ,సెప్టెంబర్30(సాక్ష్యం): బిహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను పూర్తి చేసిన కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా తుది జాబితాను విడుదల చేసింది. ముసాయిదా జాబితాకు సంబంధించి వచ్చిన అన్ని ఫిర్యాదులు, అభ్యంతరాలను పరిగణనలోకి

మిగతా 3 లో..

## హామీలన్నీ గాలికి ఎగిరిపోయాయి

### ఇంటింటికీ బాకీ కార్డులు పంచుతాం


### ఎంత బాకీ ఉన్నారో నిలదీయాలి

### స్థానిక ఎన్నికల్లో నిలదీసి అడుగుతాం

### సర్కార్‌పై మండిపడ్డ హరీష్ రావు

సిద్దిపేట,సెప్టెంబర్30(సాక్ష్యం): తెలంగాణ కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి గ్యారంటీలకు టాటా చెప్పిండు.. లంకె బిందెలకు వేటపట్టిండు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. అబద్ధపు హామీలతో నమ్మించి గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల కార్యక్రమంలో హరీష్ రావు పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం బాకీ పడింది? ఒక్కొక్క మహిళకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క రైతుకు

మిగతా 2 లో..



# సంపాదకీయం

## ఆదివాసీల అస్తిత్వ సమస్య !

రకరకాల పంచాయితీలు.. కులాల కుంపట్లు, మతాల మధ్య చిచ్చులు...వాటి సృష్టికర్తలు రాజకీయ నాయకులు..పాలకులే కావడం గమనించాలి. తమ స్వార్థ రాజకీయం కోసం రాజకీయ నేతలు ఎంతకైనా తెగిస్తారు. పంచాయితీ ఎన్నికల నగరా మోగడం చూశాక..రిజర్వేషన్ల తకరారు తెరపైకి వచ్చింది. బిసిలు లేని చోట బిసి రిజర్వేషన్లు...ఎస్సీలు లేనిచోట ఎస్సీ రిజర్వేషన్లు...ఎస్టీలు లేనిచోట ఎస్టీ రిజర్వేషన్లు... ఇదంతా కూడా సమాచార లోపంతో చేసినదిగానే భావించాలి. తమవద్ద మచారం సంపూర్ణంగా లేదనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. ఈ క్రమంలో బిసిల కులగణన సక్రమంగా జరిగిందనడానికి అనుమానిం చాల్సిందే. బిసిల్లో ఉన్నత వర్గాలకుకాకుండా అట్టడుగు వర్గాలు, కులాలకు టిక్కెట్లు ఇచ్చి కాంగ్రెస్, ఇతర పార్టీలు తమ చిత్తశుద్ధిని చాటాలి. రాజకీయంగా అందరికీ అధికారం దక్కేలా చేయాలి. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడితే అది భస్మాసుర హస్తంలా తిరగబడుతుంది. ఎందుకంటే రాజకీయ నాయకులు చేస్తున్న పొరపాట్ల వల్ల ఆయా వర్గాలు లేదా కులాలు ఆందోళనకు దిగడం చూస్తున్నాం. తాజాగా ఎస్టీల ఆందోళన ఈ కోవలోకే వస్తుంది. తమ హక్కులకు భంగం వాటిల్లిందని, తమ ఉనికకే ప్రమాదం ఏర్పడిం దని ఇప్పుడు ఎస్టీలు ఆందోళనకు దిగారు. భయాల నేపథ్యంలో ఆదివాసీ తెగలలోని ఉద్యోగులు, నిరుద్యో గులు, విద్యార్థులు, ప్రజానీకం, ఆదివాసీ సంఘాలతో పాటు, అన్ని పార్టీల ఆదివాసీ ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని ఆయా జిల్లాల్లో ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఇది చూడడానికి స్వల్పంగానే కనిపించినా..అగ్గిరవ్వలాగా ఎక్కడో ఒకచోట తగులబెట్టగలదు. ఎందుకంటే ఆత్మగౌరవానికి దెబ్బతగిలితే దాని పరిణామం తీవ్రంగా ఉ ంటుంది. డిసెంబర్ 9న ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, నల్లమల ఏజెన్సీ ప్రాంతాలలోని గూడేల నుంచి తొమ్మిది ఆదివాసీ తెగలు 'చలో రాజ్‌భవన్' నిర్వహిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించాలని యోచన చేస్తున్నాయి. లంబాడీలను ఎస్టీ జాబితాల నుంచి తొలగించాలన్నది వారి ప్రధాన డిమాండ్ తమ హక్కులను వారు కాలరాస్తున్నారని, తమ అవకాశాలను కొల్లగొడుతున్నారని వారు ఆందోళనలు చేస్తున్నారు. 1976లో నాటి ఉమ్మడి ప్రభుత్వం కేవలం ఓటు బ్యాంకు రాజకీయ లబ్ది కోసం సంచారజాతి కులానికి చెందిన లంబాడా లను ఎస్టీ జాబితాలో చేర్చింది. దీంతో గత యాభై ఏళ్లుగా ఆదివాసులు అన్ని రంగాలలోనూ తీవ్ర అన్యాయానికి గురవుతున్నారన్నది వారి ఆందోళనకు కారణంగా ఉంది. ఆ కాలంలో పెద్దగా చదువుకోని, చట్టాలపట్ల అవగాహన లేని ఆదివాసీ రాజకీయ ప్రతినిధుల కారణంగా, ఆర్టికల్ 342 ప్రకారం పార్లమెంటరీ పక్రియలేమీ నిర్వహించకుండా, ఏకపక్షంగా లంబాడా, ఇంకా దానితో సారూప్యత కలిగిన కులాలను ఎస్టీ జాబితాలో చేర్చారు. అప్పటి నుంచీ నాటి హైదరాబాద్ స్టేట్‌లోని 9 ఆదివాసీ తెగలకు చెందాల్సిన 4శాతం రిజర్వేషన్లను గత యాభై ఏళ్ళుగా లంబాడా సామాజిక వర్గాలు యథేచ్ఛగా కొల్లగొడుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఆదివాసులకు న్యాయంగా దక్కాల్సిన భూమి, విద్యా, ఉద్యోగ అవకాశాలను దోచుకోవ డంతో పాటు, అక్రమ రిజర్వేషన్లు గంపగుత్తగా అనుభవించి ఆర్థికంగా, రాజకీయంగా లంబాడాలు బలపడు తున్నారని వీరు ఆందోళనలు చేపట్టారు. గతంలో అనేకమార్లు ఈ ఆందోళనలు సాగాయి. కానీ ఈసారి అవి కొత్త రూపంలో ముందుకు వస్తున్నాయి. ఈనాటి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత వర్గాలకు చెందిన కులాలకు దీటుగా వారు అన్ని డిపార్టుమెంటుల్లోనూ, విశ్వవిద్యాల యాలలోనూ, రాజకీయ పార్టీలలోను తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారు. గత యాభై ఏళ్లుగా అక్రమంగా ఇతర రాష్ట్రాలనుంచి వలస వచ్చిన లంబాడా సామాజిక వర్గాలు తమకు ఉన్న ఓటు బ్యాంకుతో అన్ని రాజకీయ పార్టీలను ప్రభావితం చేస్తూ ఆదివాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అందుకే చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తెలంగాణ రాష్ట్రం లోని తొమ్మిది తెగలకు చెందిన ఆదివాసీ ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, ఉద్యోగ సంఘాలు 2017 డిసెంబర్ 9,న లక్షలాదిగా హైదరాబాద్ తరలివచ్చి తమ నిరసన తెలియచేశాయి. యావత్ తెలంగాణ సమాజం మద్దతు పొందాయి. తర్వాత కూడా ఆదివాసీ సంఘాలు ప్రజాసామ్యయుతంగా పలు పోరాటాలు చేస్తూ వచ్చాయి. 2018లో చలో ఢిల్లీ పేరుతో ఆదివాసీ ప్రతినిధి బృందం ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. భారత రాష్ట్రపతికి విజ్ఞాపన పత్రాలు సమర్పించాయి. 2019లో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని రాంలీలా మైదానంలో దాదాపు 9 తెగల ఆదివాసీ ప్రజానీకం లక్ష మందితో నిర్వహించింది. నాటి ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు సోయం బాబురావు ఆధ్వర్యంలో ఈ తొమ్మిది తెగల ప్రతినిధులు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కూడా కలిశారు. సుగాలీ, లంబాడా, బంజరాలను భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 342(2) ప్రకారం కలపలేదని అన్ని ఆధారాలను సమర్పించారు. దీని తరువాత కూడా అనేకసార్లు కేంద్ర ప్రభుత్వంలోని హోంశాఖామాత్యులు, గిరిజన సంక్షేమ, న్యాయశాఖ మంత్రులకు నివేదికలు అందజేశారు. అయినా నేటికీ న్యాయం జరగలేదన్నదే వారి ఆరోపణ. ఆదివాసుల సంస్కృతి సంప్రదాయాలు భిన్నంగా ఉంటాయి. లంబాడాల ఆచార వ్యవహారాలు భిన్నంగా ఉంటాయి. వారు కేవలం మైదానప్రాంతాలకు చెందిన వారు మాత్రమే. ఈ క్రమంలో క్రమంగా లంబాడాలు ఆదివాసీ ప్రాంతాల్లో కూడా పాదం మోపుతూ వచ్చారు. ఆదివాసులకు చెందాల్సిన ఏజన్సీ భూములను ఆక్రమించారని తుడుందెబ్బ లాంటి సంస్థ ఆరోపిస్తూ వచ్చింది. ఆదివాసీ సమాజ ఆరాధ్య దైవాలైన ప్రకృతి వనదేవతలు, ఆదివాసీ ఆడబిడ్డలైన సమ్మక్క -సారలమ్మ జాతరలు అసలుసిసలు ఆదవాసీల జీవితంలో పెనవేసు కున్నాయి. తమ ఆచార వ్యవహారాలు, అడవులతో అనుబంధం ప్రత్యేకంగా చెప్పనక్కరలేదని అంటున్నారు. ఇవన్నీ కాదనిమైదాన ప్రాంతానికి చెందిన లంబాడా తెగను ఎస్టీలో చేర్చడం రాజ్యాంగ విరుద్ధంగా పోరాడుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వాలు ఆలోచనచేయాలి. రాజకీయనేతలు ఆలోచించాలి. సమస్యను నాన్చకుండా, ఎందుకు ఈ విపరణామం వచ్చిందో గుర్తించాలి.

## ఎవరిని మోసం చేయడానికీ ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి..

హనుమకొండ జిల్లా కమలాపూర్‌లోని ఆయన నివాసంలో భాజపా శ్రేణులతో ఈటల సమావేశమయ్యారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. బిహార్, మహారాష్ట్రలో రిజర్వేషన్లపై నమోదైన పలు కేసులను సుప్రీం కోర్టు కొట్టివేసిందన్నారు. ఎవరూ కోర్టుకు వెళ్లొద్దని ముగ్గురు మంత్రులు చెబుతున్నారు. కోర్టుకు వెళ్తే అభ్యంతరం ఏంటని నేను ప్రశ్నిస్తున్నా. ఎన్నికల్లో ఓటు కోసం డబ్బులు ఖర్చుపెట్టొద్దని రాష్ట్ర ఎన్నికల కమిషన్ చెబుతోంది. నల్గొండ జిల్లాలోని గిరిజన తండాల్లో బీసీలు లేకున్నా.. రిజర్వేషన్ ప్రకటించారు. మా పార్టీ తరఫున శాసనసభలో, కౌన్సిల్‌లో పూర్తి మద్దతిచ్చాం. అనుభవం లేకపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొంది. మా మీద అనవసరంగా బురద చల్లొద్దని ఈటల అన్నారు.

## అక్టోబర్ 2న మద్యం, మాంసం దుకాణాల బంద్

మొదటిపేజీ తరువాయి..

ఆర్వీ కర్ణన్ ప్రకటించారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మాంసం దుకాణాలు, స్లాటర్ హౌస్‌లను జీహెచ్ఎంసీ పరిధిలో మూసివేయాలని కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. ఈ మేరకు కమిషనర్ ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే ఆ రోజు దసరా కావడంతో తప్పకుండా మాంసం దుకాణాలు తెలుస్తారని అంతా భావించారు. మహాత్మా గాంధీ జయంతికి మాంసం దుకాణాలు బంద్ చేయాలని జీహెచ్ఎంసీ యాక్ట్ ప్రకారం స్టాండింగ్ కమిటీలో ఆమోదించారని గుర్తుచేశారు. సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులు పర్యవేక్షణ చేపట్టి సరైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈసారి గాంధీ జయంతి రోజునే దసరా రావడంతో మాంసం విక్రయదారులు అయోమయంలో పడ్డారు.మరోవైపు.. అక్టోబర్ 2వ తేదీ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా కూడా మాంసం షాపులతో



పాటు మద్యం షాపులను కూడా మూసివేస్తున్నట్లు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి ఏడాది మహాత్మా గాంధీ జయంతికి తెలంగాణ వ్యాప్తంగా ఈ రూల్‌ను పాటిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఏడాది మహాత్మా గాంధీ జయంతి, దసరా పండుగలు ఒకే రోజు వచ్చాయి. ఈ క్రమంలో మద్యం షాపులను ప్రభుత్వం మూసివేస్తూ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో దసరాను ఘనంగా చేసుకుంటారు. అయితే, ప్రభుత్వ నిర్ణయంపై ఏం చేయాలా అనే ఆలోచనలో మద్యం, మాంసం ప్రియులు ఉన్నారు.

# తెలంగాణలో మళ్లీ ఎన్నికల వేడి



మొదటిపేజీ తరువాయి..


ఇన్‌ఛార్జి మంత్రులు, స్థానిక నేతలకు బాధ్యతలు అప్పగించి పార్టీ బలపరచాలని నిర్ణయించారు. ముఖ్యంగా ఉ మ్మడి వరంగల్ సహా పలు జిల్లాల్లో గెలుపు అవకాశాలు ఉ న్న చోట పాత, కొత్త నేతల మధ్య విభేదాలు తగ్గించే ప్రయత్నం పీసీసీ చేస్తోంది.ఇక ప్రతిపక్ష బీఆర్ఎస్ ఈ ఎన్నికలను తిరిగి బలపర్చుకునే అవకాశంగా చూస్తోంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ, “గల్లీ నుంచి ఢిల్లీ వరకు గెలిచేది బీఆర్ఎస్‌నే” అని ధీమా వ్యక్తం చేశారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు కాంగ్రెస్ పాలనపై అసంతృప్తితో ఉన్నారని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా ఎరువుల కొరత, విద్యుత్ సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఇవే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను కుదిపేస్తాయని పేర్కొన్నారు. 'బాకీ కార్డు' ఉద్యమం ద్వారా ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు బీఆర్ఎస్ ప్రయత్నాలు చేస్తోంది.ఈ ఎన్నికలను బీజేపీ కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. “ఢిల్లీలోనే కాదు, గల్లీలోనూ కాషాయ జెండా ఎగురుతుందనే” నినాదంతో ముందుకు సాగుతోంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో స్థానిక సంస్థలు నిర్వీర్యమయ్యాయని విమర్శించారు. పంచాయతీలకు నిధులు విడుదల చేయకపోవడం, సర్పంచులను వేధించడం వల్ల గ్రామీణ అభివృద్ధి ఆగిపోయిందని ఆరోపించారు. పార్టీకి నిజాయితీగా పనిచేసిన కేడర్‌కే టికెట్లు ఇస్తామని, పైరవీలకు తావు ఇవ్వబోమని స్పష్టం చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నమ్మకాన్ని కొనసాగించుకోవాలన్న కాంక్ష, బీఆర్ఎస్ తిరిగి ప్రజల మద్దతు పొందాలని చేస్తున్న యత్నం, బీజేపీ మూడో శక్తిగా ఎదగాలన్న ప్రయత్నంతో ఈ మూడు శక్తుల మధ్య పోటీ మరింత హోరాహోరీగా మారనుంది. రాబోయే రోజుల్లో ఇంటింటి ప్రచారం, స్థానిక నేతల కసరత్తులు, సంక్షేమ పథకాల ఫలితాలు ఈ ఎన్నికలలో ఏ పార్టీకి అధిక విజయం అందిస్తాయన్నది చూడాలి.

## సీఎం రేవంత్‌ను కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ

మొదటిపేజీ తరువాయి..

అభినందించారు. తిలక్ సీఎంకి తన బ్యాట్‌ను బహూకరించాడు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ ఛైర్మన్ శివసేనా రెడ్డి, శాట్స్ ఎండీ సోనిబాల దేవి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. తిలక్ వర్మ ఈరోజు లింగంపల్లిలోని లేగల గ్రౌండ్‌కు వెళ్లారు. అక్కడ శిక్షణ పొందుతున్న ఆటగాళ్లతో సరదాగా ముచ్చటించారు. అనంతరం తిలక్ వర్మ మీడియాతో మాట్లాడుతూ.. జట్టు సభ్యులం అందరం కలిసి టీమిండియా గెలుపు కోసం కృషి చేశాం అని ఆసియా కప్ 2025 ఫైనల్ హీరో, తెలుగు ఆటగాడు తిలక్ వర్మ తెలిపాడు. ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై మన దేశాన్ని గెలిపించాలనే లక్ష్యంతోనే ఆడానని చెప్పాడు. ఆసియా కప్ ఫైనల్‌లో చాలా ఒత్తిడిలోనే తాను బ్యాటింగ్ చేశానన్నాడు. ఆసియా కప్ టోర్నీలో అందరం సమష్టిగా కష్టపడ్డాం అని తిలక్ వర్మ పేర్కొన్నాడు. ÷నైల్‌లో చివరి నిమిషం వరకు నరాలు తెగే ఉత్కంఠ కొనసాగిన విషయం తెలిసిందే. ఓటమి తీరాలకు వెళు న్న మ్యాచ్‌కు ఒంటరి పోరాటంతో తిలక్ గెలుపు బాటలు వేశాడు. ఆసియా కప్ 2025 ÷నైల్‌లో తిలక్ వర్మ వీరోచిత పోరాటంతో తెలుగోడి సత్తా ప్రపంచానికి చాటి చెప్పాడు. 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సులతో 69 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. హైఓల్టేజ్ మ్యాచ్‌లో చెలరేగిన తిలక్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. మనోడిపై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. తిలక్ సోమవారం యూఏఈ నుంచి హైదరాబాద్ చేరుకున్నాడు. శంషాబాద్ ఎయిర్ పోర్టులో అతడికి ప్రభుత్వ అధికారులు, ఫాన్స్ ఘన స్వాగతం పలికారు. 'చాలా సంతోషంగా ఉ ంది. ఆసియా కప్ ÷నైల్‌లోని ఇన్నింగ్స్ ఎప్పటికీ గుర్తుంటుంది. ÷నైల్‌లో అందరం సమష్టిగా కష్టపడ్డాం. నేను చాలా ఒత్తిడిలోనే బ్యాటింగ్ చేశా. దేశాన్ని గెలిపించాలన్న లక్ష్యంతో ఆడా. పాకిస్థాన్ ప్లేయర్స్ చాలా ఒత్తిడికి గురిచేశారు, అయినా పట్టించుకోలేదు. మ్యాచ్ గెలిచి వారికి ధీటుగా బదులివ్వాలని అనుకున్నా. టోర్నీలో ప్రతి మ్యాచ్‌లో వ్యూహాలు మార్చుకుంటూ ముందుకువెళ్లాం. నా విజయంలో తల్లిదండ్రులు, కోచ్ దే కీలక పాత్ర. నా క్రికెట్ కెరీర్ కోసం చిన్నప్పటినుంచి ఎంతో కృషి చేశారు' అని చెప్పాడు.

# హామీలన్నీ గాలికి ఎగిరిపోయాయి




మొదటిపేజీ తరువాయి..

ఎంత బాకీ పడింది? ఒక్కొక్క ఇంటికి ఎంత బాకీ పడ్డదో తెలిసేలా బాకీ కార్డు విడుదల చేస్తున్నాం అన్నారు. వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న వారు పండుగకు ఊర్లకు వస్తారు. సిద్దిపేట నియోజకవర్గంలో ప్రతి ఇంటికి బాకీ కార్డు పంపిణీ చేయాలి. గ్రామ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు అందరు కలిసి ప్రతి ఇంటికి పోయి ఈ బాకీ కార్డుని అందజేసి కాంగ్రెస్ పార్టీ ఆ ఇంటికి ఎంత బాకీ పడిందో వివరించాలన్నారు. కాంగ్రెస్ మోసాలను, కాంగ్రెస్ పాలనను ఎండగట్టాలి. ప్రతి ఇంట్లో ఈ చర్చ జరగాలి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కుర్చీలో కూర్చుంటే కేసీఆర్ చేసింది కరెక్ట్ అని రేవంత్ రెడ్డికి అర్థమైంది..ల్గ÷తుబంధు ఇప్పుడైతే రూ. 10000 మేము వస్తే రూ. 15000 ఇస్తామన్నారు. పోయిన వానకాలం రైతు బంధు మొత్తానికే ఎగ్గొట్టిండు. పోయిన యాసంగిలో మూడెకరాల వారికి ఇచ్చిండు మిగతా వాళ్లందరికీ ఎగ్గొట్టిండు. ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు ఉన్నాయని రూ. 12,000 ఇచ్చిండు. మిగతా మూడు వేలు ఎగ్గొట్టిండు. ప్రతి రైతుకు కాంగ్రెస్ పార్టీ రూ. 75 వేల రైతుబంధు బాకీ పడింది. రైతుబంధు రైతుకి ఇస్తాం.

కౌలు రైతుకి ఇస్తామన్నారు. ఒక రూపాయి అయినా కౌలు రైతుకు ఇచ్చారా? కరోనా వచ్చినా కేసీఆర్ ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలు బంద్ పెట్టిండు గాని రైతులకు రైతుబంధు ఆపలేదన్నారు. 97 శాతం మంది రైతులు 10 ఎకరాలలోపే ఉన్నారు. 200 ఉన్న పెన్షన్‌ని కేసీఆర్ 2000 చేసిండు. పదొంతులు పెన్షన్ పెంచిండు కేసీఆర్. కాంగ్రెస్ 4000 పెన్షన్ ఇస్తా అన్నది ఈరోజు వరకు లేదు. అత్తకు, కోడలు ఇద్దరికీ ఇస్తామన్నారు. రేవంత్ రెడ్డివి అన్నీ గజినీకాంత్ మాటలు.. ఇంటికొక మహిళకు రేవంత్ రెడ్డి రూ. 44 వేల బాకీ పడిండు. రూ. 44000 ఇచ్చినంకనే కాంగ్రెస్ వాళ్ళు ఎవరైనా ఓటు అడగాలన్నారు. 100 రోజుల్లో ఇస్తామని చెప్పి 700 రోజులైనా ఇప్పటివరకు ఒక్క హామీ నెరవేర్చలేదు. మొదటి క్యాబినెట్‌లోనే 6 గ్యారంటీలకు చట్టబద్ధత తెస్తామన్నారు 30 క్యాబినెట్‌లైనా ఊసే లేదు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీల అమలు గురించి ఎవరైనా అడుగు తారేమో అని రాహుల్ గాంధీ తెలంగాణ ముఖం చూడట్లేదు. రేవంత్ రెడ్డిని ఎవడు నమ్మిటట్టు లేదని రాహుల్ గాంధీ వచ్చి మాటిచ్చాడు. 4,000 పెన్షన్ ఇప్పిచ్చే గ్యారెంటీ నాది అన్నాడు రాహుల్ గాంధీ. వందరోజుల్లో హామీలు అమలు చేస్తామన్నావు ఏమైంది. అందుకే ఈ బాకీ కార్డును విడుదల చేసాం. 18 ఏళ్లు నిండిన ప్రతి అక్కకు చెల్లెకు మహాలక్ష్మి కింద రూ. 2,500 ఇస్తామన్నారు. మాట్లాడితే మహిళలను కోటీశ్వరులని చేస్తామంటారు. ఎవరైనా అయ్యారా? ఈ బాకీ కార్డు లోకల్ బాడీ ఎన్నికల్లో బ్రహ్మాస్త్రం. ఇది కాంగ్రెస్ పాలిట ఉరితాడు అవుతుందని హరీశ్‌రావు తెలిపారు. యూరియా బస్తాలు ఇచ్చే తెలివి లేదు కానీ ఊరుకో మద్యం దుకాణం పెడతాడట. బ్రూవర్లు పెడతాడట. బెల్ట్ షాపులు పెడతారట. మొత్తానికి తాగుబోతుల తెలంగాణ చేస్తా అంటున్నడు రేవంత్ రెడ్డి. తులం బంగారం ఏమైంది రేవంత్ రెడ్డి? కనీసం కల్యాణ లక్ష్మి చెక్కుల పైసలు ఇస్తలేవు. విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు అన్నారు ఒక విద్యార్థి కైనా ఇచ్చారా. రెండు

లక్షల ఉద్యోగాలు ఇస్తా అన్నావ్ కనీసం 5000 ఉద్యోగాలను ఇచ్చేవా రేవంత్ రెడ్డీ అని నిలదీసారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని రాహుల్ గాంధీ అశోక్ నగర్ చౌరస్తాలో చెప్పిండు. నిజమే అని నిరుద్యోగ యువతీ యువకులు నమ్మారు. రాహుల్ గాంధీ మోసం చేశారు. ప్రియాంక గాంధీ హుస్నాబాద్‌లో నిరుద్యోగ భృతి 4000 ఇస్తామన్నారు ఇచ్చారా అని హరీశ్‌రావు మండిపడ్డారు. కేసీఆర్ చీరలు ఇచ్చారు నేను పట్టుచీరలు ఇస్తా అన్నాడు. పట్టుచీర లేదు ఉన్న చీర కూడా లేదు. మార్పు కాదు ఇది ఏమార్పు. నమ్మించి ఏమార్చి గొంతు కోసిండు రేవంత్ రెడ్డి. నీళ్ల విషయంలో అబద్దాలు, నియామకాల విషయంలో అబద్దాలు, నోరు తెరిస్తే అన్ని అబద్దాలే. కేసీఆర్ కిట్టు బంద్ అయింది. న్యూట్రిషన్ కిట్టు బంద్ అయింది. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బంద్ అయింది. 9 ఏళ్లలో రూ. 20వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బు చెల్లించాడు కేసీఆర్. విద్యార్థులను నిర్లక్ష్యం చేసి ఒక రూపాయి ఇయ్యని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలకు ఫీజులు కట్టకపోతే సర్టిఫికెట్లు లేని పరిస్థితి వచ్చిందన్నారు. ఆరోగ్యశ్రీ డబ్బులు ఇవ్వకపోవడంతో దావఖానాలో సేవలు బంద్ అయ్యాయని అన్నారు. రేవంత్ రెడ్డి కంచ గచ్చిబౌలిలో, బంజారాహిల్స్‌లో, జూబ్లీహిల్స్‌లో భూముల అమ్ముతా అని బయలుదేరిండు. సన్నవడ్లకు రూ. 1300 కోట్ల బోనస్ రేవంత్ రెడ్డి బాకీ పడ్డాడన్నారు. గ్రీన్ ఛానల్ పెట్టి హాస్టళ్లకి నిధులు విడుదల చేస్తానన్నావు కనీసం తిండి పెట్టే పరిస్థితి లేదన్నారు. గుంత పడితే ఫోన్ చేయండి అని ఆర్అండ్ బి మంత్రి కోమటిరెడ్డి అంటారు. కోమటిరెడ్డి నరకమంటే బాగా నరుకుతాడు కానీ గుంతపడని రోడ్డు ఎక్కడైనా ఉన్నదా.. ఫ్యూచర్ సిటీ అని లేని సిటీకి ఆరు లైన్ల రోడ్ వేస్తాడట. ఉన్న రోడ్లను మాత్రం పట్టించుకోరంట. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పర్సంటేజ్ కు భయపడి కాంట్రాక్టర్లు టెండర్లు వేయని పరిస్థితి. పైసలు లేవు అంటాడు. మల్లన్న సాగర్ నుండి మూసిల నీళ్లు పోస్తా అని 7000 కోట్లతో ప్రాజెక్టు ప్రారంభించాడు. ఢిల్లీకి మూటలు కట్టడానికి, కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్లు తీసుకోవడానికి, బీహార్ ఎన్నికలకు పంపడానికి పైసలు ఉన్నాయి గాని.. ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయడానికి పైసలు లేవు. గోదారి నీళ్లు కాళేశ్వరం ద్వారా కాలువల్లో పారుతుంటే కళ్ళుండి చూడలేని కబోదులు కాంగ్రెస్ నాయకులు. కాంగ్రెస్ ప్రజలను ఇంత దగా చేస్తుందని, ఇంత మోసం చేస్తుందని ప్రజలకు వివరించాలి అని హరీశ్‌రావు చెప్పారు.

## వరుస షాక్‌లు ఇస్తున్న ట్రంప్

మొదటిపేజీ తరువాయి..

మోగించారు. కలపపై 10 శాతం.. కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 25 శాతం సుంకాలను విధించారు. ఈ సుంకాలు అక్టోబర్ 14 నుంచి అమల్లోకి రానున్నాయి. అమెరికా జాతీయ భద్రత, దేశీయ తయారీని పెంచడంలో భాగంగా ట్రంప్ టారిఫ్‌లను వరుసగా పెంచుతున్నారు. కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ పరికరాలు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్, భారీ ట్రక్కులపై భారీ సుంకాలు విధిస్తానంటూ ఇటీవల




డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా కలప, కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై సుంకాలు విధించారు. అమెరికాలో ఫర్నిచర్ తయారు చేయకపోతే.. భారీ స్థాయిలో సుంకాలను విధిస్తామని హెచ్చరించారు. చైనాతో సహా ఇతర దేశాల దిగుమతుల కారణంగా.. ఫర్నిచర్ వ్యాపారానికి కేంద్ర స్థానంగా ఉండే నార్త్ కరోలినా దాని ప్రభావాన్ని కోల్పోయిందని ట్రంప్ పేర్కొన్నారు. ఇటీవలి నెలల్లో అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకున్న కొన్ని దేశాలు తాజా సుంకాల నుంచి బయటపడనున్నాయి. జాతీయ భద్రతా ముప్పును ఎదుర్కోవడానికి సుంకాలు విధించడానికి అనుమతించే సెక్షన్ 232 ప్రకారం.. సుంకాలను డొనాల్డ్ ట్రంప్ వర్తింపజేస్తున్నారు. ఉక్కు, అల్యూమినియం, ఆటోమొబైల్స్, రాగి సహా ఇతర దిగుమతులపై రంగాల వారీ సుంకాలను వర్తింపజేయడానికి అనేక సారూప్య దర్యాప్తులను ప్రారంభించింది. సినిమాలపై కూడా ట్రంప్ భారీగా సుంకాలు ప్రకటించారు. అమెరికా వెలుపల నిర్మించే సినిమాలపై ఏకంగా 100 శాతం అదనపు టారిఫ్‌లు విధిస్తానని ఆయన ప్రకటించారు.

## హెచ్-1బీ లాటరీ విధానంలో మార్పులు

మొదటిపేజీ తరువాయి..

మాత్రమే అనుమతించడం, అమెరికన్లకు ప్రాధాన్యం కల్పించే ఉద్దేశంతో వీటిని రూపొందించినట్లు తెలుస్తోంది. ఉద్యోగి వేతనస్థాయిని అనుసరించి రిజిస్ట్రేషన్‌లో ప్రాధాన్యం కల్పించడం, వేతన వర్గీకరణ (ఒకటి నుంచి నాలుగు) ఆధారంగా దరఖాస్తులను విభజించడం వంటి చర్యలు తీసుకోనున్నారు. హెచ్-1బీ, ఎల్-1 వీసాలను సంస్కరించాలని, విదేశీ ఉద్యోగుల నియామకం విషయంలో కఠిన నిబంధనలు ఉండాలని పలువురు యూఎస్ సెనెటర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈమేరకు సెనెటర్లు చక్ గ్రాస్లీ, డిక్ డర్బిన్ బిల్లును ప్రవేశపెట్టారు. కార్పొరేట్ దుర్వినియోగాన్ని అరికట్టి అమెరికా ఉద్యోగులను రక్షించడమే లక్ష్యమని ఈసందర్భంగా వారు వెల్లడించారు. హెచ్-1బీ వీసా ల




విషయంలో అమెరికా కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇటీవల వాటి ఫీజును 215 డాలర్ల నుంచి లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2026 ఫిబ్రవరికి ముందే ఆ వీసాల జారీ పక్రియలో గణనీయమైన మార్పులు ఉంటాయని వెల్లడించారు. పాత విధానంలో లోపాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఇటీవల ట్రంప్ ప్రకటించిన వీసా ఫీజు ప్రపంచవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. హెచ్-1బీ వీసా పై విధించిన లక్ష డాలర్ల రుసుము వార్షిక ఫీజు కాదని, దరఖాస్తు చేసుకొనే సమయంలో కట్టాల్సిన వన్‌టైమ్ ఫీజు మాత్రమేనని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ స్పష్టత ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ వన్‌టైమ్ లక్ష డాలర్ల రుసుము ఇకపై కొత్తగా హెచ్-1బీ వీసాకు దరఖాస్తు చేసుకునేవారికే అమలుచేస్తామని, ప్రస్తుత వీసాదారులకు, రెన్యూవల్‌కు వర్తించదని చెప్పారు. దీనిని ఉద్దేశించి వాణిజ్య మంత్రి మాట్లాడారు. నుంచి ఈ పక్రియ అంతా అమల్లోకి వస్తుంది. నా అంచనా ప్రకారం ఇప్పుడు.. 2026లో గణనీయమైన మార్పులు ఉంటాయని పేర్కొన్నారు. లక్ష డాలర్ల ఫీజు కారణంగా రానున్న రోజుల్లో ఆ వీసాపై వచ్చే వారి సంఖ్యలో మార్పు ఉంటుందని అంచనా వేశారు. లాటరీ విధానంలో కూడా మార్పులు ఉ ండొచ్చనేలా వ్యాఖ్యలు చేశారు. ఒక దేశం లాటరీ ద్వారా నైపుణ్యం కలిగిన కార్మికులను తెచ్చుకోవడం ఏంటని ప్రశ్నించారు. పాత వీసా విధానంలో లోపాలున్నాయని, ఫలితంగా అనుభవం లేని టెక్ కన్సల్టెన్సీలు దేశంలో కుటుంబాలతో సహా ప్రవేశించాయని అసంతృప్తి వ్యక్తంచేశారు. నిపుణులైన కార్మికులు మాత్రమే దేశంలోకి వచ్చేలా అమెరికా ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేస్తోందని ఇప్పటికే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.

# పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్

మొదటిపేజీ తరువాయి..

గురించి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. సజ్జనార్ పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్ అనే కొత్త కాన్సెప్ట్‌ను పరిచయం చేశారు. ఇందులో లా అండ్ ఆర్డర్ నిర్వహణతో పాటు ప్రజల సంక్షేమంపై కూడా దృష్టి పెడతామని ఆయన వివరించారు. దీనిలో భాగంగా సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, అలాగే నకిలీ వస్తువులు, కల్తీ ఆహారం వంటి వాటిపై కూడా దృష్టి సారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడతామని తెలిపారు. అలాగే కొన్ని కీలక అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెడతామని సజ్జనార్ స్పష్టం చేశారు. ఇందులో డ్రగ్స్ సమస్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వం కూడా దీనిపై దృష్టి పెట్టిందని చెప్పారు. డ్రగ్స్‌కు బానిసలైన యువత, కుటుంబాలు నష్టపోకుండా డ్రగ్స్ దందాపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. అలాగే సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్, స్టాక్ అడ్వైజర్ మోసాలు పెరిగాయని, ముఖ్యంగా పెన్షనర్లు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కష్టపడితేనే డబ్బు వస్తుందని, సులభంగా డబ్బు సంపాదించే పద్ధతులను నమ్మవద్దని కోరారు. మరోవైపు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, సెలబ్రిటీలు బెట్టింగ్ యాప్‌లను, ఇతర ఆన్‌లైన్ మోసపూరిత యాప్‌లను ప్రచారం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల ఎంతోమంది కుటుంబాలు నష్టపోయాయని గుర్తు చేశారు. ఇక నగరంలోని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని, రోడ్డుపై ప్రజల సమయం తగ్గించేందుకు కృషి చేస్తామని చెప్పారు. డ్రంకెన్ డ్రైవింగ్‌పై కఠినంగా వ్యవహరిస్తామని, తాగిన మత్తులో డ్రైవింగ్ చేయడం ఒక రకంగా 'రోడ్ టెర్రరిజం' వంటిదని అభివర్ణించారు. అలాగే ముఖ్యంగా మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఇక నగరంలో నేరాలను తగ్గించడంలో, నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, వాటి ప్రాముఖ్యత చాలా ఎక్కువగా ఉందని అన్నారు.


# ఇండియా -భూటాన్ మధ్య రైల్వే మార్గాలు

మొదటిపేజీ తరువాయి..

ఇండియా -భూటాన్ దేశాల మధ్య రైల్వే లైన్ నిర్మాణానికి రెడీ అవుతోంది. ఆ మేరకు రెండు దేశాల మధ్య ఒక ఒప్పందం కుదిరింది. అసోంలోని కొక్రాఝర్ నుంచి భూటాన్‌లోని గెలెఫు వరకూ, పశ్చిమ బెంగాల్‌లోని బనర్హాత్ నుంచి భూటాన్‌లోని సమత్సే వరకూ రెండు లైన్లలో రైల్వే లైన్ నిర్మించబోతోంది ఇండియన్ రైల్వే. దీనివల్ల రెండు దేశాల మధ్య సరు రవాణా, ఆర్థికపరమైన సంబంధాలే కాకుండా ఇరు దేశాల ప్రజల మధ్య బంధం మరింత పెరుగుతుందని రెండు దేశాల ప్రభుత్వాలు భావిస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్ కు అయ్యే ఖర్చు 4033 కోట్లుగా నిర్ధారించారు. దీనిలో కొక్రాఝర్ (ఇండియా ) నుంచి గెలెఫు (భూటాన్ ) లైన్ కోసం 3,456 కోట్లు, బనర్హాత్ (ఇండియా) నుంచి సమత్సే (భూటాన్) లైన్ కోసం 577 కోట్లు కేటాయించారు. వీటిలో 'గెలెఫుని అడ్మినిస్ట్రేటివ్ సిటీగా వాల్యూస్ బేస్డ్ అర్బన్ డెవలప్మెంట్ సిటీగా భూటాన్ అభివృద్ధి చేస్తోంది. అలాగే 'సమత్సే ' సిటీని ఇండస్ట్రియల్ సిటీగా డెవలప్ చేస్తోంది అక్కడి ప్రభుత్వం. భూటాన్ దేశం అభివృద్ధిలోనూ సంస్కృతిలోనూ భారతదేశం పెద్ద పాత్ర పోషిస్తోంది. ఆ దేశ అంతర్జాతీయ వ్యాపార లావాదేవీలకు ఇండియా ఎంతో సహాయం చేస్తోంది. భూటాన్‌తో 700కిమీ పైగానే సరిహద్దు పంచుకుంటున్న భారత్‌తో సంబంధాలు భూటాన్‌కు ఎంతో ముఖ్యం. భూటాన్ దేశ వాణిజ్యం ఇండియన్ పోర్ట్స్ ద్వారానే జరుగుతోంది. దానికి క్రొత్తగా నిర్మిస్తున్న రైల్వే లైన్స్ చాలా ఉపయోగపడతాయని భారతీయ రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. భారత్‌కు అత్యంత సన్నిహిత దేశాల్లో భూటాన్ చాలా ముఖ్యం. 2024లో భూటాన్ వెళ్ళిన ప్రధాని మోదీ అక్కడి అత్యున్నత పౌరపురస్కారం డ్రుక్ గ్యాల్పో స్వీకరించారు. అలాగే భూటాన్ రాజు జిగ్మే ఖేశర్ ఇప్పటికే పలుమార్లు భారత్ సందర్శించారు. ఆ పర్యటనల్లో భాగంగా 2024 నుంచి 2029 మధ్య రెండు దేశాల మధ్య నెలకొల్పే ప్రాజెక్టుల కోసం 10,000 కోట్లు కేటాయిస్తూ భారత ప్రభుత్వం ఒప్పందం చేసింది. అందులో భాగంగా ఈ ఇండియా-భూటాన్ రైల్వే లింక్ ఏర్పాటు చేస్తున్నట్టు ఆ శాఖ మంత్రి వైష్ణవ్ తెలిపారు. ఇవిగాక భూటాన్‌లో హైడ్రాలిక్ ప్రాజెక్ట్ సహా పలు పవర్ ప్రాజెక్టులను భారత్ ఏర్పాటు చేస్తోందని ఫారెన్ సెక్రటరే విక్రమ్ మిశ్రీ తెలిపారు.

ఈ ప్రాజెక్ట్ రానున్న 4 ఏళ్లలో పూర్తి కానుంది. ఈ రెండు రైల్వే లైన్ లు పూర్తయితే వాణిజ్యం, రవాణాతోపాటు టూరిజంపరంగా ఇండియా-భూటాన్. మధ్య సంబంధాలు మరింత మెరుగుపడనున్నాయి. ఇప్పటికే భారత్ తన సరిహద్దు దేశాలైన పాకిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్‌తో రైల్ రూట్ కలిగి ఉన్నప్పటికీ వాటన్నిటి కంటే దౌత్యపరంగా ఎలాంటి సమస్యలు లేని దేశం భూటాన్. అయితే అత్యంత సుందర దృశ్యాలతోపాటు ఎంతో కష్టసాధ్యమైన ప్రాంతాల గుండా ఈ రైల్వే లైన్ నిర్మించాల్సి ఉంటుంది. కానీ కాశ్మీర్ చినబ్ వంతెన, మిజోరామ్ రైల్వేలైన్ లాంటి అసాధ్యాలను సుసాధ్యం చేసిన ఇండియన్ రైల్వే ఇంజనీరింగ్ ప్రతిభకు ఇదో సమస్య కాదని అధికారులు చెబుతున్నారు.





# బీహార్ తుది ఓటరు జాబితా విడుదల

మొదటిపేజీ తరువాయి..

తీసుకొని దీనిని ప్రకటించినట్లు పేర్కొంది. దీంతో మరికొన్ని రోజుల్లోనే బిహార్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం కనిపిస్తోంది. బిహార్‌లో 22 ఏళ్ల తర్వాత నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం



అనేక వివాదాలకు నెలవుగా మారింది. చివరకు పూర్తి చేసిన ఎన్నికల సంఘం.. ఇందుకు సంబంధించిన ముసాయిదా జాబితాను నెల క్రితం ప్రకటించింది. అభ్యంతరాలు వెల్లడించేందుకు గడువు ముగియడంతో తాజాగా తుది జాబితా విడుదల చేసినట్లు ప్రకటించింది. ఓటర్లు తమ వివరాలను సంబంధిత లింక్ ద్వారా చెక్ చేసుకోవచ్చని బిహార్ సీఈవో సూచించారు.

## జూబ్లీహిల్స్ బై పోల్‌పై బీజేపీ కన్ను

హైదరాబాద్,సెప్టెంబర్30(సాక్ష్యం): హైదరాబాద్ పరిధిలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం బై పోల్ కోసం అన్ని రాజకీయ పార్టీల కుస్తీ పడుతున్నాయి. కాషాయం పార్టీ సైతం కసరత్తు స్పీడప్ చేసింది. ఇప్పటికే కమిటీలు వేసి కాలనీల్లో బూత్ మీటింగ్స్ నడిపిస్తోంది. మానిటరింగ్ కమిటీతో పార్టీ చీఫ్ రాంచందర్ రావు ప్రత్యేక సమావేశం నిర్వహించి.. ప్రస్తుతం ప్రచార వ్యూహాలు, టికెట్ రేసులో ఉన్నవారి పేర్లపై చర్చించినట్లు తెలుస్తోంది.గ్రేటర్ హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక కోసం భారతీయ జనతా పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది. పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు, ఎమ్మెల్యే పాయల్ శంకర్, గరికపాటి మోహన్ రావు, చింతల రామచంద్రా రెడ్డి, గౌతంరావులతో బై పోల్ కి మానిటరింగ్ కమిటీ వేసింది అధిష్టానం. నియోజకవర్గంలో ఎప్పటికప్పుడు పార్టీ తరుపు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బూత్ లెవల్ కమిటీలను ఏర్పాటు చేసుకుని చాపకింద నీరులా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాషాయ దళం క్యాంపెయినింగ్ కొనసాగిస్తోంది. ఇప్పటి వరకు చేపట్టిన కార్యక్రమాలు, ఇక ముందు అనుసరించాల్సిన వ్యూహాలపై మానిటరింగ్ కమిటీతో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రాంచందర్ రావు అత్యవసర భేటి అయ్యారు. బూత్ లెవల్ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలతో పాటు కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలతో మమేకమయ్యేలా కార్యక్రమ్నాల చేపట్టాలని సూచించారు.జూబ్లీహిల్స్ ఓటర్ నాడీ తెలుసుకుని అందుకు తగ్గట్లు ప్రణాళికలు రచించుకుంటున్నారు. ముఖ్యంగా బీజేపీ తరపున అభ్యర్థి ఎవరన్నదానిపై పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతోంది. టికెట్ కావాలంటూ ఇప్పటి వరకు రాష్ట్ర నాయకత్వానికి వచ్చిన వినతులపైనా చర్చించినట్లు తెలుస్తోంది.

గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన హైదరాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి తనకే మళ్లీ అవకాశం ఉంటుందన్న గట్టి ధీమాతో ఉన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా అన్ని కార్యక్రమాలు నియోజకవర్గంలో ఆయనే చూసుకుంటున్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సపోర్ట్ తనకే ఉంటుందని, టికెట్ పక్కా లంకలకే అన్న ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది.మరోవైపు జూబ్లీహిల్స్ బీజేపీ టికెట్ రేసులో లంకల దీపక్ రెడ్డి తర్వాత బలంగా వినిపిస్తున్న పేర్లు కీర్తి రెడ్డి, ఆకుల విజయ, వీరపనేని పద్మ. ఈ ముగ్గురు మహిళా కోటాలో తమకు అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారు. కీర్తిరెడ్డి గతంలోనూ జూబ్లీహిల్స్ టికెట్ ఆశించారు. కిషన్ రెడ్డి అనుచర వర్గం కావడం, ఆర్థికంగా బలంగా ఉండటం, మహిళా కేటగిరీ ఆమెకి కలిసి వస్తుందని అనుకుంటున్నారు.





## ట్రంప్ డిఫర్డ్ రిజిగ్నేషన్ ప్రోగ్రాం

వాషింగ్టన్,సెప్టెంబర్30: అమెరికా ప్రభుత్వ చరిత్రలోనే అతిపెద్ద సామూహిక రాజీనామాకు రంగం సిద్ధమైంది. అధ్యక్షుడు ట్రంప్ తీసుకొచ్చిన డిఫర్డ్ రిజిగ్నేషన్ ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం నుంచి లక్ష మందికి పైగా ఫెడరల్ ఉద్యోగులు విధులకు దూరమయ్యే అవకాశం ఉంది. ఈ కార్యక్రమం మొత్తం 2,75,000 మంది ఉద్యోగులపై ప్రభావం చూపుతుందని వైట్‌హౌస్ ప్రతినిధి వెల్లడించారు. ఈ రాజీనామా పథకం కింద 2 లక్షల మంది ఉద్యోగులు పని చేయకుండానే ఎనిమిది నెలల వరకు పూర్తి జీతభత్యాలు పొందే అవకాశం ఉంది. సెనేట్ డెమొక్రాట్ల నివేదిక ప్రకారం, ఈ కార్యక్రమానికి 14.8 బిలియన్ డాలర్ల వ్యయం అవుతుంది. అయితే, దీర్ఘకాలంలో ఇది ఏటా 28 బిలియన్ డాలర్లు ఆదా చేస్తుందని, చరిత్రలోనే ఇది అత్యంత సమర్థవంతమైన ఉద్యోగుల తగ్గింపు ప్రణాళిక అని పరిపాలన అధికారులు వాదిస్తున్నారు.

# జూబ్లీహిల్స్ ఓటర్ల జాబితా విడుదల

మొదటిపేజీ తరువాయి..

1,891 మంది దివ్యాంగులు ఉన్నట్లు స్పష్టం చేశారు. కాగా, 139 కేంద్రాల్లో 409 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఈ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎన్నికలను స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఈసీ కీలక చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు పూర్తి చేసింది. జూబ్లీహిల్స్‌కు జరుగుతోంది ఉపఎన్నిక అయినా.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఈ ఎన్నికపై ఆసక్తి నెలకొంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో నగరంలో అధికార కాంగ్రెస్ పార్టీకి ఆశించినన్ని సీట్లు దక్కకపోవడంతో.. ఈ ఉపఎన్నికతో నగరంలో తన ఉనికి చాటుకోవాలని చూస్తోంది. మరోపక్క బీఆర్ఎస్ పార్టీ ఉన్న సీటును కాపాడుకోవాడానికి వ్యూహాలు రచిస్తోంది. అయితే.. తుది జాబితా విడుదల కావడంతో త్వరలోనే ఉప ఎన్నిక జరిగే అవకాశం ఉంది. లింగ నిష్పత్తి ప్రకారం ప్రతి వెయ్యి పురుషులకు 924 మహిళలుగా ఉండగా, ఈ జాబితాలో 6,106 మంది యువ ఓటర్లు (18%-%19 సంవత్సరాలు), 2,613 మంది వృద్ధులు (80 ఏళు పైబడిన వారు), అలాగే 1,891 మంది వికలాంగులు ఉన్నారు. వీరిలో 519 మంది చూపు కోల్పోయిన వారు, 667 మంది కదలికల లోపం ఉన్న వారు, 311 మంది వినికిడి/మాట లోపం కలిగిన వారు ఉన్నారు. అంతేకాదు 722 మంది ఇతర కేటగిరీలకు చెందినవారు అండగా , విదేశీ ఓటర్లు 95 మంది ఉన్నారు. ఇటీవల సెప్టెంబర్ 2న విడుదలైన ప్రాథమిక జాబితాలో 3,92,669 ఓటర్లు ఉన్నారు. నిరంతర సవరణల తరువాత 6,976 మంది కొత్తగా చేర్చారు, 663 మందిని తొలగించారు. దీంతో మొత్తం సంఖ్య 3,98,982కి చేరింది. సేవా ఓటర్లను కలుపుకుని తుది సంఖ్య 3,99,000 గా తేలింది. ఓటర్ల సంఖ్య ఆధారంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉపఎన్నిక నిర్వహణకు 139 కేంద్రాల్లో 407 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం అక్టోబర్ నాలుగు, ఐదు తేదీల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేయనుంది. బీహార్ కు అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయనున్నారు.

# గాజా శాంతికి ట్రంప్ ప్లాన్..

మొదటిపేజీ తరువాయి..

ఇజ్రాయెల్ ప్రజలకు దీర్ఘకాలిక శాంతి, భద్రతను అందిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పశ్చిమాసియా ప్రాంతంలో సుస్థిరతకు ఈ ప్లాన్ దోహదపడుతుందని పేర్కొన్నారు.మంగళవారం వైట్‌హౌస్‌లో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో భేటీ అయిన అనంతరం ట్రంప్ ఈ 20 సూత్రాల శాంతి ప్రణాళికను అధికారికంగా వెల్లడించారు. దీనిపై ప్రధాని మోదీ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. "గాజా వివాదాన్ని ముగించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సమగ్ర ప్రణాళికను మేం స్వాగతిస్తున్నాం. ఇది పాలస్తీనా, ఇజ్రాయెల్ ప్రజలతో పాటు పశ్చిమాసియా ప్రాంతానికి దీర్ఘకాలిక శాంతి, భద్రత, అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుంది" అని ఆయన తన పోస్టులో తెలిపారు. ట్రంప్ చొరవకు అందరూ మద్దతివ్వాలని ఆయన కోరారు.ఈ ప్రణాళికను హమాస్ అంగీకరిస్తే యుద్ధం ముగిసి, బందీలు విడుదలవుతారని ట్రంప్ తెలిపారు. "హమాస్ ఈ ఒప్పందాన్ని చేసుకోవాలని కోరుకుంటున్నట్టు నాకు సమాచారం ఉంది" అని ఆయన అన్నారు. అయితే, ఈ ప్రతిపాదనను హమాస్ తిరస్కరిస్తే, వారిని అంతం చేసేందుకు ఇజ్రాయెల్‌కు తన పూర్తి మద్దతు ఉంటుందని ఆయన గట్టిగా హెచ్చరించారు. ఇదే విషయాన్ని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కూడా పునరుద్ఘాటించారు. తమ యుద్ధ లక్ష్యాలను సాధించేలా ఈ ప్లాన్ ఉందని, హమాస్ ఒప్పుకోకపోతే పని పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ట్రంప్ ప్రతిపాదించిన ఈ ప్లాన్ ప్రకారం, గాజాలో తాత్కాలికంగా ఒక టెక్నోక్రాట్ ప్రభుత్వం ఏర్పడుతుంది. హమాస్ ఒప్పందానికి అంగీకరిస్తే 72 గంటల్లోగా బందీలందరినీ విడుదల చేయాలి. గాజా పునర్నిర్మాణాన్ని పర్యవేక్షించేందుకు ట్రంప్, బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ వంటి సభ్యులతో 'బోర్డ్ ఆఫ్ పీస్' అనే అంతర్జాతీయ సంస్థ ఏర్పాటవుతుంది. శాంతికి కట్టుబడిన హమాస్ సభ్యులకు క్షమాభిక్ష లభిస్తుంది, మిగిలిన వారికి ఇతర దేశాలకు వెళ్లేందుకు అవకాశం కల్పిస్తారు. ప్రాంతీయ, అంతర్జాతీయ దళాలు గాజాలో భద్రతను పర్యవేక్షిస్తాయి.




## నార్సింగ్‌లో ఎఫ్‌టిఎల్ ఆక్రమించి నిర్మాణాలు

హైదరాబాద్,సెప్టెంబర్30(సాక్ష్యం): నార్సింగ్ పోలీస్ స్టేషన్ ఎదురుగా సర్వీస్ రోడ్డును మింగి ఆదిత్య వింటేజ్ భారీ భవనం నిర్మిస్తున్నారని ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. దీనిపై ఎందుకు దృష్టి పెట్టడం లేదన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... అడ్డగోలుగా ఆదిత్య వింటేజ్ నిర్మాణాలు చేపడుతున్నారని.. సర్వీస్ రోడ్డు లేకుండా నిర్మాణం చేస్తుంటే ఎలా అనుమతి వచ్చిందని ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణం జరుగుతోందన్నారు. ఎవరి ప్రమేయంతో ఈ నిర్మాణాలు చేస్తున్నారని నిలదీశారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాస్తున్నట్లు తెలిపారు. అలాగే హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు కాపీ పంపుతానని ఎంపీ చెప్పారు. పేదోడి ఇండ్లను అడ్డగోలుగా కూలగొడుతున్నారని... పెద్దలకు ఎలా అనుమతులు ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి కి చిత్త శుద్ధి ఉంటే ఈ నిర్మాణాన్ని ఆపాలన్నారు. నిర్మాణం ఆపకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. హెచ్ఎమ్‌డీఏ అధికారులే కేసులు వేస్తారని.. మళ్లీ వారే అనుమతి ఇస్తారని విమర్శించారు. ఈ నిర్మాణ అనుమతులలో సీఎం రేవంత్ రెడ్డి ఇన్వాల్వ్ అయ్యారా.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇన్వాల్వ్ అయ్యారా అని ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, హద్దులు తొలగించారని క్రిమినల్ కేసులు నమోదు చేశారని.. ఈ నిర్మాణంలో సూట్ కేసులు అందుకుంటున్న మంత్రులు ఎవరో సీఎం రేవంత్ రెడ్డి విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నీతి వాఖ్యలు చెబుతుంటారు.. అందుకే ఆయనకు చెబుతున్నాను.. మంత్రుల మీద చర్యలు తీసుకోమని ఏఐసీసీకి లేఖ రాయండి' అంటూ హితవుపలికారు. వంద శాతం అవినీతి జరిగిందని.. అక్రమ నిర్మాణం జరిగిందని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు.

# దుర్గా ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని మోడీ

మొదటిపేజీ తరువాయి..

జరుగుతుంటాయి. భారీ మండపాలు, ఫుడ్ స్టాల్స్, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తుంటారు. నగరంలోని వేలాది మంది ఈ మండపాలను దర్శించి పూజల్లో పాల్గొంటారు. ఈ ఏడాది దుర్గా పూజ సెప్టెంబర్ 28న ప్రారంభమైంది. అక్టోబర్ 2వ తేదీ విజయదశమితో ఈ వేడుకలు ముగుస్తాయి.



# రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది మరిచారా

బిఆర్ఎస్ బాకీ కార్డులపై మండిపడ్డ పీసీసీ చీఫ్

హైదరాబాద్,సెప్టెంబర్30(సాక్ష్యం): బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన బాకీలకు తమ ప్రభుత్వం ఇప్పుడు వడ్డీలు చెల్లిస్తున్నదని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ బిఆర్ఎస్ చేస్తున్న ప్రచారాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన మంగళవారం మీడియా సమావేశంలో అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేరిస్తే బాకీ కార్డు అంటారా? అని ఆయన ప్రశ్నించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కే సాధ్యమని బిసి రిజర్వేషన్లతో మరోసారి స్పష్టమైందన్నారు. బిసి రిజర్వేషన్లు అమలు చేయడం తమ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన తెలిపారు. బిఆర్ఎస్-బిజెపి కలిసి సంసారం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఆ రెండు పార్టీలు ఒక్కటై ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాయని అన్నారు. బాకీల గురించి మాట్లాడితే మొదటి ముద్దాయి బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు అవుతారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ బిఆర్ఎస్ ప్రచారం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పల రాష్ట్రంగా మార్చిన మీకు బకాయి అనే పదం కూడా పలికే అర్హత లేదన్నారు.


**ప్రకటన**

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియ జేయునది ఏమనగా! శ్రీ పలుసం బాల్ రాజ్ గౌడ్ @ పలుసం బాల్ రాజ్ గౌడ్ 2. శ్రీమతి పలుసం సంధ్య, 3. శ్రీమతి పలుసం శైలజ, 4. శ్రీమతి పలుసం స్వాతి, 5. శ్రీమతి పలుసం దివ్య, 6. శ్రీమతి పలుసం మౌనిక, 7. శ్రీ పలుసం సాయి కిరణ్ గారికి (1) విక్రయ దస్తావేజు డాక్యుమెంట్ నెం. 1490/2006 మరియు (2) గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3588/2008, రిజిస్టర్ కార్యాలయం సరూర్ నగర్‌లో రిజిస్టర్ అయిన పత్రం ద్వారా రంగారెడ్డి జిల్లా, సరూర్ నగర్ మండలం, లో (1) గల సరూర్ నగర్ గ్రామంలోని, సర్వే నెం. 9/1 లోని ఫ్లాట్ నెం. 31 పార్ట్ లో గల ఇంటి నెం. 11-14-437 లో ఉన్న కాలి స్థలం లోని నుండి 34 చదరపు గజాలు (ఇంటి యొక్క మొత్తం విస్తీర్ణము 144 చదరపు గజాలు) మరియు (2) బహదూర్ గూడ గ్రామంలో ఉన్న ఇంటి నెం. 3-5-218 (పాతది) 3-5-218/1 (కొత్తది), లో ఉన్న కాలిస్థలం 16 చదరపు గజాలు (ఇంటి యొక్క మొత్తము విస్తీర్ణము 50 చదరపు గజాలు) మరియు రెండు ఇంటి యొక్క సరిహద్దులు: తూర్పున: ఫ్లాట్ నెం. 31లోని ఇంటి నెం. 11-14-437 భాగం, పడమర: ఫ్లాట్ నెం. 32, ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: ఎల్.బి. నగర్ కాలనీ, వారికి సంక్రమించినది. కావున **శ్రీ పలుసం బాల్ రాజ్ గౌడ్ పలుసం @ బాల్ రాజ్ గౌడ్ 2. శ్రీమతి పలుసం సంధ్య, 3. శ్రీమతి పలుసం శైలజ, 4. శ్రీమతి పలుసం స్వాతి, 5. శ్రీమతి పలుసం దివ్య, 6. శ్రీమతి పలుసం మౌనిక, 7. శ్రీ పలుసం సాయికిరణ్** తేది 12.02.2025 లో **శ్రీమతి గార్లపాటి లావణ్య కుమారి, భర్త: జి. గోవర్ధన చారి** తో విక్రయ ఒప్పందం చేసుకొని ఉన్నారు మరియు వారి అట్టి ఇంటిలో ఉన్న కాలి స్థలం ని కొనుగోలు నిమిత్తం SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఎల్.బి.నగర్ సంస్థలో కుదవపెట్టి (హోమ్ లోన్) అప్పు పొందుటకు దరఖాస్తు చేసుకొని యున్నారు. కావున అట్టి ఆస్తిపై ఎవరికైన అభ్యంతరములు ఉన్నచో లేక కోర్ట్ తగాదాలు ఉన్నచో అట్టివారు ఈ ప్రకటన తేదీ నుండి వారం రోజుల లోపు చట్టపరమైన దస్తావేజులతో మా ఆఫీసుకు వచ్చి లిఖిత పూర్వకముగా అభ్యంతరములు సకాలములో తెలుపగలరు. సకాలంలో అభ్యంతరములు రానిచో అట్టి ఆస్తిని శ్రీమతి గార్లపాటి లావణ్య కుమారి, భర్త: జి. గోవర్ధన చారి గారికి శ్రీ పలుసం బాల్‌రాజ్ గౌడ్ @ పలుసం బాల్ రాజ్ గౌడ్ 2. శ్రీమతి పలుసం సంధ్య, 3. శ్రీమతి పలుసం శైలజ, 4. శ్రీమతి పలుసం స్వాతి, 5. శ్రీమతి పలుసం దివ్య, 6. శ్రీమతి పలుసం మౌనిక, 7. శ్రీ పలుసం సాయికిరణ్ ద్వారా విక్రయించే దస్తావేజు ద్వారా సంక్రమించినది అని నమ్మి SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఎల్.బి. నగర్ వారు వారి యొక్క నియమ నిబంధనల ప్రకారం శ్రీమతి గార్లపాటి లావణ్య కుమారి, భర్త: జి. గోవర్ధన చారి విక్రయ దస్తావేజు ద్వారా సంక్రమించే ఆస్తిని కుదవపెట్టుకుని అప్పు మంజూరు చేయుటకు నిర్ణయం తీసుకొనగలను.

**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
వారి అనుమతితో
**మేరెడ్డి నర్సింహారెడ్డి (అడ్వకేట్)**
ఇంటి నం. 11-13-194/1/4, ఫ్లాట్ నం. 5, రోడ్ నం. 3, గ్రీన్ హిల్స్ కాలనీ, కొత్తపేట, రంగారెడ్డి జిల్లా - 500 035.
ఫోన్ నెం. 6301426732

# కబ్జా కోరల్లో అటవీ భూములు...

- యథేచ్ఛగా అటవీ భూములు ఆక్రమణ
- పోడు భూముల పట్టాతో అడవులను దున్నేస్తున్న ఆక్రమణదారులు
- కబ్జాలకు పాల్పడుతున్న వైనం - వన్యప్రాణుల మూగవేదన
- మనిషి స్వార్థానికి అడవులు నాశనం - వన్యప్రాణులకు ఆహారం, నీళ్ల లేక విలవిల
- జనావాసాల్లోకి జంతువులు - దాడులు, ప్రమాదాల్లో మృత్యువాత
- ప్రకాశం జిల్లాలో తరిగిపోతున్న అటవీ సంపద - రోజురోజుకూ పెరిగిపోతున్న స్మగ్లర్ల ఆగడాలు
- స్మగ్లర్ల దాడులతో తనిఖీల పై వెనుకడగు - ఆయుధాలు కావాలంటున్న అధికారులు
- ఇప్పటివరకు జరిగిన దాడుల పై నామమాత్రపు చర్యలు- పర్యావరణ పరిరక్షణ ఎండమావేనా..?
- ఆయా చెక్పోస్టు వసూళ్ల పై ఆసక్తి చూపుతూ..?





**ఒంగోలు బ్యూరో ఇంచార్జ్ : సాక్ష్యం** నాగరికత అభివృద్ధికి ఆధునికత తోడ్పడాలి కానీ, వినాశానికి దారి తీయకూడదు.మానవుడు ఆర్థికాభివృద్ధి కోసం ప్రకృతి వనరులను అవసరానికి మించి వాడుకుంటున్నాడు.అడవులను నరికి వేయడం,పరిశ్రమలు నెలకొల్పి కాలుష్యాన్ని మరింత పెంచి గ్రీన్ హౌజ్ వాయువులతో భూగోళాన్ని వేడెక్కించడం వంటి చర్యల ద్వారా పుడమి తల్లికి మానవుడు పెనుప్రమాదంతెస్తున్నాడు.ప్రకాశంజిల్లాలో అటవీ సంపద రోజురోజుకూ తగ్గుముఖం పడుతుంది.అడవులు తరిగిపోతున్న కారణంగా ఇటు పర్యావరణం దెబ్బతినడమే కాకుండా వన్యప్రాణుల జీవనానికి సైతం ముప్పు వాటిల్లుతోంది.తరిగిపోయిన అడవులను మళ్లీ పెంచేందుకే కాకుండా ప్రస్తుతం ఉన్న అడవులను స్మగ్లర్ల బారి నుంచి రక్షించేందుకు సంబంధిత శాఖ పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఆశించినా మేరకు ఫలితాన్నివ్వడం లేదని పలువురు అంటున్నారు.జిల్లాలో అటవీ భూముల ఆక్రమణదారులు,స్మగ్లర్ల గొడ్డలి వేటుకు అడవులు కనుమరుగవుతున్నాయి. భవిష్యత్తు తరాలకు అడవులను మిగిల్చకుండా భూ ఆక్రమణదారులు అడవులను యథేచ్ఛగా కబ్జాలు చేస్తున్నారు.నల్లమల అడవి దక్షిణ భారతదేశంలో అతిపెద్ద అటవీ విస్తీర్ణంలో ఒకటి.ఇది తూర్పు కనుమలలో భాగమైన నల్లమల కొండలో ఉంది.ఇది కర్నూలు, గుంటూరు,కడప,మహబూబ్‌నగర్ మరియు ప్రకాశంజిల్లా అనే 5 జిల్లాల్లో విస్తరించి ఉంది. ప్రకృతి సౌందర్యానికి నెలవు నల్లమల అడవులు ఎటు చూసినా పచ్చదనం ఈ అడవి సొంతం.ఎన్నో జీవులకు ఆశ్రయ వారధి.నల్లమల్ల అడవులనే నమ్ముకుని జీవనం సాగించే కుటుంబాలు సైతం ఉన్నాయి.ప్రకృతి వరప్రసాదినిగా పేరుగాంచిన నల్లమల్ల అడవులు ప్రస్తుతం పూర్వ శోభను కోల్పోయాయి.ప్రస్తుత పర్యావరణ ప్రపంచం ప్రమాదపు అంచులో ఉంది.మానవాళి ప్రకృతితో ఆడుతున్న చెలగాడటం వల్ల రోజు రోజుకి భూమిపై ఉష్ణతాపం అధికమవుతూ ఉంది.17వ శతాబ్దం అర్ధభాగం నుండి ఐరోపాలో ఆరంభమ్కెన పారిశ్రామిక విప్లవంతో కర్బన ఉద్గారాల విడుదల విచ్చలవిడిగా జరిగింది. మొదట్లో ఈ ప్రగతి చూసి అందరు ఎంతో గర్వపడ్డారు.అభివృద్ధిలో దూసుకుపోతున్నాం అనుకన్నాం.అత్యున్నత ఆవిష్కరణలను కనిపెడుతున్నామని గర్వపడ్డాం.కానీ మానవ చర్యల కారణంగా కాలుష్యం పెరిగి వాతావరణంలో పెనుమార్పులు సంభవించి మానవ మనుగడకే ముప్పు వాటిల్లుతుందని గురించలేకపోయాం. కొంత కాలానికి గుర్తించినా సామ్రాజ్యవాద శక్తులు, కార్పొరేట్ శక్తులు తమ లాభాలనే చూసుకుంటున్నాయి తప్పా సర్వసమాన శ్రేయస్సును పట్టించుకోవడం లేదు.ప్రజాస్వామ్యం పేరుతో ఎన్నికల్లో ఎన్నికవుతున్న ప్రభుత్వాలు కూడా ప్రజాప్రయోజనాల్ని విస్మరించి వివిధ చెక్పోస్టులను ఏర్పాటు చేసి, ఆయా సందర్భాలలో అడ్డగోలుగా ఎటువంటి రసీదులు లేకుండా కొందరు అటవీ క్షేత్రస్థాయి అధికారులు కాసులకు కక్కుర్తి పడి కార్పొరేట్ల దోపిడీ పరంపర కొనసాగిస్తుండటం వల్ల కిందిస్థాయి అటవీ శాఖ సిబ్బంది అసలు అడవుల పర్యవేక్షణను, వన్యప్రాణుల సంరక్షణను,అటవీ సంపదల పై,అటవీ విస్తీర్ణాల పై ఆవగింజంత విధినిర్వహణ చేపట్టకపోవడంతో పర్యావరణ విధ్వంసానికీ తోడ్పడటం విచారకరం. శాస్త్రవేత్తలు చాలా కాలంగా హెచ్చరిస్తున్నారు.ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోకపోతే విపత్తు తప్పదని పలు నివేదికలు ఘోషిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా సమగ్ర నీటి నిర్వహణ విధానాలను చిత్తశుద్ధితో చేపట్టాలి. ఉష్ణోగ్రతల పెరుగుదలకు కారణమవుతున్న కర్బన ఉద్గారాలను సమర్థంగా కట్టడి చేయాలి. శిలాజ ఇందనాల వినియోగాన్ని తగ్గించి,పునరుత్పాదక ఇంధనాల వాడకాన్ని ప్రోత్సహించాలి. ప్రకృతి మనకు అనుకూలించాలంటే, ముందు మనం దానికి సహకరించాలి. దాని ముందు తలవంచాలి అంటూ పర్యావరణ ప్రేమికులు, మేధావులు అభిప్రాయపడుతున్నారు.

## ఓయూ పరిపాలన భవనం ఎదుట

# నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల ఆందోళన



**సికింద్రాబాద్, సెప్టెంబర్ 30 (సాక్ష్యం)** ఓయూ పరిపాలనా భవనము ఎదురుగా ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులు ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా చేపట్టిన "మహాధర్నా" కార్యక్రమం పెద్ద ఎత్తున ఉద్యోగులు వచ్చి విజయవంతం చేయడం జరిగినది.ఓయూ లో దీర్ఘకాలికంగా అతి తక్కువ వేతనాలతో పనిచేస్తూ శ్రమదోపిడీకి గురవుతున్న ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు "మినిమం టైంస్కేల్" ను వర్తింపజేయాలని తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తూ ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో "మహాధర్నా" కార్యక్రమం ద్వారా మా దీర్ఘకాలిక సమస్యను తెలపడం జరిగినది.ఇట్టి మహాధర్నా కార్యక్రమానికి ఓయూ ఎన్జీవోస్ స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్.ఖదీర్ ఖాన్, ప్రదనకార్యదర్శి బి.వెంకటేష్ యాదవ్ మరియు ఆఫీస్ బేరర్స్,మరియు ఓయూ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజా రావు, ప్రధాన కార్యదర్శి మహ్మద్ అక్బర్ బేగ్ మరియు ఆఫీస్ బేరర్స్, మరియు ఓయూ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు పవన్ కుమార్,మరియు ప్రధాన కార్యదర్శి అఫ్సర్, ఆఫీస్ బేరర్స్ ఈ మహాధర్నా కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగులకు సంఘీభావం తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యచందర్, ప్రదానకార్యదర్శి చేర్యాల.శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాగిణి, ఉపాధ్యక్షులు:డాక్టర్.కె. వీరేశం, యారాల.రాజేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీస్:కట్కూరి. శ్రీకాంత్,యూ. చంద్రశేఖర్, మహ్మద్. ముజాహెద్, మహ్మద్.హుస్సేన్ పాషా, సెక్రెటరీలు:యం. శ్రీనివాస్ రెడ్డి,మరియు జాయింట్ సెక్రటరీ. మన్నె వెంకట్ ముదిరాజ్ ,మరియు శివకుమార్, రాజ్యలక్ష్మి, రోసిలిన్, రంగన్న, కృష్ణ, గీత, అంబరాని, ప్రభాకర్, వెంకట్ రెడ్డి, దినేష్, శ్రీనివాస్, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇగ్నో ఉపకుల పతికి గ్రంథాలయ

# శాస్త్ర విభాగం, టీఎస్ఎల్ఏ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**సికింద్రాబాద్, సెప్టెంబర్ 30 (సాక్ష్యం)** ....గ్రంథాలయ శాస్త్ర విభాగం, ఉస్మానియా విశ్వవిద్యాలయం, తెలంగాణ గ్రంథాలయ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో దేశంలోని తొలి మహిళా గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకురాలు ప్రపంచంలోనే అతిపెద్ద దూర విద్య విశ్వవిద్యాలయానికి ఉపకులపతి కి ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి గ్రంథాలయ శాస్త్ర విభాగ అధ్యాపకులు డా. విజయకుమార్ మిడతనపల్లి స్వాగత ఉపన్యాసం చేశారు.ఈ యొక్క కార్యక్రమానికి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సి.కాసిం, సభ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రంథాలయ శాస్త్రంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి డిపార్ట్మెంట్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ ఆవిర్భావం మైలురాల గురించి గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకులు డా. లక్పతి నాయక్ వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టిఎస్ఎల్ఏ అధ్యక్షుడు ఆచార్య ఎన్ లక్ష్మణ్ రావు, జనరల్ సెక్రెటరీ డాక్టర్ రవికుమార్ చేగోని గ్రంథాలయ ఉద్యమ నేపథ్యం గురించి వివరించారు.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథి ఆచార్య ఉమా కంజి లాల్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని, గ్రంథాలయ శాస్త్ర వృత్తిని ఉన్నత స్థానాలకు తీసుకెళ్లాలని అదేవిధంగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, రోబోటిక్ వంటి అధునాతన శాస్త్ర పద్ధతిని ఉపయోగించుకొని గ్రంథాలయంలో సేవలు అందించాలని అన్నారు. భవిష్యత్తులో ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ నుంచి సహాయ సహకారాలు ఉస్మానియా యూనివర్సిటీ గ్రంథాలయశాస్త్ర విద్యార్థులకు అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రంథాపాలకులు డా. చక్రవర్తి, డా. యాదగిరి శివకుమార్ జనార్దన్ రెడ్డి దుర్గాప్రసాద్ గ్రంథాలయా శాస్త్ర పరిశోధక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామపంచాయతీ సర్పంచ్

# ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి

– రాజకీయ పార్టీ నాయకులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి సెప్టెంబర్ 30 (సాక్ష్యం న్యూస్)** జిల్లాలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, ఎన్నికల నిర్వహణకు జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల (నియమావళి) పాటించి, సహకరించాలని సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు, మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఎన్నికల విభాగం సంబంధిత సిబ్బందితో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, (ఎన్నికల నియమావళి) నీ పాటిస్తూ ఎన్నికలు సజావుగా నిర్వహణకు సహకరించాలన్నారు, ఎన్నికల నిబంధనలకు సంబంధించి తీసుకోవలసిన చర్యలు, నామినేషన్ల ప్రక్రియ, స్క్రూటీని, ఖర్చుల వివరాలు, ఎన్నికలు నిబంధనలు తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రేనర్స్ ప్రవీణ్ తెలిపారు, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ సిపిఓ అశోక్, బ్యాలెట్ బాక్స్ మేనేజ్మెంట్ డిపిఓ హరిప్రసాద్, ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్ ఆర్టీవో జైపాల్ రెడ్డి, ట్రైనింగ్ మేనేజ్మెంట్ డిఇఓ దక్షిణామూర్తి, మెటీరియల్ మేనేజ్మెంట్ అదనపు కలెక్టర్ రెవిన్యూ అనిల్ కుమార్, ఎక్స్పెండిచర్ వెంకటేశ్వర్లు, అబ్జర్వర్ మేనేజ్మెంట్ డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, బ్యాలెట్ పేపర్ డిఆర్డిఓ మధుసూదన రాజు, మీడియా కమ్యూనికేషన్ మేనేజ్మెంట్ డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, హెల్ప్లైన్ గ్రీవెన్స్ పుల్లారావు, నివేదికలు సమర్పణ జెడ్పి సీఈవో పురుషోత్తం, ఎంసిఓసి, ఎక్స్పెండిచర్ అకౌంట్స్, మానిటరింగ్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, హౌసింగ్ పీడీ హనుమ, నియమించడం జరిగింది, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి మండలానికి ముగ్గురు చొప్పున అధికారులు నియమించడం జరిగింది, ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎస్ ఎస్ టి,వీడియో వింగ్, తదితర ఎన్నికల నిర్వహణ కమిటీలకు ప్రత్యేక అధికారులను నియమించి ఎన్నికల కమిషన్ సూచించిన ప్రకారం జిల్లాలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు, ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సురేష్ నాయుడు, బిఆర్ఎస్ పార్టీ మార్నేని వెంకన్న, బిజేపీ కె.శ్యామ్ సుందర్, మలోత్ బాబు, టిడిపి పి.బి.రామారావు, సిపిఐ టి.సందీప్, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షలు రాఘవ రెడ్డి, మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపమ

– అన్ని దానాలలోకెల్లా అన్నదానం మిన్న

– కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 ( సాక్ష్యం న్యూస్)** దుర్గా దేవి అనుగ్రహం ప్రజల అందరిపై ఉండాలని, అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాలలోకెల్లా అన్నదానం మిన్న అనికాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంపెల్లి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మరిపెడ మండలంలోని తాళ్ళ ఊకల్ గ్రామంలో శరన్నవరాత్రి దుర్గా దేవి ఉత్సవంలో భాగంగా మండపం వద్ద భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ! ముందుగా ఆయన దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ! సనాతన ధర్మంలో అన్నదానానికి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంత కలుగుతుందన్నారు. దుర్గమ్మ అనుగ్రహం అందరిపై ఉండాలని,సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సంవృద్ధిగా పండి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రశాంత వాతావరణంలో దసరా పండుగను ప్రశాంత వాతావరణంలో ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు షేక్. అఫ్జల్, గ్రామ నాయకులు మచ్చ. మురళి,తప్పట్ల శ్రీనివాస్, గందసిరి వెంకటేష్, రామగాని ఈశ్వర్ గౌడ్, నందరపు సాయిలు, నందరపు ఎల్లయ్య, కారింగుల రవి,తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆశీస్సులతో అందోలు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

– అందోలు మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

– దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జోగిపేటలో మాజీ ఎంఎల్ఏ ప్రత్యేక పూజలు

**అందోలు, సెప్టెంబర్ 30, (సాక్ష్యం న్యూస్)** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జోగిపేట్ లోని పబ్బతి హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన భవానీ మంటపంలో కొలువైన అమ్మవారిని ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మంగళవారం దర్శించుకున్నారు. మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ పి జైపాల్ రెడ్డితో కలిసి దుర్గా మాత ను దర్శించుకున్న సందర్భంగా అమ్మ వారి ఆశీస్సులతో అందోలు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని జగత్ జననీ అయిన అమ్మను కోరుకున్నట్లు క్రాంతి తెలిపారు. జోగిపేట పబ్బతి హనుమాన్ దేవాలయం వద్ద స్నేహా, సిరి, మాత యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన భవానీ మాత మంటపంలో ఈ రోజు మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ పి జైపాల్ రెడ్డి విచ్చేసి పూజ కార్యక్రమం నిర్వహించారు. వారి వెంట బిఆర్ఎస్ నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ డి బి నాగభూషణం, మాజీ ఎంపిపి బాలయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మి కాంత్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు లింగా గౌడ్, చాపల వెంకటేశం, మాచర్ల విజయ్ కుమార్, శంకరయ్య, జి. శ్రీనివాస్, కరుణాకర్, సటికే రాజు, దాసరి దుర్గేశ్, మోగులయ్య దిలీప్ జైన్, రమణ, నిరుడి లక్ష్మణ్ కార్యక్రమం లో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే క్రాంతి తన అనుచరులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్న సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు పులుగు గోపాల్ వీరికి సన్మానం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ భవానీ మాత దుర్గా దేవి చల్లని కృపా కటాక్షాలు అందోల్ నియోజక వర్గ ప్రజలపై ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవములు ఘనంగా నిర్వహిస్తున్న స్నేహ,సిరి, మాత యూత్ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. కాగా మంగళవారం అమ్మవారు దుర్గ భవానీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వగా భారీ సంఖ్యలో భక్తులు హాజరు అయ్యి అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## కోదాడ జెడ్పీటీసీ బరిలో కుక్కడపు నాగరాజ్ గౌడ్



**కోదాడ సెప్టెంబర్ 30 (సాక్ష్యం)** కోదాడ మండలంలో జెడ్పీటీసీ రేసులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కుక్కడపు నాగరాజు గౌడ్ పేరు చర్చనీయాంశంగా మారింది. పార్టీ పట్ల మూడు దశాబ్దాలుగా నిబద్ధతతో కట్టుబడి ఉన్న ఆయనకు గౌడ్ కులస్థులు మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రజల మద్దతు లభిస్తున్నట్లు కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. నాగరాజు గౌడ్ కు బీసీ సంఘాల నాయకులతో పాటు సమాజంలో అన్ని వర్గాల ప్రజలతో మంచి సంబంధాలు ఉన్నట్లు తెలుస్తుంది. ఎమ్మెల్యే పద్మావతి ఆశీస్సులతో ముందుకు వెళ్తానని నాగరాజు గౌడ్ తెలిపారు. మొదటి నుంచే పదవులపై ఆశలు లేకుండా పార్టీలో కష్టపడుతూ వస్తున్న నాగరాజు, ముఖ్య పాత్ర పోషించారు. సర్దార్ సర్వాయి పాపన్న సేన జిల్లా నెంబర్ గా వ్యవహరించిన ఆయనకు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక గుర్తింపు ఉంది. గుడిబండ గ్రామంలో విద్యార్థుల కోసమేగా సేవా కార్యక్రమాలు నిర్వహించి పద్మావతి అమ్మ ఆశీస్సులతో ముందుకు వెళుతున్నట్లు అని తెలిపారు సుట్టు ప్రజలకు దగ్గరైన వ్యక్తిగా పేరుపొందారు. అందువల్ల పార్టీ తరపున టికెట్ ఇస్తే స్థానిక నాయకులు, కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

## బతుకమ్మ పండుగ సంబరాల్లో పాల్గొన్న
# న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్



**సదాశివపేట సాక్ష్యం న్యూస్** ంసంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో బతుకమ్మ పండుగ సంబరాలలో పాల్గొన్న న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అనేది ధర్మంగాంధ రాజు అనే దంపతులకు వందమంది పుత్రులు జన్మించి వారు మరణిస్తూ ఉ ండడం సంభవించింది ఇట్టి తరుణంలో ఆ మహారాజు ఆదిపరాశక్తి అమ్మవారిని వేడుకుంటూ ఉ ంటే ఆ వందమంది పుత్ర సంతానం తర్వాత ఆడపడుచు జన్మిస్తుంది. ఈ యొక్క ఆడపడుచు సురక్షితంగా నిండు నూరేళ్ల జీవించాలని ఆ యొక్క మహారాజు మునీశ్వరులను అందరినీ పిలిచి ఆశీర్వదించమని కోరగా మునీశ్వరులు అందరూ ఆ ఆడపడుచుని నువ్వు నిండు నూరేళ్ల బతుకమ్మ అని దీవించగా ఆ రోజు నుండి ఆమె యొక్క నామకరణ దినోత్సవంను బతుకమ్మ పండుగగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుంటున్నారని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమాని విజయవంతం చేసిన మున్సిపల్ సిబ్బందికి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు పట్టణ ప్రజలకు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సదాశివపేట మున్సిపల్ కార్యాలయ సిబ్బంది , కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ పార్టీల నాయకులు మరియు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### శ్రీ బగలాముఖి శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు
## చేసిన ఆకుల రాణి రామకృష్ణ కుటుంబ సభ్యులు





**సాక్ష్యం న్యూస్,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రంగా నిలచిన శ్రీ భగలాముఖి శక్తిపీఠం ను మంగళవారం ఆకుల రాణి రామకృష్ణ కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించు కున్నారు. బగలాముఖి శక్తిపీఠం అమ్మవారికి ఒడి బియ్యం పోసి వేద పండితులు పూజారిచే ప్రత్యేక పూజలు జరిపించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయమును మరియు షిరిడి సాయిబాబా దేవాలయమును దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. గురు పీఠం ట్రస్ట్ సభ్యులు ఆకుల రాణి రామకృష్ణ పుణ్య దంపతులను ఘనంగా శాలువతో సన్మానించారు.

## అన్నదాన కార్యక్రమం సమాజంలో
# సేవా భావాన్ని ఐక్యతను పెంపొందిస్తుంది

– చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్





**చౌటుప్పల్ సెప్టెంబర్ 30 (సాక్షం )** అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదనిహొ చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 13వ వార్డులో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ కుమార్ గౌడ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేవి ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం సమాజంలో సేవా భావాన్ని ఐక్యతను పెంపొందిస్తుందని అన్నారు. హిందూ పురాణాల ప్రకారం, దానాల్లో ఉత్తమమైన దానం అన్నదానమని పెద్దలు చెబుతారు. ఎందుకంటే ఒకపూట భోజనం పెట్టి ఆకలితో ఉన్న వారి కడుపు నింపొచ్చు. ఇలా ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని చాలా మంది నమ్ముతారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మాజీ ఉపసర్పంచ్ పాక పద్మ చిరంజీవి, మార్గం స్వామి, మార్గం నరసింహ, బెల్లి కృష్ణ, కడెం వెంకటేష్, తొర్పునూరి బాబు, బోదుల మురళి, మార్గం లింగస్వామి, మోగుదాల రాకేష్, జంగయ్య జంగయ్య, చెవగోని మహేష్, ఉ త్సాహ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శివంపేట మండల అక్క చెల్లెమ్మలకు సద్దుల
# బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన సంఘ సేవకులు

తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా



**సాక్ష్యం న్యూస్,శివంపేట.** శివంపేట మండలంలోని వివిధ గ్రామాల అక్క చెల్లెమ్మలకు, సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు అని శివంపేట మండల సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతి కైనా సద్దుల బతుకమ్మ అని పూలను దేవతగా కొలిచే గొప్ప సాంప్రదాయం తెలంగాణకే సొంతం. తీరక్క పూలతో పేర్చిన బతుకమ్మతో పండుగ జరుపుకోవడం గొప్ప విషయం అని అన్నారు. ఈ సందర్భంగా మరొక్కసారి శివంపేట మండలంలోని మహిళలకు అందరికీ పేరుపేరునా సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు అని అన్నారు.

### లాలాపేట్‌లో భక్తి శ్రద్ధలతో
## దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు



**సికింద్రాబాద్, సెప్టెంబర్ 30 (సాక్ష్యం)** ....దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు తార్నాక, లాలాపేట, శాంతినగర్, మాణికేశ్వర్నగర్ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. లాలాపేటలోని శ్రీ విజయ దుర్గా దేవాలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో బిజేపి జిల్లా అధ్యక్షులు గుండగోని భరత్ గౌడ్, బిజేపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ సుక్క గణేష్ పాల్గొన్నారు. నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శారదా మల్లేష్, నవీన్ మాల, శ్రీనివాసాచారి తదితరులున్నారు.

## బీసీ యువగలం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నిరుడి
## కిరణ్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



**శేరిలింగంపల్లి, సాక్ష్యం** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి గ్రామ ఈదమ్మ ఆలయంలో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. బిసి యువగళం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నీరుడు కిరణ్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అదేవిధంగా నల్లగండ్ల గ్రామంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో కిరణ్ కుమార్ ముదిరాజ్ పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ దినేష్ చౌదరి, వైఎస్సార్‌సీపీ నాయకురాలు శ్యామల, కాంగ్రెస్ నాయకులు బాల్ రాజ్ ముదిరాజ్, రేవంత్ ముదిరాజ్, వంశి, ఆదిత్య ముదిరాజ్, భాస్కర్, చరణ్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న
# వెంకటాపురం కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్

**అల్వాల్ సర్కిల్ సెప్టెంబర్ 30 (సాక్ష్యం న్యూస్)** ఈనెల 21 పెత్రా అమావాస్య నుండి ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు 9వ రోజు సోమవారం వెంకటాపురం డివిజన్లోని అంబేద్కర్ నగర్, కానాజిగూడ, సుభాష్ నగర్ లో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్, వివిధ కాలనీలో ని మహిళలు, బి ఆర్ఎస్ పార్టీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేశారు.



## సర్పంచ్ బరిలో స్వతంత్ర అభ్యర్థి ఊడుగుల ఐలేష్ యాదవ్



**సెప్టెంబర్ 30 సాక్ష్యం న్యూస్ దంతాలపల్లి ప్రతినిధి** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ పెద్ద ముప్పారం గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ జనరల్ స్వతంత్ర అభ్యర్థిగా బీసీ సామాజికవేత్త,జర్నలిస్ట్ ఊడుగుల ఐలేష్ యాదవ్ సర్పంచ్ గా పోటీ చేయబోతునాన్నని పేర్కొన్నారు. పెద్ద ముప్పారం చరిత్రలో కొత్త పుంతలు తొక్కుతూ, యువకులు, మేధావులు, విద్యావంతులతో పాటు గ్రామంలోని అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని పెద్ద ముప్పారం గ్రామ అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న ఐలేష్ యాదవ్ నాయకత్వాన్ని బలపరిచి నేటి,భవిష్యత్తు యువతరాలకు ఆదర్శంగా నిలుస్తూ రాజకీయాలు ఏ ఒక్కరి సొత్తు కాదు అని, రాజకీయంగా సామాజికంగా అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని దేశానికి పల్లెలే పట్టుగొమ్మలు కాబట్టి అటువంటి పల్లెల్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలంటే గ్రామంలో ఉన్నటువంటి విద్యావంతులైన యువకులు రాజకీయాల్లో రాణించడం ఎంతో ముఖ్యమని,యువతకి గ్రామంలోని మేధావులు, విద్యావంతులు,యువకులు అన్ని వర్గాల సామాజిక ప్రజలు అండగా నిలవాలని,రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవబోతున్నాయని,అటువంటి మహాయజ్ఞంలో ముందుకెళ్లడానికి సిద్ధంగా ఉన్న యువకులకి గ్రామ ప్రజలందరూ అండగా ఉ ండాలని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అతి పెద్ద మేజర్ గ్రామపంచాయతీ పెద్ద ముప్పారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉండబోతున్న ఐలేష్ యాదవ్ కి మద్దతుగా నిలవాలని పేర్కొన్నారు.

### ఎమ్మెల్యే పిఆర్ఓ నరేష్ తండ్రి గుగులోత్ జేత్రంను
## పరామర్శించిన ఎమ్మెల్యే డా మురళీ నాయక్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 సాక్ష్యం న్యూస్** మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ ( పి ఆర్ ఓ ) గుగులోతు నరేష్ నాయక్ తండ్రి గుండె జబ్బు సమస్యతో బాధపడుతుండడంతో మహబూబాబాద్ ధరణి హాస్పిటల్లో చేర్చారు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్ సోమవారం ధరణి హాస్పిటల్ కి వెళ్లి నరేష్ తండ్రి గుగులోత్ జేత్రం ను పరామర్శించారు. నరేష్ తండ్రి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సంబంధిత వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని, ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే మెడికల్ సలహాలు తీసుకోవాలని సూచించారు. అనారోగ్య సమయంలో మనోధైర్యం ఎంతో ముఖ్యం అని, కుటుంబ సభ్యులు, స్నేహితులు, పార్టీ సహచరులు మద్దతుగా ఉండాలని వారు పేర్కొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

– తెలంగాణ సంస్కృతి సొబగులు తారసపడ్డాయి



**టేక్మాల్, సెప్టెంబర్ 30,(సాక్ష్యం న్యూస్ )** తెలంగాణ అంతటా బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహిస్తున్నారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో శ్రద్ధగా మోసుకొని ఆయా గ్రామాలలోని వీధుల గుండా ఊరేగింపుగా తీసుకువెళ్లారు. పల్లెల్లోనూ, పట్టణాల్లోనూ పూలతో నిండిన బతుకమ్మల చుట్టూ మహిళలు సాగే పాటలతో వాతావరణం ఆధ్యాత్మికంగా మారింది. ఈ సందర్భంగా టేక్మాల్ మండలం శేరిపల్లి ఎలకుర్తి గ్రామాల్లో చిన్నా పెద్దా అందరూ ఉత్సాహంగా పాల్గొని సంబరాలు చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ ఉత్సవాలు మహిళా శక్తి ప్రతీకగా, తెలంగాణ సాంస్కృతిక ఐక్యతకు నిదర్శనంగా నిలిచాయి. వివిధ ప్రాంతాల్లో కళాప్రదర్శనలు, సంప్రదాయ ఆటలు, పాటలతో పండుగ వైభవం మరింత ఆకర్షణీయంగా మారింది. ప్రతి ఊరికి పూల వాసన పరిమళించి, సంస్కృతీ సౌరభం వెదజల్లిన బతుకమ్మ వేడుకలు తెలుగు తల్లి తలపెట్టిన ఆభరణంలా మెరిసాయి. తెలంగాణ ప్రత్యేకతను చాటి చెప్పే ఈ పండుగ, దేశం నలుమూలల నుంచి కూడా ఆకర్షణీయంగా మారింది.

## మానికేశ్వరి నగర్ సెవెన్ టెంపుల్స్‌లో
# ఘనంగా దేవి నవరాత్రి వేడుక





**సికింద్రాబాద్,వార్త మిర్రర్ సెప్టెంబర్ 30....** మాణికేశ్వరీ నగర్ సెవెన్ టెంపుల్ (ఏడుగుళ్లు) లో రవి కుమార్ శర్మ, శివకుమార్ శర్మ ఆధ్వర్యంలో చండీ హెూమం చేశారు..ఈ హెూమంలో ముఖ్యఅతిది గా ఆలయ కమిటీ చైర్మెన్ గండికోట విజయ్ కుమార్ పాల్గొని పూజ, పూర్ణా హుతి, కార్యక్రమంలో పాల్గొన్నారు. చండీ హెూమం అనంతరం 7.టెంపుల్ లో తొమ్మిది రోజుల నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా 9.వ రోజు మంగళవారం అన్నప్రసాదకార్యక్రం నిర్వహించారు. అన్నదాతలు గుర్రం రమేష్ – శ్రీమతి గుర్రం మంజుల ఆధ్వర్యంలో మధ్యాహ్నం మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఈనెల శరన్నవరాత్రులు మొదలైనప్పటినుండి 23 నుండి అక్టోబర్ 3 వరకు సెవెన్ టెంపుల్స్ లో అమ్మవారి మండపం ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అన్నదాతలు గుర్రం రమేష్ – గుర్రం మంజుల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.నరసింహ,రామ్ చరణ్, గోపి ,లక్మన్ ,మోహన్, ఇద్దయ్య, దేవా, లోకేష్, గుణ,శివ, బాచి, వేణు సిద్ధా తదితరులు పాల్గొన్నారు.

### తార్నాక శ్రీకర శ్రీనివాస్
# అపార్ట్మెంట్లో ఘనంగా బతుకమ్మ వేడుక

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 30 (సాక్ష్యం)** ....తార్నాకలోని శ్రీకర శ్రీనివాస్ అపార్ట్మెంట్స్ మెట్రో కాస్ట్ అపార్ట్మెంట్స్ లో శ్రీదేవి రమ మల్లి కంటి రమాదేవి నిర్వహించిన బతుకమ్మ సంబరాలు వైభవంగా జరిగాయి. జిహెచ్ఎంసి మాజీ మేయర్ బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉ పాధ్యక్షురాలు బండ కార్తిక చంద్ర రెడ్డి హాజరై శు భాకాంక్షలు తెలిపి బతుకమ్మ ఆడారు పెద్దలు చిన్నపిల్లలు బతుకమ్మ సంబరాలు పాల్గొన్నారు.



### ఓల్డ్ లాలాపేట్ యాదవ్ బస్తిలో
## ఘనంగా అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు



**సికింద్రాబాద్, సెప్టెంబర్ 30 (సాక్ష్యం)....** సికింద్రాబాద్ నియోజకవర్గం లాలాపేట్ యాదవ బస్తీలో అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి అదే విధంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గణేష్ యాదవ్ తో పాటు స్థానిక మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పెట్టుబడుల లక్ష్యంగా ఫ్రాన్స్‌కు గొట్టిపాటి

### ట్రూ అప్ ఛార్జీలతో విద్యుత్ ఛార్జీల బాదుడు
### గత జగన్ ప్రభుత్వంపై గొట్టిపాటి విమర్శలు

అమరావతి,సెప్టెంబర్30(సాక్ష్యం): రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ నేతృత్వంలోని అధికారుల బృందం మంగళవారం నుంచి ఫ్రాన్స్‌లో పర్యటించనుంది. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే సీఐఐ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను ఈ బృందం ఆహ్వానించనుంది. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. దేశ చరిత్రలో తొలిసారి విద్యుత్ చార్జీలు ట్రూ డౌన్ చేసిన ఘనత చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానిది అని కొనియాడారు. విద్యుత్ సంస్కరణలకు నాంది పలికి తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యుత్ అందించే పక్రియకు శ్రీకారం చుట్టింది చంద్రబాబే అని తెలిపారు. ప్రతీ ఏటా 5 శాతం మేర పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి తగ్గట్టుగా ఉత్పత్తిపైనా దృష్టి సారిస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.అనైతిక విధానాలతో వ్యవస్థను అస్తవ్యస్తం చేసి ప్రజలపై జగన్ 18వేల కోట్ల భారం మోపారని విమర్శించారు. జగన్ పాపాలను ఈనాటికీ భరిస్తూనే చార్జీలు తగ్గించి ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. జగన్ పీపీఏ రద్దు చేయటం వల్ల ఉత్పత్తి అయిన విద్యుత్‌ను వాడుకోలేకపోయామని... అంతర్జాతీయ సమాజంలో తలదించుకోవటంతో రూ.9వేల కోట్లు పెనాల్టీ కట్టాల్సి వచ్చిందనని వెల్లడించారు. జగన్ దెబ్బకు పారిపోయిన పెట్టుబడిదారుల్లో తిరిగి నమ్మకం పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. రానున్న రోజుల్లో మరింతగా విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం సరైన ప్రణాళికలు లేకుండా షార్ట్ టర్మ్ పవర్ కొనుగోళ్లతో ప్రజలపై భారం మోపిందని వ్యాఖ్యానించారు. 17 శాతం ఉన్న షార్ట్ టర్మ్ పవర్ కొనుగోళ్లను కూటమి ప్రభుత్వం 6.8 శాతానికి తెచ్చిందన్నారు. స్వాపింగ్ విధానం ద్వారా పంజాబ్, హర్యానా రాష్ట్రాలతో విద్యుత్ ఇచ్చి పుచ్చుకునే దిశగా పని చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఏఐ, ఐటీ పరిజ్ఞానం ద్వారా వాతావరణ పరిస్థితులు అధ్యయనం చేస్తూ విద్యుత్ డిమాండ్ అంచనా వేయగలుగుతున్నామని మంత్రి తెలిపారు. బ్యాటరీ స్టోరేజీ విధానంతో పాటు, స్వాపింగ్ విధానం, పీఎస్పీ, రెన్యూవల్ ఎనర్జీ, వంటి వినూత్న విధానాలతో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ తక్కువ ఖర్చుకే ఇస్తామన్నారు. విద్యుత్ రంగంపై చంద్రబాబుకు ఉన్న అపార అనుభవంతో ప్రజలకు ఆదాయం సమకూరుస్తున్నారని అన్నారు.

## వైఎస్ షర్మిల వ్యాఖ్యలు దురదృష్టకరం

### హిందూమతాన్నికించపరిచేలా మాట్లాడడం దారుణం
### మండిపడ్డ దేవాదాయ శాఖ మంత్రి ఆనం విమర్శలు

నెల్లూరు,సెప్టెంబర్30(సాక్ష్యం): గడిచిన ఐదేళ్లలో దేవాదాయశాఖ ఎక్కడ ఉందో అర్థం కాలేదని.. భగవంతుడికి భద్రత లేకుండా పాలన సాగిందని దేవాదాయశాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శలు బాగోలేవని... మతాన్ని తప్పుపట్టే విధంగా ప్రకటన చేయడం దురదృష్టకరం, బాధాకరమన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇద్దరు బిడ్డలు హిందూమతాన్ని విమర్శించడం బాధాకరమన్నారు. హిందూ మతాన్ని కించపరిచేలా రాష్ట్రంలో జగన్ పాలన సాగిందని వ్యాఖ్యలు చేశారు. హిందూధర్మాన్ని సనాతన ఆచారాలు మరిచిపోయారన్నారు. ఆలయాలకు బదులుగా టాయిలెట్లు కట్టమంటూ కించపరిచే విధంగా మాట్లాడటానికి సిగ్గుగా లేదా అంటూ ఫ÷ర్ అయ్యారు. 1000 ఆలయాలు కట్టిస్తామని తాము చెబితే, షర్మిల టాయిలెట్లు కట్టమని మాట్లాడటం హిందువులని కించపరిచడమే అని అన్నారు. 'మీ భావం అర్థంకావడం లేదు. సుపరిపాలనలో అన్ని కులాలను గౌరవిస్తాం అని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. అంతర్వేదిలో రథం కాల్చివేశారని.. నాయుడుపేటలో ఆంజనేయస్వామి విగ్రహాన్ని దెబ్బతీశారని మండిపడ్డారు. అనేక దుర్మార్గాలు చేశారని... సనాతన ధర్మాన్ని మంట కలిపారని విమర్శించారు. ప్రస్తుతం అందరూ పవిత్రంగా ఆలయాలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. దేవాదాయ శాఖ పరిరక్షణ కోసం కంకణం కట్టుకుని పని చేస్తున్నామన్నారు. విజయవాడ దుర్గా ఆలయంలో దేదీప్యంగా పూజలు జరుగుతున్నాయని.. భక్తులకు వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. అందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. వేదాన్ని రక్షించుకోవాలని, నేర్చుకున్న వారికి వేతనం ఇస్తున్నామని తెలిపారు. పాలకవర్గం, అధికారులు.. ఆగమ పండితుల ఆదేశాల మేరకే పని చేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. పూజలు లేని ఆలయాలను దూపదీప నైవేద్యం పథకం కింద పరిరక్షిస్తున్నామని తెలిపారు. భగవన్ నామస్మరణ కోసం ఆలయాలు అభివృద్ధి చేస్తున్నామన్నారు. దేవాదాయశాఖను ప్రక్షాళన చేస్తున్నామని... 476 ఆలయాలకు పాలకవర్గం ఏర్పాటు చేశామని మంత్రి వెల్లడించారు. రూ.20 కోట్లు ఆదాయం ఉన్న ఆలయాలు ఎనిమిది ఉన్నాయని.. పాలకవర్గం నియామకానికి ఉత్తర్వులు ఇచ్చామన్నారు.

## పూర్వోదయ పథకం అమలు చేయండి

### ఆర్థికమంత్రి నిర్మలకు చంద్రబాబు వినతి

న్యూఢిల్లీ,సెప్టెంబర్30(సాక్ష్యం): పూర్వోదయ పథకం కింద రాష్ట్రానికి నిధులు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. దేశంలోని తూర్పు రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం పూర్వోదయ పథకానికి శ్రీకారం చుట్టిన కేంద్ర ప్రభుత్వం.. బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేసింది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. ఆయనతో పాటు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, అనకాపల్లి బీజేపీ ఎంపీ సీఎం రమేష్ ఉన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. పూర్వోదయ పథకం నిధులతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు సీఎం చంద్రబాబు వివరించారు. అలాగే, కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ఇవ్వాల్సిన నిధులపై చర్చించారు. దీంతో పాటు రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను మరింతగా తీర్చిదిద్దాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు.

# వచ్చే జనవరిలో క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రారంభం

**సాంకేతిక ఆధారిత రంగాల అభివృద్ధే ప్రధాన లక్ష్యం**

**సౌర, గాలి రెన్యువల్ ఎనర్జీకి అద్భుతమైన అవకాశం**

**ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు రండి**

**విశాఖ సదస్సులో ఆలచోనలు పంచుకుందాం**

**ఢిల్లీ సిఐఐ సదస్సులో సిఎం చంద్రబాబు పిలుపు**

**విజనరీ లీడర్ చంద్రబాబు అంటూ గోయల్ ప్రశంసలు**

న్యూఢిల్లీ,సెప్టెంబర్30(సాక్ష్యం): సాంకేతిక ఆధారిత రంగాల అభివృద్ధే ప్రధాన లక్ష్యం అని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతిలో 2026 జనవరిలో క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రారంభం కానుందని వెల్లడించారు. ఏపీ 15 శాతం ఆర్థికాభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో పని చేస్తుంది.. అలాగే, భారతదేశంలో సరైన సమయంలో, సరైన రీతిలో, సరైన నాయకత్వం అందిస్తున్న నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ.. అన్నారు. ఏపీలో సౌర, గాలి రెన్యువల్ ఎనర్జీకి అద్భుతమైన అవకాశం ఉందని చంద్రబాబు నాయుడు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బిజీ బిజీగా గడుపుతున్నారు. ఈ సందర్భంగా




సీఐఐ కార్యక్రమంలో మాట్లాడుతూ.. నవంబర్ 14, 15 రెండు రోజుల పాటు విశాఖపట్నంలో జరిగే భాగస్వామ్య సదస్సుకు పెద్ద సంఖ్యలో వాణిజ్య ప్రతినిధుల బృందం రావాలని ఆహ్వానించారు. కేవలం పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించడం లేదు.. సరికొత్త ఆలోచనలను పంచుకునేందుకు పెట్టుబడిదారి ప్రతినిధుల బృందాలు రావాలని పేర్కొన్నారు. ఇక, వ్యాపారం నాకు కొత్తేమీ కాదు.. విశాఖలో ఏడు సార్లు భాగస్వామ్య సదస్సులు నిర్వహించడమే నా నిబద్ధత ఏమిటో స్పష్టమౌతోంది.. ప్రతి సారి దావోస్ లో జరిగే సదస్సుల్లో పాల్గొంటున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.అయితే, ఈజీ ఆఫ్ బిజినెస్ విధానంలో ఏపీ అగ్రస్థానంలో కొనసాగుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్-2047 లక్ష్యంగా ఏపీ సమగ్రాభివృద్ధి సాధించాలన్నదే మా ధ్యేయం.. ఇక, ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన ఓడ రేవులు ఏపీలో అందుబాటులోకి ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఎంతో వేగంగా పారిశ్రామికీకరణ జరిగే అవకాశం దేశంలో ఉంది.. హైదరాబాద్ ఎంతో నివాసయోగ్యమైన నగరం.. అత్యంత అధిక తలసరి ఆదాయం ఉన్న నగరం హైదరాబాద్.. గతంలో హైదరాబాద్ ను అలా అభివృద్ధి చేసే అవకాశం నాకు లభించింది.. మరో నగరం అమరావతిని కూడా అభివృద్ధి చేసే అదృష్టం నాకు దొరికింది.. ఏపీలో పుష్కలంగా నదీ జలాల లభ్యత ఉందని సీఎం చంద్రబాబు తెలియజేశారు. ఢిల్లీలో జరుగుతున్న సీఐఐ సమ్మిట్ లో పాల్గొన్న కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. చంద్రబాబు నా పెద్దన్న.. సంస్కరణల ఆర్కిటెక్ట్ అని పేర్కొన్నారు. ఇక, ఐటీ రంగంలో చంద్రబాబు కృషి ప్రశంసనీయం.. ఈ రోజు దుర్గాష్టమి, చెడుపై మంచి విజయం సాధించిన రోజు అన్నారు. ఇక, విశాఖపట్నంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 7వ సారి భాగస్వామ్య సదస్సు నిర్వహించ బోతున్నారు. వైజాగ్ మంచి అందమైన నగరం.. పెట్టుబడులు పెట్టేందుకు అనువైన నగరం విశాఖపట్నం.. మనందరి మంచి భవిష్యత్తు కోసమే భాగస్వామ్యం అవసరం అని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేసిన జీఎస్టీ సంస్కరణలతో వినియోగదారులకు మంచి ప్రోత్సాహం కలిగిస్తుంది అని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి గోయల్ చెప్పుకొచ్చారు. వసుధైక కుటుంబం అనే స్ఫూర్తితో భారత్ నిర్ణయాలు తీసుకుంటోంది అని తెలిపారు. కేంద్రం తీసుకున్న అనేక నిర్ణయాలు దేశ ప్రజల అభివృద్ధికి దోహదపడుతాయని పేర్కొన్నారు. చంద్రబాబు లాంటి విజనరి లీడర్ ఉంటే ఏపీ అద్భుతంగా డెవలప్‌మెంట్ అవుతుందని వెల్లడించారు.

# సూపర్ సిక్స్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### చేసిన పనులు చెప్పుకుంటేనే తెలిసేది: పార్టీ నేతలతో బాబు టెలికాన్ఫరెన్స్

అమరావతి,సెప్టెంబర్30((సాక్ష్యం)): ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ నేతలకు ఏపీ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలకు ప్రాచుర్యం దక్కేలా చేయాలన్నారు. పథకాలను ఎవరికి వారు తమ సొంతం చేసుకుని ప్రజల్లోకి వెళ్లాలన్నారు. అప్పుడే చేసిన పనులు ప్రజలకు తెలుస్తాయని అన్నారు. మంగళవారం సీఎం వారితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. చేసిన పనులు చెబితేనే ప్రజల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం పెరుగుతుందన్నారు. ప్రజలతో మమేకమే కాదు.. మంచి పేరు తెచ్చుకోవాలి. పార్టీకి ప్రజాప్రతినిధులు, నేతలే ప్రతినిధులు. వ్యవహారశైలితో పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. గత ప్రభుత్వం ట్రూఅప్ పేరుతో విద్యుత్ ఛార్జీలను పెంచింది. కూటమి ప్రభుత్వం ట్రూడౌన్ పేరుతో తగ్గించింది. సోలార్, విండ్ సంప్రదాయేతర ఇంధన వనరుల ఉత్పత్తిపై దృష్టిపెట్టాం. సమర్థ పాలనకు.. అసమర్థ పాలనకు ఉన్న తేడాను ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా సూచించారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే లాభాలను ప్రజలకు తెలపాలి. ప్రజలు మనవైపు ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. కూటమిగా ఉన్నాం.. అద్భుత విజయాన్ని కట్టబెట్టారు. అంతకుమించిన స్థాయిలో మళ్లీ విజయం దక్కేలా కూటమి పార్టీలు బలపడాలని చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. వచ్చే ఎన్నికల్లో ఇంతకు మించి అన్నట్లుగా విజయం సాధించాలన్నారు. అందుకు కూటమి పార్టీలన్నీ తమ పరిధిలో బలపడాలన్నారు. ఎవరికి వారు కలుపుకుని పోవాలన్నారు. ప్రజల్లో విశ్వాసం కలిగించాలని కూడా సూచించారు. గత ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలను పెంచింది.. కూటమి ప్రభుత్వం ట్రూ డౌన్ పేరుతో విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తోందన్నారు సీఎం చంద్రబాబు. పీక్ లోడ్ లో కరెంట్ కొనుగోలు చేయకుండా.. స్వాపింగ్ విధానాన్ని అనుసరించాం.. దీంతో తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి వచ్చింది. సోలార్, విండ్ వంటి సాంప్రదాయేతర ఇంధన వనరుల ఉత్పత్తిపై ఫోకస్ పెట్టాం. సమర్థ పాలనకు.. అసమర్థ పాలనకు ఉన్న తేడాలను ప్రజలకు వివరించాలి.. జనాభాలో 13 శాతం మందికి పెన్షన్ల ద్వారా ఆర్థిక సాయం చేస్తున్నాం.. అతి పెద్దదైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కూడా పెన్షన్ల నిమిత్తం కేవలం రూ.5,,500 కోట్లు మాత్రమే ఇస్తున్నారని చంద్రబాబు తెలిపారు.. ఏపీలోని కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ.33 వేల కోట్లకు పైగా నిధుల్ని పెన్షన్ల రూపంలో పంపిణీ చేస్తోంది. ఆటోడ్రైవర్ల సేవలో పథకం కింద ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ. 15 వేలు ఇస్తున్నాం.. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.. ఇక, జీఎస్టీ సంస్కరణలతో కలిగే లాభాలను ప్రజలకు వివరించాలని సూచించారు సీఎం చంద్రబాబు.. సూపర్ సిక్స్-సూపర్ హిట్ దీన్ని ప్రజలకు చెప్పాలి? ఓనర్ షిప్ తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం చేసే మంచి పనులు ప్రజలకు తెలిస్తే? ప్రజలు మనవైపే నిలుస్తారు. ప్రజలు మనవైపు ఉంటే? రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. కూటమిగా ఉన్నాం.. అద్భుతమైన విజయాన్ని కట్టబెట్టారు. అంతకు మించిన స్థాయిలో మళ్లీ విజయం దక్కేలా కూటమి పార్టీలు బలపడాలి అంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు.



## వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

### సూర్యప్రభ,చంద్రప్రభ వాహనాలపై స్వామివారు
### డ్రైఫ్రూట్స్‌తో స్నపన తిరుమంజనం

తిరుమల,సెప్టెంబర్30(సాక్ష్యం): తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు తుదిదశకు చేరుకున్నాయి. ఉదయం సూర్యప్రభ వాహనంపై దర్శనమిచ్చిన శ్రీమలయప్పస్వామి రాత్రి చందప్రభ వాహనంపై నవనీత కృష్ణుడి అలంకారంలో భక్తులను కటాక్షించారు. చంద్రుడు శివునికి శిరోభూషణమైతే ఇక్కడ శ్రీహరికి వాహనంగా ఉండటం విశేషం. చందప్రభ వాహనంపై స్వామిని చూడగానే భక్తుల మనసు ఉప్పొంగుతుంది. వాహన సేవకు ముందు కళాబృందాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్‌సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు వాహన సేవలో పాల్గొన్నారు. బుధవారం ఉదయం 7గంటలకు రథోత్సవం, రాత్రి 8గంటలకు అశ్వవాహన సేవ అశ్వవాహన సేవతో స్వామి వారికి వాహన సేవలు ముగియనున్నాయి. గురువారం పుష్కరిణిలో చక్రత్తాళ్వారుకు స్నపన తిరుమంజనం, రాత్రికి ధ్వజావహరోహణంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తమవుతాయి. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీవారి ఆలయంలో పవిత్రాలు, డ్రై ఫ్రూట్లు, రోజామాలల అలంకారంతో స్నపన తిరుమంజనం శోభాయమానంగా జరిగింది. ఆలయంలోని రంగనాయకుల మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రకాల ఫలాలు, పుష్పాలతో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించారు. నీలి పవిత్రాలు, లవంగాలు, వట్టివేరు, తులసి, డ్రైఫ్రూట్లు, రోజామాలలతో శ్రీదేవి, భూదేవి సమేత



శ్రీమలయప్పస్వామివారి ఉత్సవమూర్తులను అలంకరించారు. వివిధ రంగుల పుష్పాలు, ఫలాలు, సాంబ్రాణి, ధూపదీప నైవేద్యాల నడుమ రంగనాయకుల మండపం నూతనత్వాన్ని సంతరించుకుంది.ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు కొబ్బరినీళ్లు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. వేదపండితులు చతుర్వేదపారాయణం ఆలపించారు. బ్రహ్మోత్సవాల సమయంలో వాహనసేవల్లో తిరువీధుల్లో ఊరేగి అలసిపోయే స్వామివారు స్నపన తిరుమంజనంతో సేదతీరుతారని ఆలయ అర్చకులు తెలిపారు.

## ఢిల్లీలో బిజీబిజీగా సిఎం చంద్రబాబు

### హోంమంత్రి అమిత్ షాతో భేటీ
### పలు ప్రాజెక్టులపై ఇరు నేతల చర్చలు

న్యూఢిల్లీ,సెప్టెంబర్30(సాక్ష్యం): కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. సమావేశంలో అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు, పోలవరం ప్రాజెక్ట్‌పై చర్చించినట్లు సమాచారం. ఏపీలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అమిత్ షాకు చంద్రబాబు వివరించారు. సమారు 40 నిమిషాలపాటు సమావేశం కొనసాగింది. రాష్ట్రానికి ఆర్థిక సాయం సహా పలు అంశాలపై ఆయనతో



చర్చించారు. ఏపీకి అండగా నిలుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో ధ్వంసమైన ఆర్థికవ్యవస్థను కేంద్రం అండతో పునరుద్ధరిస్తున్నామని అమిత్‌షాకు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం తరఫున మరింత సహకారం అందించాలని చంద్రబాబు కోరారు. సీఎంతో పాటు భేటీకి కేంద్ర మంత్రుల రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని హాజరయ్యారు. అంతకుముందు జలవనరుల శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌తో భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులపై చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో సీఐఐతో కలిసి నిర్వహించనున్న సీఐఐ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను వీరు ఆహ్వానం పలుకుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. పూర్వోదయ పథకం కింద ఏపీకి ఆర్థికసాయం కోరారు. పూర్వోదయ నిధులతో ఏపీలోని పలు ప్రాంతాల అభివృద్ధి కోసం.. ప్రణాళికలు రూపొందించినట్లు నిర్మలా సీతారామన్‌కు చంద్రబాబు తెలిపారు. అనంతరం సీఐఐ ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో జరిగిన సీఐఐ సదస్సులో చంద్రబాబు పాల్గొని మాట్లాడారు. లాజిస్టిక్స్, డీప్ టెక్నాలజీ, ప్రాడెక్టు పర్ఫెక్షన్ లాంటి కీలకమైన లక్ష్యాలను పెట్టుకున్నామని వివరించారు. సమీకృత అభివృద్ధి అనేది ఇప్పుడు ఓ నినాదం.. పీ-4 ద్వారా సమీకృత అభివృద్ధి సాధ్యం అవుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు.

# సంతృప్తికి మార్గం

''ఎవరైతే మనఃప్రసన్నతను పొందుతారో... తక్షణం వారి దుఃఖాలన్నీ నశిస్తాయి. ప్రసన్నచిత్తుడైన యోగి బుద్ధి ఇతర విషయాలన్నిటి నుంచి వైదొలగి, పరమాత్మ పట్ల మాత్రమే పూర్తిగా స్థిరపడుతుంది'' అని శ్రీకృష్ణుడు చెబుతున్నాడు. మన కోరికలన్నీ తీరిన తరువాత... మనం సంతుష్టి చెంది, సుఖాన్ని పొందుతామనీ, దుఃఖాన్ని దూరం చేసుకుంటామనీ భావిస్తూ ఉంటాం. కానీ మొదట సంతుష్టి చెందాలనీ, ఆ తరువాత మిగిలినవన్నీ వాటంతట అవే అనుసరిస్తాయనీ శ్రీకృష్ణుడు బోధిస్తున్నాడు.ఉదాహరణకు మనకు జ్వరం, శరీర అవయవాల్లో నొప్పులు తదితర లక్షణాలు ఉంటే... మనం ఆరోగ్యంగా లేమని నిర్ధారించుకుంటాం. ఈ లక్షణాల మూలాలకు చికిత్స చేయకుండా వాటిని అణచివెయ్యడం వల్ల ఆరోగ్యం కుదుటపడదు. పోషకాహారం, మంచి నిద్ర, వ్యాయామం లాంటివి మనకు మంచి ఆరోగ్యాన్ని అందిస్తాయి. అదే విధంగా అసంతృప్తికి కారణమైన భయం, క్రోధం, ద్వేషం లాంటివి మనలో సంతృప్తి లేకపోవడాన్ని సూచిస్తాయి. వాటిని కృత్రిమంగా అణచివేయడం వల్ల మనకు సంతృప్తి లభించదు. క్రోధాన్ని, ద్వేషాన్ని అణచివేసి, సమాజంలో ఆమోదయోగ్యమైన ప్రవర్తనను ప్రదర్శించడానికి అనేక శీఘ్ర పరిష్కారాలు ఉన్నాయి. ప్రస్తుతకాలంలో కూడా అవి ఆచరణలో ఉన్నాయి. కానీ ఈ లక్షణాల్ని అణచివేస్తే...

కొంతసేపటి తరువాత మరింత శక్తితో తిరిగి వస్తాయి. ఉదాహరణకు మన బాస్ మీద అణచిపెట్టుకున్న కోపం తరచుగా కింది ఉద్యోగులు లేదా కుటుంబ సభ్యుల మీద వ్యక్తమవుతుంది. ఈ ప్రపంచం తాలూకు ద్వంద్వ స్వభావం గురించి తెలుసుకోవడం, కర్మ ఫలం ఆశించకుండా కర్మను ఆచరించాలనే అవగాహన, త్రిగుణాలే మన కర్మలకు, ఆలోచనలకు భావాలకు అసలైన కర్తలనీ, మనం కేవలం సాక్షులం మాత్రమేననీ గుర్తించడం... ఇదీ సంతృప్తికి మార్గం.మన నిజ స్వరూపమైన అంతరాత్మ ఎల్లప్పుడూ సంతుష్టిగా ఉంటుంది. తాడు, పాము ఉదాహరణలో... తాడులో పాముని చూసినట్టు మనలో వ్యక్తమయ్యే దానితో మనల్ని జత చేసుకొని, అసంతృప్తికి లోనవుతాం. ఈ దుఃఖం నుంచి విముక్తి పొందాడానికి శ్రీకృష్ణుడు మనల్ని 'ఆత్మవాన్', 'ఆత్మారామన్'... అంటే ఆత్మతో తాదాత్మ్యం చెందాలని సూచిస్తున్నాడు. ఇది దుఃఖాల అణచివేత కాదు. వాటిని సాక్షిగా చూస్తూ ఉండే సామర్థ్యాన్ని సంపాదించుకోవడం.






# కుండలినీ శక్తి నిజంగానే ఉందా?

జిడ్డు కృష్ణమూర్తి ఉపన్యాసాల్లో, సంభాషణలలో 'చైతన్యం' అతి ముఖ్యమైన అంశం. 'యోగః చిత్త వృత్తి నిరోధః' అని పతంజలి మహర్షి అష్టాంగ యోగాన్ని నిర్వచించాడు. చైతన్యంలో పుట్టి, నిరంతరం చలనంలో ఉండే వృత్తుల్ని నిరోధించడాన్ని, అంటే... వాటిని అరికట్టే లేదా నిర్మూలించే సాధనను 'యోగం'జిడ్డు కృష్ణమూర్తి ఉపన్యాసాల్లో, సంభాషణలలో 'చైతన్యం' అతి ముఖ్యమైన అంశం. 'యోగః చిత్త వృత్తి నిరోధః' అని పతంజలి మహర్షి అష్టాంగ యోగాన్ని నిర్వచించాడు. చైతన్యంలో పుట్టి, నిరంతరం చలనంలో ఉండే వృత్తుల్ని నిరోధించడాన్ని, అంటే...

వాటిని అరికట్టే లేదా నిర్మూలించే సాధనను 'యోగం' అంటారని అర్థం. అయితే 'చిత్తం అంటే ఏమిటి?' అనే ప్రశ్నకు పతంజలి యోగసూత్రాల్లో మనకు జవాబు దొరకదు. 'నేను ఎవరిని?', 'ఈ ప్రపంచం ఏమిటి?' అనే రెండు మౌలికమైన ప్రశ్నలు అర్థం కావాలంటే... చైతన్యం అంటే ఏమిటో అర్థం చేసుకోవాలి. కాబట్టి చిత్తం లేదా చైతన్యం ప్రాక్పశ్చిమ తత్త్వశాస్త్రాలలో అతి ముఖ్యమైన విషయం. మన అనుభవాలన్నిటికీ ఇదే రంగస్థలం. పాయసంలో రుచిని, గులాబీలో పరిమళాన్ని, వేణునాదంలో మాధుర్యాన్ని, ఉదయిస్తున్న సూర్యుడిలో రంగులను జ్ఞానేంద్రియాలు గ్రహిస్తున్నప్పటికీ... అవి అనుభవం అయ్యేది చైతన్యంలోనే. మన సంకల్పాలకు, ఆలోచనలకు, రాగద్వేషాలకు, సుఖదుఖాలకు, వినయం, మదం లాంటి గుణాలకు చైతన్యమే వేదిక. దీని పర్యాయ పదాలైన 'మనసు, బుద్ధి, చిత్తం, హృదయం' లాంటివి మన మాటల్లో తరచు దొర్లుతూ ఉంటాయి.

### అది కేవలం ఒక మిష

ఆధ్యాత్మిక సాధన అంతా చైతన్యపరమైనదే. మనిషి చైతన్యంలో కుండలినీ అనే అనంతమైన శక్తి ఒకటి ఉంటుంది, దాన్ని సాధన ద్వారా మేల్కొల్పవచ్చునని మన సంప్రదాయం చెబుతోంది. ''కుండలినీ శక్తి నిజంగానే ఉంటుందా?...'' కృష్ణమూర్తితో జరిపిన సంభాషణల్లో పుపుల్ జయకర్ లాటి మేధావులు ఈ ప్రశ్న వేశారు. ''అవును, చైతన్యంలో అనంతమైన, నిత్యనూతనమైన, అక్షయమైన శక్తి ఒకటి ఉంటుంది'' అనేది కృష్ణమూర్తి జవాబు. ''అయితే మనకు అనంతమైన ఈ చైతన్యంలో ఒక చిన్న భాగం మాత్రమే అందుబాటులో ఉంటుంది. 'నేను' అనే అహంభావం, అది సృష్టించిన 'నేను-నువ్వు' అనే విభజన (అంటే ద్వైతం), ఆ 'నేను' చుట్టూ పేరుకున్న కుహనా మనుగడ... ఇవన్నీ చైతన్యాన్ని ఆవరిస్తాయి. అందువల్ల మనకు మన చైతన్యం సంపూర్ణంగా అందుబాటులో ఉండదు. చైతన్యాన్ని శుభ్రపరిస్తే ఈ శక్తి మేలుకొనే అవకాశం ఉంటుంది. సంప్రదాయం చెప్పే సాధన అందుకు పనికిరాదు'' అంటారు కృష్ణమూర్తి. అబద్ధాలు, అవినీతి, అసూయ లాంటి వాటితో నిండిన జీవితాన్ని గడుపుతూ కుండలినీ శక్తిని మేల్కొల్పాలనే ఉద్దేశం హాస్యాస్పదం, కేవలం ఆధ్యాత్మిక వ్యాపారానికి ఒక మిష. చైతన్యాన్ని సంపూర్ణంగా శుభ్రపరచడం ఒక్కటే ఈ శక్తిని మేలుకొలుపగలిగే మార్గం. అంటే దానిలో ఎలాటి ఆలోచనలకు, జ్ఞాపకాలకు... అంటే గతంతో ముడిపడిన అనుభవాలకు, సంకల్పాలకు, మంత్రాలకు, ఉపదేశాలకు, జపాలకు (ఇవన్నీ ఆలోచనల ప్రతిరూపాలే)... చివరకు 'కుండలినీ శక్తిని మేలుకొలపాలి' అనే ఆలోచనకు కూడా తావు లేకుండా చూడాలి.



### నిరంతర ప్రక్రియ

చైతన్యాన్ని శుభ్రపరిచే ఈ ప్రక్రియను 'ధ్యానం' (మెడిటేషన్) అంటారు కృష్ణమూర్తి. ఈ ధ్యానం పక్షమో, మాసమో, ఆరునెలలో చేసే పునశ్చరణ కాదు. ఇది 24 గంటలూ నిర్విరామంగా, అత్యంతమైన అప్రమత్తతతో జరిగే మానసిక ప్రక్రియ. చైతన్యాన్ని సంపూర్ణంగా శుభ్రపరచడం వరకే మన ప్రయత్నం పరిమితమై ఉంటుంది. కుండలినీ శక్తి తాలూకు జాగృతి మన చేతిలో ఉండదు. ఇంటిని శుభ్రం చేసి కిటికీలు, తలుపులు తెరిస్తే గాలి లోపలికి వచ్చే అవకాశం ఉంటుంది. గాలిని మనం నిర్బంధించలేం. కుండలినీ శక్తి కూడా అంతే.

# వ్యాసుల తరువాత దాసులే...

**మహా భక్తుడుగా, సంకీర్తనా చార్యుడిగా అద్వితీయమైన స్థానాన్ని పొందిన మహనీయుడు శ్రీ పురందరదాసు. వేదాలు, పురాణాలు, ఉపనిషత్తుల సారాంశాన్ని సాధారణ ప్రజలకు అర్థం అయ్యేలా ... సరళమైన కన్నడ భాషలో ఆయన అందించాడు. పురందరదాసు రచన... మహా భక్తుడుగా, సంకీర్తనా చార్యుడిగా అద్వితీయమైన స్థానాన్ని పొందిన మహనీయుడు శ్రీ పురందరదాసు. వేదాలు, పురాణాలు, ఉపనిషత్తుల సారాంశాన్ని సాధారణ ప్రజలకు అర్థం అయ్యేలా ... సరళమైన కన్నడ భాషలో ఆయన అందించాడు. పురందరదాసు రచన... అద్భుతమైన సంగీతం, సరళమైన సాహిత్యం, ఆధ్యాత్మిక జ్ఞానాల అపూర్వ సంగమం. భౌతికమైన సంపదలకన్నా భక్తి తత్పరత, జ్ఞానం గొప్పవని బోధించిన ఆయన జననం... దైవ సంకల్పం.**

భగవంతుడి ఆజ్ఞ మేరకు... నారదుడు తాను రచించిన భక్తి సూత్రాలను ఆచరణలోకి తేవడానికి.... శ్రీనివాసనాయకుడుగా ఈ భూమి మీద అవతరించాడు. ధన సంపాదనే ధ్యేయంగా, లోభిత్వంతో... నవకోటి నారాయణుడిగా కోట్లకు పడగలెత్తిన శ్రీనివాస నాయకుడు.... ఒక చిన్న ఘటనతో భక్తి, జ్ఞాన, వైరాగ్యాలే అసలైన సిరిసంపదలని సమాజానికి తెలియజేసే పురందరదాసుగా మారాడు. జగన్నాటక సూత్రధారి అయిన శ్రీహరి... స్వయంగా బ్రాహ్మణ రూపంలో వచ్చినా, ఆయనను సామాన్య యాచకుడిగా భావించి, ఆరు నెలలపాటు వాకిలిలో నిలబెట్టాడు శ్రీనివాసనాయకుడు. ఆ తరువాత తన తప్పును తెలుసుకొని, విరక్త శిఖామణిగా మారాడు. శ్రీవ్యాసరాయల నుంచి సకల శాస్త్రార్థ ఉపదేశాలను పొందాడు, భక్తితో పాడి శ్రీకృష్ణునితో నాట్యం చేయించాడు.

### ఎవరి భాగ్యం గొప్పది?

కర్ణాటక శాస్త్రీయ సంగీత పితామహుడు అనిపించుకున్న పురందరదాసుకు, విజయనగర సామ్రాజ్యానికి ఎనలేని అనుబంధం. ఆయన కాలంలో శ్రీకృష్ణదేవరాయలు విజయనగర చక్రవర్తిగా పాలన సాగించేవాడు. తన రాజ్యంలో పేరుమోసిన వ్యాపారి ఒకరు... రాత్రికి రాత్రి సర్వస్వాన్ని దానం చేసి, హరిదాసుగా మారాడనీ, ఎన్నో దివ్యమైన తత్త్వాలు ఉపదేశిస్తున్నాడని, మహిమాన్వితుడని రాయలు విన్నాడు. ఆయనను స్వయంగా చూడాలని వ్యాసరాయల మఠానికి వచ్చాడు. వ్యాసరాయలు... పురందర, కనకదాసులతో భజనలో ఉన్నారు. రాయలు దేవాలయ మండపంలో కూర్చున్నాడు. పూజలో, భజనలో లీనమై, భావసమాధిలో మునిగిపోయిన వారు అతని రాకను గమనించలేదు. ఆ తాదాత్మ్యత నుంచి బయటకు వచ్చిన తరువాత... రాయలను కుశల ప్రశ్నలు వేశారు. తన సుకృతం వల్ల యతులను, హరిదాసులను చూసే భాగ్యం కలిగిందని, పురందరదాసు వృత్తాంతం విని వచ్చానని రాయలు తెలిపాడు. తరువాత పురందరదాసును తనతోపాటు ఏకాంతానికి తీసుకువెళ్ళి, ఆయన అనుభవాలన్నీ విన్న రాయలు భక్తితో, ఆనందంతో పరవశుడయ్యాడు. అప్పుడు పురందరదాసు వైరాగ్యాన్ని వినోదంతో మిశ్రమం చేసి... 'నిమ్మ భాగ్య దొడ్డదో, నమ్మ భాగ్య దొడ్డదో?' (మీ భాగ్యం గొప్పదా? మా భాగ్యం గొప్పదా?) అంటూ భగవన్నామ సంకీర్తన చేశాడు.





''రాజ్య సంపదకు చోరులు, శత్రువుల భయం ఉంటుందేమో కానీ... మా రామ నామ సంపదకు ఎలాంటి భయం లేదు. ధాన్యం, బెల్లం, నెయ్యి లాంటి సరుకులు చెడిపోతాయేమోననే చింత ఉండవచ్చు, 'హరినామామృతం' అనే సరుకు విషయంలో ఏ చింతా ఉండదు. మీ భాగ్యం లక్ష్మీదేవి అయితే... మా భాగ్యం నారాయణుడు. మన అందరి బాగ్యం పురందర విఠలుడు'' అని పాడాడు. రాయలు పరమానందం చెంది... పురందరదాసును సత్కరించాడు. రాయలు ఇచ్చిన ఆభరణాలను, వస్త్రాలను, కానుకలను పేదలకు పురందరదాసు దానం ఇచ్చాడు. ఇది తెలుసుకున్న శ్రీకృష్ణదేవదాయలు బాధ పడగా... ''కృష్ణరాయా! వాటిని నేను అలంకరించుకుంటే హరికి ప్రీతిపాత్రం కాదు. అందుకే వాటిని ఆ హరికే సమర్పించాను'' అని వివరించాడు. దీనితో రాయలుకు పురందరదాసు మీద గౌరవం మరింత పెరిగింది.

### అంతటా నెలకొన్న దేవుడొక్కడే...

'మానవ జన్మ దొడ్డదో' అనే కృతిలో మానవజన్మ విశిష్టతను అందరూ తెలుసుకోవాలనీ, దాన్ని వృథా చేసుకోవద్దనీ పురందరదాసు హెచ్చరిస్తారు. ఆయన కీర్తనలలో వైవిధ్యం ఊహాతీతం. భక్తి, విరక్తి, లాలిపాటలు, దేవతా/ క్షేత్ర వర్ణన, వ్యాపారం, సామాజిక బాధ్యత, విమర్శ... ఇలా అన్ని అంశాల గురించీ ఆయన కీర్తనలు ఉంటాయి. ఒకసారి కొంతమంది ముస్లిం యువకులు ఆయనను ఉరుసుకు ఆహ్వానించి దేవునిమీద పాట పాడమని కోరినప్పుడు... అంతటా నెలకొని ఉన్న దేవుడు ఒకడే అంటూ 'క్లాహుస్సేన్ బాహుస్సేన్ ' అనే కీర్తనలో దశావతార స్తుతి చేసి, అక్కడ ఉన్న ముస్లింల మనసును గెలిచారు. పరమత సహనం ఆవశ్యకతను తెలియజేశారు. పురందరదాసు రచించిన కృతుల గొప్పదనం ఎంతటిదంటే 'వ్యాసుల (వ్యాసభగవానులు) తరువాత దాసులే' అని ఆయన ప్రసిద్ధి చెందారు. వ్యాసరాయలవారు... శ్రీమధ్వాచార్యుల సర్వమూల గ్రంథాలతోపాటు... పురందరదాసు కృతులను వ్యాసపీఠం మీద ఉంచి... రెండిటికీ సమానమైన గౌరవం ఇచ్చేవారు.ఆయన సాహిత్య ఔన్నత్యానికి ఇది నిదర్శనం.

### కర్ణాటక సంగీతానికి పునాది

సాక్షాత్తూ నారదుడే పురందరదాసు అయినందున ఆయన సంగీత స్థాయి అనుపమానంగా ఉంటుంది. ఆ కాలంలో కర్ణాటక శాస్త్రీయ సంగీతంలో శిక్షణ పొందే విద్యార్థులకు వ్యవస్థీకృతమైన పద్ధతి ఉండేది కాదు. పదిహేనవ మేళకర్త రాగమైన మాయామాళవగౌళ రాగాన్ని... ఆదిరాగంగా చేసుకొని, సంగీత శిక్షణ కోసం దాన్ని సిద్ధపరిచారు. విద్యార్థులకు అనుకూలంగా ఉండేలా... మలహరి రాగంలో పిళ్ళారి గీతాలు రచించారు. ఈ విధంగా కర్ణాటక సంగీతానికి భద్రమైన పునాది వేసి, దాని మీద సుస్థిరమైన కట్టడాన్ని పురందరదాసు నిర్మించారు. ప్రతి సంవత్సరం పుష్య మాస అమావాస్యనాడు వచ్చే వారి పుణ్యతిథిని సద్భక్తులందరూ అత్యంత వైభవంగా జరుపుకొని పునీతులవుతారు. దాసశ్రేష్ఠుడైన పురందరదాసు నామస్మరణతో అభీష్టాలు నెరవేరుతాయనేది భక్తుల విశ్వాసం.

### రాయపోల్ మండల కేంద్రంలో

## కొనసాగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాలు

– మంగళవారం దుర్గాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

– గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ

– బతుకమ్మ దసరా సంబరాలకు పల్లెల్లో సందడి





**రాయపోల్ సెప్టెంబర్ 30, (సాక్ష్యం న్యూస్)** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు రాయపోల్ మండల వ్యాప్తంగా ఘనంగా కొనసాగుతున్నాయి. దేవి మాల ధరించిన స్వాములు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి అమ్మవారి సన్నిధిలో ఆధ్యాత్మిక చింతనలో పూజలు చేస్తున్నారు. ప్రతిరోజు సాయంత్రం వేళలో దంపతులకు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వేధ బ్రాహ్మణ పండితుల మంత్రోచనల మధ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. కాగా రాయపోల్ మండల కేంద్రంలో ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రతిష్టించిన దుర్గామాత మంగళవారం దుర్గాదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అటు బతుకమ్మ. ఇటు దసరా ఉత్సవాలు రావడంతో గ్రామాల్లో వారి వారి బంధువులు రావడంతో పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొంది. వివిధ గ్రామాల్లో పండుగ సంబురాలు కనిపిస్తున్నాయి. వివిధ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు గ్రామాల్లోకి రావడంతో పల్లెలన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. కాగా మండల వ్యాప్తంగాదసరా దేవినవరాత్రి ఉత్సవాలతో పాటు బతుకమ్మ దసరాఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి.

## ఆర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవం



**చిన్నకోడూరు సెప్టెంబర్ 30, (సాక్ష్యం న్యూస్)** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో చంద్లాపూర్ గ్రామంలో మంగళవారం విజయదశమి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సహ కార్యావహ తిప్పరపోయిన తిరుపతి మాట్లాడుతూ పరమ పూజనీయ డాక్టర్ కేశవరామ్ బలిరామ్ హెడ్గేవార్ స్థాపించిన ఆర్ఎస్ఎస్ విజయదశమి నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతుండడం సంతోషంగా ఉందన్నారు. వ్యక్తిత్వ నిర్మాణంలో, సమాజ సేవలో, ధర్మ రక్షణ, దేశ సేవకు ఆర్ఎస్ఎస్ ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. పంచ పరివర్తన కార్యక్రమాలను స్వయం సేవకులు ప్రజలకు చేరువ చేయాలని సూచించారు. కార్యక్రమంలో స్వయం సేవకులు బోడ రాజశేఖర్, దీపక్, శ్రీకాంత్, రమేష్, కిషోర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ యువమోర్చా రాష్ట్రాధ్యక్షుని ప్రత్యేక పూజలు



**కొండపాక సెప్టెంబర్ 30, (సాక్ష్యం న్యూస్)** కుక్కునూరు పల్లి మండల పరిధిలోని చిన్నకిష్టాపూర్ గ్రామంలో దుర్గమాత మండపం వద్ద అమ్మవారి దర్శనం చేస్కొని ప్రత్యేక పూజలు చేసిన బీజేపీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షు డు గణేష్ , రాష్ట్ర నాయకులు చిత్తరంజన్ రెడ్డి.ఈ సందర్భంగా దుర్గమాత ఉత్సవ కమిటీ సభ్యులు, బీజేపీ మండల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి , జిల్లా పరిషత్ సభ్యులు గౌరారం కృష్ణ , సీనియర్ నాయకులు పోచమైన స్వామి, సదానంద్ గౌడ్, రమేష్, శ్రవణ్, నర్సింలు, గ్రామ పెద్దలు యాదగిరి, పరుశరాం, సత్తయ్య, ఆనంద్, సాయి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంఐఎం పోటీకి సర్వసిద్ధం

◆ షేక్ రబ్బాని ఎంఐఎం పార్టీ ఝరాసంగం మండల అధ్యక్షులు



**జహీరాబాద్, సెప్టెంబర్ 30, (సాక్ష్యం న్యూస్)** జహీరాబాద్ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ పోటీ చేస్తుందని పార్టీ ఝరాసంగం మండల అధ్యక్షులు షేక్ రబ్బాని అన్నారు. ఝరాసంగం మండల పరిధిలోని పలు గ్రామలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఒకటి, రెండు హామీలను అమలు చేసిన అవి కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆయన అన్నారు. స్థానిక సమస్యలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగానే ఉన్నామని దేశ లౌకిక విధానం, కి బిజెపి రూపంలో ప్రమాదం పొంచి ఉందని ఆయన అన్నారు. రాష్ట్రంలో రైతులకు సరిపడ యూరియాను అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎందుకంటే ముస్లిం లను దళితులను క్రిస్టియన్లను వెనుకబడిన కులాలను అణచివేయాలని దొరల పరిపాలన తరిమి కొట్టాలని మనఅభ్యర్థులను గెలిపించు కొని అంబేద్కర్ రాసిన రాజ్యాంగ పోరాటం వల్ల చేసి మన హక్కులను తీసుకోవాలన్నారు చెప్పులు మోసే చేతులు కట్టుకునే దినాలు పోయాయన్నారు. ఏఐఎంఐఎం పార్టీ తరపున ఝరాసంగం మండల తరపు నుండి జెడ్పిటిసి అభ్యర్థి కచ్చితంగా పోటీకి ఖాయ మని అభ్యర్థి సిద్ధంగా ఉ న్నారన్నారు. మండలం లోని వార్డ్ మెంబర్ తో సహా ఎంపీటీసీలు రిజర్వేషన్లు పలుకు బడిన నాయకులు తారు మారు చేశారన్నారు. ఎందు కంటే అభ్యర్థు లను ఎదిరించే శక్తి లేక ఈ పని చేశారన్నారు. ఎంఐఎం నుండి మండలంలో నిలబడే వ్యక్తిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మండలం నుంచి ముగ్గురు అభ్యర్థులు సిద్ధంగా ఉన్నారని వారిలో ఒక అభ్యర్థిని జడ్పిటిసి డిసైడ్ చేసి పోటికి సిద్ధ మవుతామని అన్నారు. మండలంలో ఒక జడ్పిటిసి నాలుగు ఎంపీటీసీలకు పోటికి సిద్ధ మన్నారు. మండలంలోని రిజర్వేషన్లను తారు మారు చేసి ముస్లింలను ప్రధాన్యం లేకుండా చేశారని ఆరోపించారు. ఎందుకంటే మనకు అన్యాయం చేసిన నాయకులు గుర్తించి ఎంపీటీసీ జడ్పిటిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి మరోసారి చెయ్యకుండా ముస్లింలు క్రిస్టియన్స్ దళితులు అందరూ కలిసి గుణ పాఠం చెప్పాలన్నారు. ఈ యొక్క స్థానిక సంస్థ ఎన్నికల్లో "జై భీమ్" " జై మీమ్" నినాదంతో సర్వసిద్ధం అని అన్నారు.

## ఓసిల హక్కులు కించపరిచిన రిజర్వేషన్లు

– స్థానిక సంస్థల రిజర్వేషన్లలో ఓసీలకు అన్యాయం

– రెడ్డి సంఘాల మండల కన్వీనర్ జోర్రీగల మల్లారెడ్డి ఆవేదన



**కొమురవెల్లి, సెప్టెంబర్ 30, (సాక్ష్యం న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్థానిక సంస్థల రిజర్వేషన్ల ప్రక్రియలో ఓసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని మండల రెడ్డి సంఘాల కన్వీనర్ జోర్రీగల మల్లారెడ్డి మండిపడ్డారు. మంగళవారం మండలంలోని అయినాపూర్ గ్రామంలో రెడ్డి సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ%-%"మండలంలో ఓసీలు అధికంగా ఉన్న గ్రామపంచాయతీలను బీసీలకు కేటాయించి, బీసీలు అధికంగా ఉన్న గ్రామాలను ఓసీలకు రిజర్వ్ చేయడం పూర్తిగా అన్యాయమైంది. రిజర్వేషన్ల ప్రక్రియలో అధికారులు న్యాయం చేయకుండా తప్పిదాలు జరిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొనడంతో ఓసీలకు నష్టం తప్పదు" అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి రిజర్వేషన్ల ప్రక్రియలో సవరణలు చేయాలని, లేకపోతే ఓసీలకు పెద్ద అన్యాయం జరుగుతుందని హెచ్చరించారు. ప్రస్తుత రిజర్వేషన్లతో ఎన్నికలు జరిగితే ఓసీల హక్కులు కోల్పోతారని, న్యాయం జరగదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో దండ్యాల దుర్గారెడ్డి, ఊడెం పులిందర్ రెడ్డి, దండ్యాల వెంకటరెడ్డి, వల్లపు వెంకట్ రెడ్డి, ఆలేటి బాల్ రెడ్డి, సంపత్ రెడ్డి, దండ్యాల లక్ష్మారెడ్డి, చల్ల బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దసరాకు పటిష్ట బందోబస్తు

– ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఏసిపి



**సిద్దిపేట అర్బన్ సెప్టెంబర్ 30, (సాక్ష్యం న్యూస్)** దసరా పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి అన్నారు. దసరా ఉత్సవాలకు సంబంధించి సిద్దిపేట అర్బన్ మండలం రంగదాంపల్లి చౌరస్తాలో హనుమాన్ టెంపుల్ ఆవరణలో జరుగుతున్న ఏర్పాట్లను సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, దేవాలయం కమిటీ సభ్యులతో కలిసి మంగళవారం ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా సిద్దిపేట ఏసిపి మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రంగదాంపల్లి చౌరస్తా హనుమాన్ టెంపుల్, నర్సాపూర్ గ్రామ శివారు హనుమాన్ టెంపుల్, సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తా హనుమాన్ టెంపుల్ వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.దేవాలయాలకు లకు వచ్చే ప్రజలు రాజీవ్ రహదారి మెయిన్ రోడ్ దాటవలసి ఉ న్నందున అన్ని జాగ్రత్తలు చర్యలు తీసుకొని రోడ్డు దాటాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా రోడ్డుపై స్టాపర్స్ ఏర్పాటు చేయాలని త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ కు సూచించారు.దర్శనానికి వచ్చే భక్తులు ప్రజలు ప్రజాప్రతినిధులు పోలీసుల సలహాలు సూచనలు పాటించి ఆనందోత్సవాల మధ్య దసరా పండుగను జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో 3వ వార్డ్ కౌన్సిలర్ వంగ రేణుక తిరుమల్ రెడ్డి,ఆలయ కమిటీ మెంబర్లు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### దసరా రోజు ప్రతి ఇంటిపై

## కాషాయం జెండా ఎగరవేయాలి

భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



**రాయపోల్ సెప్టెంబర్ 30, (సాక్ష్యం న్యూస్)** దసరా పండుగ రోజు ప్రతి ఇంటిపై కాషాయ జెండా ఎగరావేయాలని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు గజ్వేల్ లో అయన మాట్లాడుతూ హిందూ హైదవ సనాతన ధర్మం ఎంతో గొప్పదన్నారు. ప్రతి హిందువు కూడా దసరా రోజు తమ ఇంటిపై కాషాయం జెండా ఎగురవేసిన హైదవ ధర్మాన్ని చాటాలాన్నారు. హిందూ ధర్మం విశిష్టత ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు.


## అమ్మవారి సన్నిధిలో నిత్యాన్నదానం



**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 30, (సాక్ష్యం న్యూస్)** సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామంలోని దుర్గామాత ఆలయంలో వెలసిన అమ్మవారి వద్ద నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం పొన్నాల గ్రామానికి చెందిన అర్జున్ రెడ్డి అరుణ దంపతుల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతినిత్యం వివిధ రూపాలతో దర్శనమిస్తున్న అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహిస్తూ గ్రామంలో నిత్య అన్నదానం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నర్సింలు, శివకుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో పాడి గేదెలు మృతి

**కొల్చారం సెప్టెంబర్ 30, (సాక్ష్యం న్యూస్)** విద్యుత్ షాక్ తో రెండు పాడి గేదెల మృతి చెందిన సంఘటన మంగళవారం మండల కేంద్రంలో కొల్చారంలో జరిగింది .బాధితుడు ఎండుగుల దుర్గయ్య



తనకున్న రెండు గేదెలను మేత కోసం గ్రామ శివా రులోని పెరుమాండ్లకుంట వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ గేదెలు మేత మేస్తూ ఉండగా ఎల్ టి లైన్ తెగిపడడంతో గమనించకుండా వెళ్లిన గేదెలు విద్యుత్ షాక్ తో మృత్యువాత పడ్డాయి. ఇది గమనించిన దుర్గయ్య వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందించడంతో విద్యుత్ సరఫరా నిలిపివేసి సంఘటన స్థానానికి చేరుకున్నారు. విద్యుత్ అధికారులు, పశుసంవర్ధక శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు పంచనామా నిర్వహించారు. లక్ష రూపాయల విలువైన గేదెలు ప్రమాదంలో మరణించాయని నష్టపరిహారం ప్రభుత్వం తరఫునుంచి అందించాలని బాధితుడు దుర్గయ్య కోరారు.

# యూరియా పక్కదారి పట్టకుండా చూడాలి

– పంటల వివరాల నమోదు తప్పనిసరి – జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి





**నంగునూరు సెప్టెంబర్ 30, (సాక్ష్యం న్యూస్)** యూరియా పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోవాలని సిద్ధిపేట జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి అన్నారు మంగళవారం నాడు నంగునూరు మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం -1ని తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్ (నిల్వ), పంపిణీ రిజిస్టర్లను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్లో నమోదైన ప్రకారం ఎరువులు ఉన్నదీ లేనిదీ పరిశీలించారు. యూరియా పక్కదారి పడితే కఠిన చర్యలు తప్పవని చెప్పారు. యూరియా పంపిణీ సజావుగా అయ్యేటట్లు దృష్టి సారించాలని సూచించారు. ఎరువుల దుకాణాల్లో స్టాక్ వివరాలను క్రమం తప్పకుండా ప్రదర్శించాలని చెప్పారు. స్టాక్ రిజిస్టర్ లను నిర్వహించాలని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం నిర్వాహకుడు కారంపూరి శ్రీనివాస్ కు సూచించారు. అనంతరం అంతర్జాలం ద్వారా వ్యవసాయ విస్తరణ అధికారులు నమోదు చేసిన పంట సాగు వివరాలను నంగునూరు మండలం ఘనపురం గ్రామంలో తనిఖీ చేశారు. సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి ప్రతి రైతు పంట సాగు వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద తప్పకుండా నమోదు చేసుకోవాలని తెలిపారు. పంటల వివరాల నమోదు ఆధారంగానే రైతులు పండించిన పంటను ప్రభుత్వం కోనుగోలు చేస్తుందని పేర్కొన్నారు. మండల వ్యవసాయ అధికారి గీతతో పునః తనిఖీలో భాగంగా రైతుల పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. క్లస్టర్ల వారీగా వ్యవసాయ విస్తరణ అధికారులు నమోదు చేసిన రైతుల పంటల సాగు వివరాలను ప్రతి వారం పునః తనిఖీ చేస్తామని చెప్పారు. పునః తనిఖీలో భాగంగా ఘనపురం గ్రామంలో 15 సర్వే నెంబర్లకు చెందిన రైతుల వ్యవసాయ పొలాలకు వెళ్లి క్షేత్ర స్థాయిలో పంటలను సందర్శించినట్లు తెలిపారు. రైతులు తమ పంట సాగు వివరాలను నమోదు చేసుకోవడం తప్పనిసరి అని చెప్పారు. పంట సాగు వివరాల నమోదు ఆధారంగానే పంట నూర్పిడి అయిన తరువాత ధాన్యం కొనుగోళ్లు ప్రభుత్వం చేపడుతుందన్నారు. పంట సాగు వివరాలను నమోదు చేసుకోక పోతే ధాన్యం విక్రయాల సమయంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గీత, పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థు విజయం ఖాయం: ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**పటాన్ చెరు సెప్టెంబర్ 30, (సాక్ష్యం న్యూస్)** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురుతుందని ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. త్వరలో జరగబోయే ఎన్నికల నేపథ్యంలో బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడొచ్చినా బీజేపీ అభ్యర్థులు సత్తా చాటతారనే నమ్మకం ఉందని అంజిరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పేరిట ప్రజలను మోసం చేసిందని, దశాబ్దకాలం పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఏమీ చేయలేదని విమర్శించారు. ఈ రెండు పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేకపోయిందని, వచ్చే ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు, ప్రస్తుతం జరుగుతున్నవి కార్యకర్తల ఎన్నికలేనని, తమ గెలుపు కోసం ఇంతకాలం పనిచేసిన కార్యకర్తలకు తాను పని చేయడానికి సిద్ధమని అన్నారు. గెలుపు ఖాయం కావాలంటే బూత్ స్థాయి నుంచి ప్రతి కార్యకర్త కష్టపడాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. గ్రామాల్లో ఎల్ఈడీ లైట్లు నుంచి గ్రామ పంచాయతీ భవనాల వరకు బీజేపీ కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నదని గుర్తుచేశారు. ఇటీవల జరిగిన ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే స్థానిక ఎన్నికల్లోనూ పునరావృతమవుతాయని అంజిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, మాజీ ఎంపీ బీబీ పాటిల్,మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి,దేశ్ పాండే తదితరులు పాల్గొన్నారు.



# వెస్టిండీస్‌తో తొలి టెస్ట్ ఆడే భారత తుది జట్టు ప్రకటన

## కరుణ్ నాయర్, అభిమన్యు ఈశ్వరన్‌కు దక్కనిచోటు

ఆసియా కప్ 2025లో విజేతగా నిలిచిన టీమిండియా 4 రోజుల వ్యవధిలోనే సుదీర్ఘ ఫార్మాట్ ఆడనుంది. సొంతగడ్డపై వెస్టిండీస్‌తో జరిగే రెండు టెస్టుల సిరీస్‌లో బరిలోకి దిగనుంది. అక్టోబర్ 2( గురువారం) దసరా రోజున అహ్మదాబాద్ వేదికగా తొలి టెస్ట్ ప్రారంభం కానుంది. ఇప్పటికే ఈ సిరీస్ కోసం 15 మంది సభ్యులతో కూడిన జట్టును భారత సెలెక్షన్ కమిటీ ప్రకటించింది. ఇంగ్లండ్



పర్యటనలో ఆడిన కరుణ్ నాయర్, అభిమన్యు ఈశ్వరన్, ఆకాష్ దీప్, రిషభ్ పంత్‌లపై వేటు పడింది. గాయాల కారణంగా రిషభ్ పంత్, ఆకాస్ దీప్ ఈ సిరీస్‌లకు దూరంగా కాగా.. పేలవ ప్రదర్శనతో కరుణ్ నాయర్, అభిమన్యు ఈశ్వరన్ చోటు కోల్పోయారు. భారత్-ఏ తరఫున అద్భుత ప్రదర్శన కనబర్చిన ఆర్‌సీబీ బ్యాటర్ దేవదత్ పడిక్కల్, స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్, బ్యాకప్ వికెట్ కీపర్గా నారాయణ్ జగదీషన్ ఈ టెస్ట్ టీమ్‌లో చోటు దక్కించుకున్నారు. ఇంగ్లండ్ గడ్డపై నిరాశపర్చిన సాయి సుదర్శన్ తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. టెస్ట్ క్రికెట్‌కు స్వల్ప విరామం ప్రకటించడంతో శ్రేయస్ అయ్యర్ అవకాశాన్ని అందుకోలేకపోయాడు. గాయం కారణంగా సర్ఫరాజ్ ఖాన్ కూడా భారత జట్టులోకి రీఎంట్రీ ఇవ్వలేకపోయాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా జరిగే ఈ సిరీస్ గెలవడం టీమిండియాకు కీలకం. ఈ క్రమంలోనే టీమిండియా కాంబినేషన్ ఎలా ఉండబోతుందనేది చర్చనీయాంశంగా మారింది. ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ బరిలోకి దిగనుండగా.. మూడో స్థానంలో సాయి సుదర్శన్ ఆడనున్నాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేయనుండగా.. ఐదో స్థానంలో దేవదత్ పడిక్కల్, నితీష్ కుమార్ రెడ్డిలో ఒకరికి చోటు దక్కనుంది. బౌలింగ్ ఆప్షన్ కావాలనుకుంటే నితీష్‌కు చోటు దక్కుతుంది. లేదంటే దేవదత్ పడిక్కల్ బరిలోకి దిగుతాడు. వికెట్ కీపర్‌గా ధ్రువ్ జురెల్ బరిలోకి దిగనుండగా.. స్పిన్ ఆల్‌రౌండర్లుగా రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ ఆడనున్నారు. అయితే సుందర్‌కు లోకల్ బాయ్ అక్షర్ పటేల్ నుంచి పోటీ ఎదురవ్వనుంది. అహ్మదాబాద్ అతని హోమ్ గ్రౌండ్. ఈ కోణంలో ఆలోచిస్తే అతనికే అవకాశం దక్కుతుంది. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ ఆడనుండగా.. పేసర్లుగా మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా బరిలోకి దిగుతారు. భారత పిచ్‌లు సహజంగానే స్పిన్‌కు అనుకూలిస్తాయి. కాబట్టి టీమిండియ ముగ్గురు స్పిన్నర్లు, ఇద్దరు పేసర్లతో బరిలోకి దిగనుంది.



# అమ్మకానికి ఆర్సీబీ ఫ్రాంచైజీ?

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న జట్లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ ఒకటి. ఆర్సీబీ జట్టుకు కోట్లలో అభిమానులు ఉన్నారు. ఐపీఎల్‌లో సుదీర్ఘ నిరీక్షణకు తెర దించుతూ, ఆ ఏడాదే ఆర్సీబీ టోర్నీలో ఛాంపియన్‌గా నిలిచింది. యంగ్ కెప్టెన్ రజత్ పాటిదార్ నాయకత్వంలో ట్రోఫీని ముద్దాడింది.అయితే గెలుపు సంబరం ఆర్సీబీకి ఎన్నో రోజులో నిలువలేదు. జూన్ 4 విక్టరీ సెలబ్రేషన్స్ సందర్భంగా బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట జరిగి 11 మంది మృతిచెందారు. ఇది క్రీడాలోకాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. దీంతో ఇది వివాదస్పదమైంది. ఈ నేపథ్యంలో తాజాగా ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లలిత్ కుమార్ మోదీ ట్వీట్ సంచనలం సృష్టిస్తోంది. ఆర్సీబీ జట్టు అమ్మకానికి ఉందని అర్థం వచ్చేలా ఆయన ట్వీట్ చేశారు.'ఐపీఎల్ ఫ్రాంచైజీల్లో ఒకటైన ఆర్సీబీని అమ్ముతున్నారని గతంలోనే ఎన్నో వార్తలు వచ్చాయి. కానీ వాటిని మేనేజ్‌మెంట్ కొట్టిపారేసింది. కానీ ఇప్పుడు జట్టను విక్రయించాలని మేనేజ్ మెంట్ డిసైడ్ అయిపోయింది. దానికి కావాల్సిన డాక్యుమెంట్ల ప్రక్రియ కూడా పూర్తి అయ్యింది. గతసీజన్‌లో ఛాంపియన్‌గా నిలవడం, భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉండడం ఇలా అన్ని విభాగాల్లో ఆర్సీబీ చాలా బలంగా ఉంది. అందుకే గ్లోబల్ లెవెల్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునేవారికి ఇంతకంటే మంచి అవకాశం ఉండదు"ఎవరైతే ఈ ఫ్రాంచైజీ దక్కించుకుంటారో వారికి గుడ్ లక్. ఈ జట్టు వ్యాల్యువేషన్ రికార్డ్ స్థాయిలో ఉంటుందని పక్కా నమ్మకంగా ఉంది. ఐపీఎల్ టోర్నీ గ్లోబల్ లెవెల్‌లో ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో దీని విలువే చెబుతుంది. ఇప్పుడు ఆర్సీబీ నిర్ణయించే ధర ఐపీఎల్‌లో అన్ని జట్లకు ఒక కొత్త బెంచ్‌మార్క్ క్రియేట్ చేస్తుంది. ఫ్రాంచైజీని దక్కించుకోవడంలో సిటిబ్యాంక్ ఆసక్తి చూపిస్తుందని నేను అనుకుంటున్నాను. అందరికి గుడ్ లక్' అని లలిత్ మోదీ సుదీర్ఘంగా రాసుకొచ్చారు.ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది నిజమా అని నెటిజన్లు, ఫ్యాన్స్ కన్‌ఫ్యూజన్‌లో చిక్కుకుపోయింది. అయితే దీనిపై ఆర్సీబీ ఫ్రాంచైజీ నుంచి ఎలాంటి స్పందన కానీ, అధికారిక ప్రకటనగానీ రాలేదు. ఒకవేళ లలిత్ మోదీ పోస్ట్ నిజమైతే వచ్చే సీజన్‌లోపు ఆర్సీబీ ఓనర్లు మారడం పక్కా! చూడాలి మరి.కాగా, ఆర్సీబీ ప్రస్తుత విలువ భారీగానే ఉంటుంది. ఐపీఎల్‌లో అత్యంత విలువైన ఫ్రాంచైజీల్లో ఆర్సీబీ ఒకటి. 2025 సీజన్‌లో ఛాంపియన్‌గా నిలవడంతో విలువ మరింత పెరిగింది. ఈ ఏడాది జులై నాటికి ఆర్సీబీ ఫ్రాంచైజీ విలువ సుమారు రూ. 2300 కోట్లు ఉంటుందని తెలుస్తోంది. అంతకుముందు రూ.1946 కోట్లు ఉండేదని జాతీయ మీడియా తమ కథనాల్లో వెల్లడించింది.

# బ్యాటింగ్‌కు వెన్నెముకగా మారిన తిలక్ వర్మ

భారత్ తమ చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్ మీద ఫైనల్లో విజయంతో ఆసియా కప్ 2025 ట్రోఫీని సాధించింది. అయితే పహల్గాం ఉగ్రదాడి, పాక్ బోర్డు చర్యల ఫలితంగా పాకిస్తాన్ మంత్రి, ఏసీసీ అధ్యక్షుడు మోహ్సిన్ నఖ్వీ చేతుల మీదుగా తీసుకోవాల్సి రావడంతో ఆసియా కప్ ట్రోఫీని భారత ఆటగాళ్లు నిరాకరించడం తెలిసిందే. అయితే ఫైనల్లో ఛేజింగ్ లో భారత్ తడబాటుకు లోను కాగా, కీలక సమయంలో బ్యాటింగ్‌కు వెన్నెముకగా మారిన ప్లేయర్ తెలుగు తేజం తిలక్ వర్మ. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 147 పరుగులకు పరిమితం కాగా, ఛేజింగ్‌లో ఈసారి అభిషేక్ శర్మ త్వరగా ఔటయ్యాడు. ఆ వెంటనే కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వికెట్ చేజార్చుకోవడం, మరో కీలక ఆటగాడు శుభ్‌మన్ గిల్ సైతం ఔటయ్యాడు. దాంతో కేవలం 20 పరుగులకే భారత్ టపార్డర్ 3 కీలక వికెట్లు కోల్పోయింది. మరోవైపు గాయంతో కీలక ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా సైతం జట్టులో లేడు. మ్యాచ్ ఏమవుతుందా అని భారత అభిమానుల్లో, జట్టులోనూ కంగారు మొదలైంది. కానీ తీవ్రమైన ఒత్తిడిలో నిలబడి ఛేజింగ్‌ను పూర్తి చేశాడు తిలక్ శర్మ. 22 ఏళ్ల యువకుడు ఆసియా కప్ లాంటి ఫైనల్ మ్యాచులో ఒత్తిడిని జయించి భారత్‌ను విజయతీరాలకు చేర్చాడు. అసలే ప్రత్యర్థి పాకిస్తాన్ కావడంతో జాగ్రత్తగా ఆడిన తిలక్ చివర్లో వేగం పెంచి షాట్స్ ఆడాడు. శివం దుబేతో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పడంతో రికార్డు స్థాయిలో 9వ సారి ఆసియా కప్ విజేతగా భారత్ నిలిచింది. ఫైనల్ మ్యాచ్ సూపర్ స్టార్ తిలక్ వర్మ గురించి ఆసక్తికర విషయాలు ఇక్కడ అందిస్తున్నాం. తిలక్ వర్మ పూర్తి పేరు నంబూరి ఠాకూర్ తిలక్ వర్మ. తిలక్ 2002 నవంబర్ 8న హైదరాబాద్‌లో జన్మించాడు. నాన్నది మేడ్చల్, కాగా అమ్మది భీమవరం అని ఓసారి తెలిపాడు. పేరుతో ఠాకూర్ అని చూసి వేరే రాష్ట్రం నుంచి వలస వచ్చామని కొందరు అనుకోవచ్చు. కానీ తాత ముత్తాతల నుంచి కూడా తరతరలా నుంచి ఇక్కడే ఉంటున్నాం. తాను కూకట్‌పల్లిలో జన్మించగా.. తన తల్లిదండ్రులు సైతం నగరంలోనే పుట్టారని తెలిపాడు. తిలక్ వర్మకు అన్న ఉన్నాడు. తను బీటెక్ చేశాడు. అతడు బ్యాడ్మింటన్‌లో నేషనల్ లెవల్‌కు వెళ్లాడు. తండ్రి ఎలక్ట్రికల్ వర్క్ చేసేవారని తెలిపాడు. తెలంగాణ బిడ్డ ఇక్కడ అని కేటీఆర్ చేసిన పోస్ట్ వైరల్ అయింది. ఏపీకి చెందిన వ్యక్తి విజయాలు సాధిస్తే తెలంగాణ వాడు అయ్యాడా అని ట్రోల్ చేశారు. అయితే తాను తెలంగాణకు చెందిన వాడినని తిలక్ ఓ వీడియోలో స్పష్టం చేశాడు.తిలక్ వర్మ చిన్నతనంలో అతడికి తండ్రి క్రికెట్ కోచింగ్ ఇప్పించడంలో ఇబ్బంది పడ్డారు. కోచింగ్ ఖర్చులు భరించలేకపోయేవారు. టెన్నిస్ బంతితో ఆడుతున్న సమయంలో మొదటి కోచ్ సలాం బయాష్ తిలక్ ను గుర్తించాడు. తన వంతుగా ఆయన శిక్షణ ఖర్చులను భరించి, తిలక్ వర్మకు అవసరమైన కిట్ అందించారు. ఇంటి నుంచి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న లింగంపల్లి అకాడమీకి కోచ్ తన స్కూటర్ మీద తీసుకెళ్లేవారు. మొదట్లో ఫాస్ట్ బౌలింగ్ వేసిన తిలక్‌ను కోచ్ స్పిన్ మీద ఫోకస్ చేయాలని సూచించారు. 2018%-%19 సీజన్‌లో తిలక్ వర్మ హైదరాబాద్ తరపున ఫస్ట్-క్లాస్ అరంగేట్రం చేశాడు. తరువాత ఏడాది, అతను దక్షిణాఫ్రికాలో జరిగిన 2020 అండర్-19 ప్రపంచ కప్ కోసం భారత జట్టులో చోటు దక్కించుకున్నాడు. ఆరు మ్యాచ్‌లు ఆడాడు, మూడు ఇన్నింగ్స్‌లలో 86 పరుగులు చేయగా.. భారత్ ఫైనల్‌కు చేరుకుంది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ (2021-22)లో హైదరాబాద్ తరపున అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడిగా నిలిచాడు, ఆ తర్వాత ముంబై ఇండియన్స్ 2022 %ళూా% వేలంలో తిలక్ వర్మను తీసుకుంది. సెప్టెంబర్ 15, 2023న వన్డేల్లో టీమిండియాకు అరంగేట్రం చేశాడు. అంతకు కొన్ని రోజులముందు టీ20ల్లో భారత్‌కు తొలిసారిగా ప్రాతినిధ్యం వహించాడు తిలక్. ఈ క్రమంలో టీ20ల్లో బెస్ట్ బ్యాటర్లలో ఒకడిగా నిలిచాడు. ఆసియా కప్ 2025 ఫైనల్లో అద్భుత బ్యాటింగ్‌తో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సాధించాడు. తిలక్ వర్మ 53 బంతుల్లో 69 పరుగులతో అజేయంగా నిలిచి భారత జట్టును ఆసియా కప్ విజేతగా నిలిపాడు. ప్రధానంగా బ్యాటర్ అయినా, కుడిచేతి వాటం ఆఫ్-బ్రేక్ బౌలర్‌గానూ సేవలు అందిస్తున్నాడు.



# టీమ్‌ఇండియాకు బీసీసీఐ బెస్ట్ విషెస్!

రానున్న మరికొన్ని గంటల్లోనే మహిళల వన్డే వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు గువాహటిలో భారత్, శ్రీలంక జట్లు మ్యాచ్ ఆడనున్నాయి. ఈనేపథ్యంలో టీమ్ ఇండియాను ప్రశంసిస్తూ బీసీసీఐ ఒక వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. దానికి 'కలతోనే అన్నీ మొదలవుతాయి' అనే క్యాప్షన్ అటాచ్ చేసి విడుదల చేసింది.2 నిమిషాల 21 సెకన్ల డ్యూరేషన్ ఉన్న ఈ వీడియో టీమ్‌ఇండియా ఫ్యాన్స్‌కు ఆకట్టుకునేలా రూపొందించారు. జట్టు సభ్యుల అరుదైన ఛైల్డ్ హుడ్ ఫొటోలనూ పొందుపరిచారు. దేశం కోసం వారు చేసిన, చేస్తున్న త్యాగాల గురించి తెలియజేశారు. టీమ్‌ఇండియాకు ప్రాతినిధ్యం వహించడం ఎంత పెద్ద కలో తెలిపారు. భారత జట్టు కేవలం 11 మంది ఆటగాళ్లు మాత్రమే కాదు కోట్లాది మంది అభిమానుల కలల ప్రతిరూపం. బీసీసీఐ షేర్ చేసిన తాజా వీడియోలో ఇదే విషయాన్ని టీమ్‌ఇండియా సభ్యులు హృదయపూర్వకంగా పంచుకున్నారు. ఈ వీడియో సోషల్ మీడియాలోకి రాగానే అభిమానులు రియాక్ట్ అవుతున్నారు. కామెంట్స్‌లో భారత్‌కు అండగా నిలుస్తూ తమ ప్రేమను వ్యక్తం చేస్తున్నారు. ఈ టోర్నీకి భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తోంది. ఈ టోర్నీలో భారత మహిళలు పాక్ జట్టుతో తలపడనున్నారు. దీంతో మరోసారి ఇండోపాక్ మ్యాచ్ చూసే అవకాశం దక్కనుంది. మరి ఈ మ్యాచ్ ఎప్పుడు? ఎక్కడ? జరగనుందో తెలుసుకుందాం! భారత్- శ్రీలంక మ్యాచ్‌తోనే ఈ టోర్నీకి తెర లేవనుంది. సెప్టెంబర్ 30 గువాహటి వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఆ తర్వాత రెండో మ్యాచ్ లోనే పాకిస్థాన్‌తో పోరు ఉండనుంది. అక్టోబర్ 05న ఈ హై వోల్టేజ్ మ్యాచ్ ఉండనుంది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ఈ మ్యాచ్ శ్రీలంక రాజధాని కొలంబో వేదికగా జరగనుంది. మధ్యాహ్నం 3.00 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. అంటే మరో 5 రోజుల్లోనే పాక్‌తో మ్యాచ్ ఉండనుంది. ఆపరేషన్ సిందూర్ అనంతరం పరిణామాలు, రీసెంట్‌గా ఆసియా కప్‌లో కాంట్రవర్సీ నేపథ్యంలో అమ్మాయిల మ్యాచ్‌పై కూడా ఆసక్తి పెరిగింది. ఈ మ్యాచ్ కోసం అభిమానులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. కాగా, ఆసియా కప్‌లో పాక్ ప్లేయర్లకు టీమ్‌ఇండియా ఆటగాళ్లు షేక్‌హ్యాండ్ ఇవ్వని నేపథ్యంలో అమ్మాయిలు కూడా ఇదే ఫాలో అవుతారా? అనే ఆసక్తి పెరిగింది. లేదా షేక్‌హ్యాండ్ ఇస్తారా అనేది చూడాల్సి ఉండాలి. ఏదేమైనా రెండు వారాల వ్యవధిలో మూడుసార్లు పాక్‌తో మ్యాచ్ తర్వాత అమ్మాయిల మ్యాచ్ ఉండడంతో క్రికెట్ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

### భారత మహిళల జట్టు

హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతికా రావల్, హర్లీన్ డియోల్, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, యస్తికా భాటియా, రేణుకా సింగ్ ఠాకూర్, దీప్తి శర్మ, స్నేహ్ రాణా, శ్రీ చరణి, రాధా యాదవ్, అమన్‌జోత్ కౌర్, అరుంధతి రెడ్డి, క్రాంతి గౌడ్

# వైభవ్ సూర్యవంశీ బీభత్సమైన ప్రదర్శన

వైభవ్ సూర్యవంశీ స్ట్రాంగ్ ఎటాక్ తర్వాత ఆస్ట్రేలియా మళ్ళీ కన్నీళ్లు పెట్టుకుంటుంది. సరిగ్గా ఒక సంవత్సరం తర్వాత, ఒక భారీ అవకాశం వచ్చింది. అదే జట్టు, అదే ఫార్మాట్, అదే తేదీ. కాబట్టి, అక్టోబర్ 1, 2024న చేసినట్లుగానే వైభవ్ సూర్యవంశీ అద్భుతమైన సెంచరీ సాధిస్తాడా? అతను మరోసారి కొత్త ప్రపంచ రికార్డును సృష్టిస్తాడా? ఏడాది క్రితం చెన్నైలో ఆస్ట్రేలియాతో జరిగిన మల్టీ-డే మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ బ్రిస్బేన్‌లో కూడా మెరుస్తాడా? లేదా అనేది చూడాలి. ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి, ముందుగా, వైభవ్ సూర్యవంశీ ఒక సంవత్సరం క్రితం అక్టోబర్ 1, 2024న ఆస్ట్రేలియన్ అండర్-19 జట్టుపై ఏమి చేశాడో తెలుసుకుందాం. ఆ మ్యాచ్ వైభవ్ సూర్యవంశీకి చాలా ప్రత్యేకమైనది. ఎందుకంటే, ఇది అండర్-19 మల్టీ-డే ఫార్మాట్‌లో అతని అరంగేట్రం. కానీ, వైభవ్ తన అరంగేట్రంలో భారీ ప్రభావాన్ని చూపించి ఆశ్చర్యపరిచాడు. చెన్నై మైదానంలో



ఆస్ట్రేలియన్ బౌలర్లను ఓడించి, అతను కేవలం 58 బంతుల్లో 14 ఫోర్లు, 4 సిక్సర్లతో మొత్తం 18 సిక్సర్లు, ఫోర్లతో అద్భుతమైన సెంచరీని సాధించాడు. అక్టోబర్ 1, 2024న ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ 62 బంతుల్లో 104 పరుగులు చేశాడు. ఆ ఇన్నింగ్స్‌తో అతను ప్రపంచ రికార్డును కూడా సృష్టించాడు. అంతర్జాతీయ యూత్ టెస్ట్ మ్యాచ్‌లో సెంచరీ చేసిన ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడైన బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు.ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, వైభవ్ సూర్యవంశీ ఒక సంవత్సరం తర్వాత, అక్టోబర్ 1, 2025న ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగే యూత్ టెస్ట్ మ్యాచ్‌లో ఏమి చేస్తాడు? అతను ఏ రికార్డును సృష్టిస్తాడు? ఒకే తేడా ఏమిటంటే, ఈసారి ఆస్ట్రేలియాపై గడ్డపై ఆడనున్నాడు. సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 3 వరకు బ్రిస్బేన్‌లో భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా అండర్-19 జట్ల మధ్య మొట్టమొదటి మల్టీ-డే మ్యాచ్ జరుగుతోంది. మ్యాచ్ మొదటి రోజున, ఆస్ట్రేలియా ముందుగా బ్యాటింగ్ చేసి 243 పరుగులు చేసింది. దీంతో, మొదటి రోజు ఆట ముగిసింది. ఇప్పుడు, అక్టోబర్ 1, 2025న, భారత అండర్-19 జట్టు తమ మొదటి ఇన్నింగ్స్ కోసం మైదానంలోకి అడుగుపెట్టినప్పుడు, అందరి దృష్టి వైభవ్ సూర్యవంశీపై ఉంటుంది.





## ది రాజాసాబ్ పై పెరుగుతున్న అంచనాలు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన ది రాజాసాబ్ రోజురోజుకూ అంచనాలు పెంచేస్తోంది. ఈ సినిమా రిలీజ్ డేట్ ను ముందు డిసెంబర్ 5 అనుకున్నారు. కానీ ఆ డేట్ నుంచి వాయిదా వేశారు. జనవరి 9న రిలీజ్ చేస్తామని ఆ మధ్య ఓ ఈవెంట్ లో నిర్మాత విశ్వప్రసాద్ ప్రకటించారు. తాజాగా రిలీజ్ అయిన ట్రైలర్ లో కూడా ఇదే విషయాన్ని ప్రకటించారు. ట్రైలర్ లో రెండు పాత్రలు కనిపించాయి. యంగ్ ఏజ్ ప్రభాస్ లుక్ అదిరిపోయింది. కాగా ఓల్డేజ్ పాత్ర వైబ్ మామూలుగా లేదు. నేను రాక్షసున్ని అంటూ చివర్లో చెప్పిన డైలాగ్ ఆ పాత్రను ఎలివేట్ చేస్తోంది. టీజర్ వచ్చినప్పుడు ఓల్డేజ్ పాత్ర గురించి ఏం చూపించలేదు. కేవలం సంజయ్ దత్ పాత్రను విలన్ గా చూపించే ప్రయత్నం చేశారు. అయితే ట్రైలర్ లో ప్రభాస్ ఓల్డేజ్ పాత్రను హైలెట్ చేశారు. దీంతో అసలు సంజయ్ దత్ కాకుండా ప్రభాస్ ఓల్డేజ్ పాత్రనే పవర్ ఫుల్ విలన్ గా కనిపించబోతున్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి సంజయ్ దత్ పాత్ర కంటే ప్రభాస్ ఓల్డేజ్ పాత్రలోనే చాలా ట్విస్ట్ ఉంటుందని తెలుస్తోంది. ముందు నెగెటివ్ రోల్ లో కనిపించిన తర్వాత.. మంచోడిగా మారిపోయి సంజయ్ దత్ పాత్రను ఎలా అంతం చేస్తాడనేది ఇందులో చూపించబోతున్నట్టు సమాచారం. మరి సినిమా రిలీజ్ అయ్యాక దానిపై క్లారిటీ వస్తుంది.

## హాలీవుడ్ ప్రమాణాలకు తగ్గట్లుగా ఓజి

### సినిమా చూసాక చిరు రివ్యూ

పవన్ కల్యాణ్ నటించిన 'ఓజీ' సినిమాను మెగా కుటుంబమంతా కలిసి వీక్షించింది. సినిమా చూసిన అనంతరం అగ్ర కథానాయకుడు చిరంజీవి ఈ సినిమాపై పూర్తి రివ్యూ ఇచ్చారు. తన అభిమానులకు కావాల్సిన వినోదాల విందును పవన్ ఈ సినిమాతో ఇచ్చారని తెలిపారు. కుటుంబంతో పాటు, 'ఓజీ' మూవీ యూనిట్‌తో కలిసి థియేటర్‌లో దిగిన ఫొటోలను చిరంజీవి పంచుకున్నారు. నా కుటుంబంతో కలిసి ఓజీ చూశాను. చిత్రంలోని ప్రతి అంశాన్ని పూర్తిగా ఆస్వాదించాను. హాలీవుడ్ ప్రమాణాలకు తగినట్లు ఈ సినిమాను అద్భుతంగా నిర్మించారు. అండర్ వరల్డ్ గ్యాంగ్‌స్టర్ చిత్రమిది. భావోద్వేగాలకు లోటులేకుండా రూపొందించారు. ప్రారంభ సన్నివేశం నుంచి ÷–లకైమాక్స్ వరకూ ప్రతి సన్నివేశాన్ని దర్శకుడు సుజీత్ అసాధారణరీతిలో రూపొందించాడు. పవన్ కల్యాణ్‌ను తెరపై ఇలా చూడడం చాలా గర్వంగా అనిపించింది. తన ప్రత్యేక ఆకర్షణతో సినిమాను నిలబెట్టాడు. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తోన్న అభిమానులకు 'ఓజీ'తో సరైన విందు ఇచ్చాడు. తమన్ ఈ చిత్రానికి ఆత్మతో సమానం. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. చిత్రబృందానికి నా అభినందనలని చిరు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇక ఈ సినిమా విడుదలైన నాడు కూడా చిరంజీవి పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. పవన్ కల్యాణ్‌ను అందరూ 'ఓజాస్ గంభీర'గా సెలబ్రేట్ చేసుకుంటుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. తమన్ సంగీతం అద్భుతంగా ఉందని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



## నన్ను బలిపశువును చేశారు

### దుర్గమ్మ సన్నిధిలో నటి హేమ వలపోత

చేయని తప్పుకి నన్ను బలి చేశారంటూ కన్నీరు పెట్టుకున్నారు టాలీవుడ్ సీనియర్ నటి హేమ.. విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్న ఆమె.. ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. దుర్గమ్మ ఆలయంలో కన్నీరు పెట్టుకున్నారు..ఈ రోజు దుర్గమ్మ దర్శనానికి వచ్చాను, ప్రతీ ఏడాది వస్తానని తెలిపిన ఆమె.. అయితే, ఈ సంవత్సరం ఓ ప్రత్యేకత ఉంది.. గత ఏడాది మీరందరూ నాపై వేసిన నీలపనిందలు దుర్గమ్మ తుడిచిపెట్టిందన్నారు.. ఇక, నేను చేయని తప్పుకి మీరందరూ నన్ను బలి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.. అయితే, నాకు కొండంత ధైర్యాన్ని ఇచ్చి ఈరోజు నన్ను గుడికి వచ్చేటట్టు ఆ దుర్గమ్మ చేసిందన్నారు.. కానీ, దాని నుండి



బయటపడడం నావల్ల కాలేదు. ప్రతిక్షణం దుర్గమ్మ తల్లి నేనున్నాను నువ్వు ముందుకెళ్లు అని నన్ను బతికిచ్చిందన్నారు.. ఎన్ని జన్మలెత్తినా దుర్గమ్మ ఆశీస్సులు అండదండలు నేను మర్చిపోలేను.. దయచేసి మీరు ఏదైనా వార్త వేసేటప్పుడు నిజా నిజాలు తెలుసుకుని వేయండి అంటూ మీడియా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.. ఈరోజు నేను గుడిలో ఉండి చెప్తున్నాను.. నేను ఈ తప్పు చేయలేదు అని మరోసారి స్పష్టం చేశారు సినీ నటి హేమ.. కాగా, కొన్ని నెలల క్రితం రేవ్ పార్టీలో నటి హేమ కూడా పట్టుబడినట్లు బెంగళూరు పోలీసులు ప్రకటించడం అప్పట్లో టాలీవుడ్ లో తీవ్ర కలకలం రేపింది. అంతేకాదు, హేమ డ్రగ్స్ సేవించిందని, టెస్ట్ రిపోర్ట్ లో కూడా పాజిటివ్ గా వచ్చిందంటూ పేర్కొన్న పోలీసులు.. ఆమెకు నోటీసులు జారీ చేశారు. ఆ తర్వాత విచారణకు పిలిచి హేమను అరెస్ట్ చేశారు బెంగళూరు పోలీసులు.. ఆ తర్వాత హేమపై నమోదైన కేసులో కోర్టు స్టే విధించడంతో ఆమెకు ఊరట దక్కినట్టు అయిన విషయం విదితమే..

## సన్నీ సంస్కారీకి తులసికి కాంతారా పోటీ కాదు

### ఈ రెండి భిన్నమైన చిత్రాలు: జాన్వీ కపూర్

ఈ దసరాకు ప్రేక్షకులను అలరించేందుకు ఇండస్ట్రీ సిద్ధమైంది. అక్టోబర్ 2న రిషబ్ శెట్టి 'కాంతార చాప్టర్ 1' , 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' రెండూ విడుదల కానున్నాయి. దీంతో బాక్సాఫీస్ వద్ద పోటీ నెలకొననుంది.'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి'లో ప్రధానపాత్రలో నటించిన జాన్వీ కపూర్, టీమ్ సభ్యులు వివరణ ఇచ్చారు. ఈ పోటీ గురించి జాన్వీ మాట్లాడుతూ.. ఈ రెండు భిన్నమైన కథాంశాలతో తెరకెక్కాయి. ఈరెండింటి మధ్య పోటీని చూడడమంటే.. ఓపెన్‌హైమర్, బార్బీలను పోల్చడమే. 'కాంతార' భారీ బ్జడెట్‌లో రూపొందింది. మా చిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఇవి ఒకే తరహా చిత్రాలు కాదు.. వీటి మధ్య ఎలాంటి పోటీ ఉ ఒడదని అన్నారు. ఇక వరుణ్ ధావన్ కూడా ఈ విషయం గురించి ప్రస్తావించారు. ఇప్పటికే మా సినిమాను చాలాసార్లు వాయిదా వేశాం. టీమ్ అందరం దీని కోసం కష్టపడ్డాం.



కనీసం కొన్ని వారాల పాటు ఇది ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంటుందని మాకు నమ్మకం ఉంది. ఇప్పుడు కుదరకపోతే మేం దీన్ని దీపావళికి విడుదల చేయాలి. ఆ సమయంలోనూ పెద్ద సినిమాలు ఉంటాయి. అందుకే గాంధీ జయంతి, దసరా సందర్భంగా విడుదల చేస్తున్నాం. ఈ విడుదల తేదీ విషయంలో నటీనటుల ప్రమేయం ఏమీ ఉండదు. ఇది నిర్మాణ సంస్థ తీసుకున్న నిర్ణయం. గతంలో ఒకే తేదీకి రెండు సినిమాలు విడుదలైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అలానే ఈ రెండూ కూడా ఆదరణ సొంతం చేసుకుంటాయని అన్నారు.జాన్వీ కపూర్, వరుణ్ ధావన్ ప్రధానపాత్రల్ల్లో నటించిన ఈ చిత్రానికి శశాంక్ ఖైతాన్ దర్శకత్వం వహించారు. ఓ యువ జోడీ ప్రేమ ప్రయాణం నేపథ్యంలో ఇది రూపొందింది.

## మహాకాళిలో శుక్రాచార్యగా అక్షయ్ కుమార్

దర్శకుడు ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి




వచ్చిన తొలి సినిమా 'హనుమాన్'. గతేడాది సంక్రాంతికి విడుదలైన ఈ చిత్రం పాన్‌ఇండియా స్థాయిలో సత్తా చాటిన సంగతి తెలిసిందే. దీంతో ప్రశాంత్ తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి వరుస ప్రాజెక్ట్‌లు విడుదల చేయనున్నారు. ఇందులోభాగంగా రానున్న మూడో సినిమా 'మహాకాళి'. ఫీమేల్ సూపర్ హీరో చిత్రంగా ముస్తాబు కానుంది. దీనికి ప్రశాంత్ వర్మ కథ అందిస్తుండగా.. పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహించనున్నారు. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను దర్శకుడు పంచుకున్నారు. ఇందులో బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా శుక్రాచార్యుడిగా నటించనున్నట్లు తెలిపారు. దేవతల నీడలో కాంతివంతమైన తిరుగుబాటు జ్వాలగా ఎదిగిన శు క్రాచార్యుడు.. అంటూ ఓ పోస్టర్‌ను పంచుకున్నారు. గతంలో ఈ 'మహాకాళి' గురించి ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.. 'మా యూనివర్స్‌కు కొత్త శక్తి జోడైంది. అత్యంత భయంకరమైన చెడుపై యుద్ధం చేయడానికి కాళికాదేవి స్వరూపం రానుంది. సూపర్ హీరోలు ఎలా ఉంటారో ఈ చిత్రంలో చూపించనున్నాం అని అన్నారు.ఇక ఈ యూనివర్స్‌లో భాగంగా ఇటీవల 'అధీర'ను ప్రకటించారు. ఎస్‌జే సూర్య, కల్యాణ్ దాసరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నట్లు తెలిపారు. ఈ సూపర్ హీరో ఫిల్మ్‌కు శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించనున్నారు.



## ఇడి విచారణకు ఊర్వశి రౌతేలా హాజరు

సినీనటి ఊర్వశి రౌతేలా ఈడీ విచారణకు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన వ్యవహారంలో విచారణకు హాజరుకావాలని ఈనెల 15న ఆమెకు ఈడీ సమన్లు జారీ చేసింది. ఈనేపథ్యంలో ఆమె మంగళవారం దిల్లీలోని దర్యాప్తు సంస్థ కార్యాలయానికి వెళ్లారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం, వాటితో ఆమెకు ఉన్న సంబంధం, తీసుకున్న పేమెంట్స్ తదితర అంశాల గురించి అధికారులు ఆమెను ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ సినీ ప్రముఖులను, క్రికెటర్లను విచారించిన సంగతి తెలిసిందే. మంచు లక్ష్మి, సురేశ్ రైనా, రానా, సోనూసూద్ ఇటీవల ఈ కేసులో విచారణకు హాజరయ్యారు.

## మళ్లీ నటించాలనే ఉంది

గోవా బ్యూటీ– ఇలియానా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేవదాసు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ నటి ఆ తర్వాత రాఖీ, పోకిరి, జల్సా వంటి సూపర్‌హిట్‌లను అందుకోవడమే కాకుండా స్టార్ నటిగా గుర్తింపు తెచ్చుకుంది. ఒకప్పుడు స్టార్ నటిగా రూల్ చేసిన ఈ భామ ప్రస్తుతం సినిమాలు మానేసి ఫ్యామిలీతో సమయం గడుపుతున్న విషయం తెలిసిందే. 2023లో మైఖేల్ డోలన్ అనే వ్యక్తిని వివాహం చేసుకున్న ఇలియానా ఇద్దరు బిడ్డలకు జన్మనిచ్చింది. అయితే గత కొన్ని రోజులుగా ఫ్యామిలీతోనే గడుపుతున్న ఈ భామ.. తాజాగా మళ్లీ సినిమాలు చేయబోతున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం తాను తన ఇద్దరు కొడుకుల సంరక్షణలో బిజీగా ఉన్నానని, అందుకే సినిమాలకు విరామం తీసుకున్నానని ఇలియానా చెప్పింది. అలాగే అభిమానులు నన్ను ఎంతగా మిస్ అవుతున్నారో నాకు తెలుసు. నటన అంటే నాకెంతో ఇష్టం. తెరపై కనిపించడం, విభిన్నమైన పాత్రలు పోషించడం, సెట్‌లో ఉ ండే సందడి... ఇవన్నీ నాకు చాలా ఇష్టం. నా కెరీర్‌లో ఎంతోమంది గొప్ప వారితో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం అని ఇలియానా అన్నారు. అయితే పిల్లల బాధ్యతకు తాను మొదటి ప్రాధాన్యం ఇస్తున్నానని, అందుకే కొద్ది రోజులు ఆగి మళ్లీ వస్తానని ఆమె తెలిపారు. తిరిగి వచ్చే ముందు మానసికంగా, శారీరకంగా సిద్ధం కావడానికి కొంత సమయం పడుతుంది. ఏ పని చేసినా దానికి పూర్తిగా న్యాయం చేయాలనుకుంటాను అని ఆమె ఇలియానా తెలిపారు.



## నేచురల్స్ లుక్స్‌లో డింపుల్‌హాయతి

అందం అభినయం ఉన్నా కూడా చాలా మంది హీరోయిన్స్ అదృష్టం కలిసి రాక రేస్ లో వెనకపడుతున్నారు. సినిమా అవకాశాలు అందుకుంటున్నా కూడా సరైన హిట్స్ లేక స్టార్ డమ్ తెచ్చుకోలేకపోతున్నారు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నప్పటికీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేక పోతున్నారు. వారిలో డింపుల్ హయాతి ఒకరు. అందం అభినయం ఉన్న ఈ గ్లామర్ బ్యూటీ తన వయ్యారంతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. ఇక తెలుగు, తమిళ్, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసింది. కానీ అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది. హీరోయిన్ గానే కాదు.. గెస్ట్ రోల్స్ చేసింది. అలాగే స్పెషల్ సాంగ్ కూడా చేసింది.. అయినా స్టార్ డమ్ అందుకోలేకపోయింది. డింపుల్ హయాతి 2017లో 'గల్ఫ్' సినిమాతో సినీరంగంలోకి వచ్చింది. ఆతర్వాత 2019లో యురేక సినిమాలో నటించింది. అయినా కూడా గుర్తింపు రాలేదు. అదే సమయంలో వరుణ్ తేజ్ నటించిన 'గద్దలకొండ గణేష్' సినిమాలో 'జర్ర జర్ర ' పాటలో నటించింది. ఈ పాటలో హాట్ లుక్ లో మెరిసి ఆకట్టుకుంది. ఆతర్వాత రవితేజ నటించిన ఖిలాడీ సినిమాలో మరోసారి తన గ్లామర్ తో ఆకట్టుకుంది. చివరిగా రామబాణం అనే సినిమాలో కనిపించింది. కానీ ఈ సినిమా కూడా హిట్ అవ్వలేదు. ఇక ఇప్పుడు యంగ్ హీరో శర్వానంద్ తో కలిసి నటిస్తుంది డింపుల్. భోగి అనే టైటిల్ తో తెరకెక్కుతున్న సినిమాలో డింపుల్ హీరోయిన్ గా ఎంపికైంది. ఇటీవలే ఈ సినిమా నుంచి గ్లింప్స్ విడుదల చేశారు. ఈ సినిమా పై డింపుల్ ఆశలు పెట్టుకుంది. ఈ సినిమాతో ఈ ముద్దుగుమ్మ మంచి విజయాన్ని అందుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. మరి ఈ చిన్నదానికి హిట్ అందుతుందేమో చూడాలి. సోషల్ మీడియాలో ఈ చిన్నది షేర్ చేసే ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.




Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756